



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



గురువారం | 15-8-2024 | పేజీలు: 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 121 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం; తిథి: దశమి ఉ. 10.27 తదుపరి ఏకాదశి; నక్షత్రం: జ్యేష్ఠ మ. 12.53 తదుపరి మూల; వర్జ్యం: రా. 8.50-10.25; దుర్ముహూర్తం: ఉ. 10.13-11.03, మ. 3.15-4.06; అమృతఘడియలు: లేవు; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 6.01; సూర్యాస్తమయం: 6.37 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



మీరంతా బంగారు కొండలే

యువతకు స్ఫూర్తి
'పారిస్ బృందం'తో భేటీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌లో తలపడిన భారత క్రీడాకారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును బుధవారం రాష్ట్రపతి భవన్‌లో కలిశారు. విశ్వక్రీడల్లో వారు ప్రదర్శించిన ప్రతిభా పాటవాలను ఆమె కొనియాడారు. పతక విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ముర్ము మాట్లాడుతూ.. 'పారిస్‌లో మీరు అద్భుత ప్రతిభ కనబరిచారు. నాకు మీరంతా స్వర్ణపతక విజేతలే. యువతకు ముఖ్యంగా..ఇప్పుడిప్పుడే క్రీడల్లో రాణిస్తున్న అథ్లెట్లకు మీరు స్ఫూర్తిగా నిలుస్తారు' అని వారిని ప్రశంసించారు. షూటర్ మను భాకర్, పారిస్ విశ్వక్రీడలతో కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన భారత హాకీ జట్టు కీపర్ శ్రీజేష్‌తో ముర్ము ప్రత్యేకంగా సంభాషించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవ్య, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష తదితరులు పాల్గొన్నారు. 117 మందితో కూడిన భారత బృందం పారిస్ క్రీడల్లో ఒక రజతం, 5 కాంస్య పతకాలను సాధించింది.



రోహిత్@2

దుబాయ్: శ్రీలంకతో సిరీస్‌లో అదరగొట్టిన రోహిత్ శర్మ వన్డేల్లో రెండో ర్యాంక్‌ను సొంతం చేసుకొన్నాడు. బుధవారం ప్రకటించిన తాజా ర్యాంక్‌ల జాబితాలో ఒక మెట్టెక్కిన రోహిత్ రెండో స్థానంలో నిలవగా.. శుభ్‌మన్ గిల్ మూడో ర్యాంక్‌కు పడిపోయాడు. పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ టాప్‌లో ఉన్నాడు. బౌలర్లలో కుల్దీప్ యాదవ్ నాలుగో ర్యాంక్‌లో కొనసాగుతుండగా.. బుమ్రా తొమ్మిదో స్థానంతో నిలకడగా ఉన్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా 16వ ర్యాంక్‌లో ఉండగా.. హార్దిక్ పాండ్యా 26వ ర్యాంక్‌కు పడిపోయాడు. టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ 118 పాయింట్లతో టాప్‌లో ఉంది.

నెం.16 జెర్సీకి రిటైర్మెంట్

శ్రీజేష్‌కు హెచ్ఐ అరుదైన గౌరవం



న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌తో కెరీర్‌కు వీడ్కోలు పలికిన భారత హాకీ జట్టు దిగ్గజ గోల్ కీపర్ శ్రీజేష్‌కు హాకీ ఇండియా (హెచ్ఐ) అరుదైన గౌరవం ఇచ్చింది. రెండు దశాబ్దాలపాటు శ్రీజేష్ ధరించిన జెర్సీ నెం. 16కి రిటైర్మెంట్ ఇస్తున్నట్టు బుధవారం ప్రకటించింది. పారిస్ విశ్వక్రీడల్లో భారత జట్టు కాంస్య పతకం సాధించడంలో శ్రీజేష్ అత్యంత కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 'శ్రీజేష్ ఇక జూనియర్ హాకీ జట్టు కోచ్ బాధ్యతలు స్వీకరించనున్నాడు. సీనియర్ జట్టు నుంచి జెర్సీ నెం. 16కి రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాం' అని హెచ్ఐ సెక్రటరీ జనరల్ భోలానాథ్‌అన్నారు. ఇక..వరుసగా రెండో ఒలింపిక్స్‌లోనూ కాంస్యం సొంతం చేసుకున్న భారత జట్టును హెచ్ఐ సన్మానించింది. ఈ కార్యక్రమానికి జట్టు సభ్యులంతా ఎర్ర రంగు 16వ నెం. జెర్సీని ధరించి హాజరై 36 ఏళ్ల శ్రీజేష్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

డేవిస్ జట్టు కోచ్ పదవికి జీషన్ అలీ గుడ్ బై

న్యూఢిల్లీ: డేవిస్ కప్ జట్టు కోచ్ పదవికి రాజీనామా చేసినట్టు జీషన్ అలీ బుధవారం వెల్లడించాడు. 2013లో నందన్ బాల్ స్థానంలో భారత డేవిస్ కప్ జట్టు కోచ్‌గా జీషన్ బాధ్యతలు చేపట్టాడు. 'డేవిస్ కప్‌నకు సంబంధించినంతవరకు నేను సాధించాల్సిందంతా సాధించా' అని అలీ పేర్కొన్నాడు. జీషన్ ఆధ్వర్యంలో చివరిసారి గత ఫిబ్రవరిలో పాకిస్థాన్‌తో భారత జట్టు డేవిస్ కప్‌లో తలపడింది. అప్పుడు జట్టు కెప్టెన్ రోహిత్ రాజ్‌పాల్ వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేకపోవడంతో జీషన్ అలీ..కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించాడు. ఆ పోరులో భారత్ 4-0తో చారిత్రక విజయం అందుకోవడం విశేషం.

మస్క్, రౌలింగ్‌పై ఖెలెఫ్ కేసు



న్యూఢిల్లీ: లింగత్వ వివాదం కారణంగా పాపులర్ అయిన అల్జీరియా బాక్సర్ ఇమాని ఖెలెఫ్.. ఆన్‌లైన్‌లో తనను వేధింపులకు గురి చేసిన వారిపై కేసు పెట్టింది. అయితే, వీరిలో ప్రముఖులు ఎలాన్ మస్క్, హ్యారీ పోటర్ రచయిత్రి జేకే రౌలింగ్ పేర్లను కూడా చేర్చడం సంచలనంగా మారింది. పారిస్ ఒలింపిక్స్ 66 కిలోల విభాగం బరిలోకి దిగిన ఇమాని స్వర్ణాన్ని కైవసం చేసుకొంది. అయితే, ఖెలెఫ్ మహిళ కాదు.. పురుషుడని, ఆమెపై నిషేధం విధించాలని ఆన్‌లైన్‌లో పలువురు డిమాండ్ చేశారు. 'ఆడవాళ్ల క్రీడల్లో పురుషులేంటి' అని మస్క్, రౌలింగ్ కూడా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. క్రీడలు ముగిసిన అనంతరం తన లాయర్ ద్వారా సైబర్ వేధింపులకు గురిచేసిన వారిపై ఖెలెఫ్ కేసు ఫైల్ చేసింది. ఫ్రాన్స్ చట్టాల ప్రకారం దర్యాప్తును ప్రారంభించారని ఆమె తరఫు లాయర్ తెలిపారు.

బాక్సింగ్ క్లబ్‌తో జతకట్టిన రానా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ప్రముఖ మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారుడు, యూఎఫ్‌సీ చాంపియన్ ఆంథోని పెట్టిస్‌కు చెందిన క్లబ్‌తో టాలీవుడ్ హీరో దగ్గుబాటి రానా జత కట్టాడు. ఆంథోనికి చెందిన ఆంథోని పెట్టిస్ ఫైట్ క్లబ్ (ఏపీఎఫ్‌సీ)తో రానాకు చెందిన స్పిరిట్ మీడియా సంస్థ ఎంఓయూ చేసుకుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది డిసెంబరులో తొలుత అమెరికాలో ఆ తర్వాత భారత్‌లో రెండు బాక్సింగ్ ఈవెంట్లను నిర్వహిస్తారు.

ఆశలు ఆవిరి

వినేశ్ పిటిషన్‌ను తిరస్కరించిన కాస్



న్యూఢిల్లీ: భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. తనపై అనర్హత వేటును సవాలు చేస్తూ వినేశ్ దాఖలు చేసిన పిటిషన్‌ను క్రీడా మధ్యవర్తిత్వ న్యాయస్థానం (కాస్) తిరస్కరించింది. ఈ విషయాన్ని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) బుధవారం రాత్రి ప్రకటించింది. నిర్ణీత బరువుకన్నా వంద గ్రాములు అధికంగా ఉందనే కారణంతో పారిస్ ఒలింపిక్స్ మహిళల 50 కిలోల ఫైనల్‌లో పాల్గొనకుండా వినేశ్‌పై నిర్వాహకులు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. దీనికి వ్యతిరేకంగా పారిస్‌లోని క్రీడా మధ్యవర్తిత్వ న్యాయస్థానంలో వినేశ్ అప్పీలు చేసింది. ఫైనల్లో ఓడిన క్యూబా బాక్సర్ గుజ్‌మన్ లోపెజ్‌తో కలిసి సంయుక్తంగా రజత పతకం తనకు ఇచ్చేలా ఆదేశాలివ్వాలని ఆ పిటిషన్‌లో వినేశ్ విజ్ఞప్తి చేసింది. ఈ పిటిషన్‌పై గత శుక్రవారం కాస్ అడ్‌హాక్ డివిజన్ ఎదుట విచారణ జరిగింది. వినేశ్ తరఫున ఫ్రాన్స్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆపై యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ), అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) లాయర్లు వాదనలు వినిపించారు. ఇక, ఐఓఏ తరఫున హాజరైన హరీశ్ సాల్వే, విధుష్పత్ సింఘానియా గంటపాటు వాదనలు వినిపించినా ఫలితం లేకపోయింది. దీనిపై ఆర్బిట్రేటర్ జస్టిస్ అనాబెల్ బెనెట్ ఈనెల 13నే తీర్పు ఇవ్వాల్సి ఉంది. కానీ దానిని 16కి వాయిదా వేస్తున్నట్టు మంగళవారం వెల్లడించిన కాస్.. అనూహ్యంగా ఆ మరుసటిరోజే తీర్పును ప్రకటించడం గమనార్హం. తీర్పు వినేశ్‌కు అనుకూలంగా వస్తుందని, భారత్ ఖాతాలో మరో పతకం చేరుతుం దని ఆశించిన అభిమానులకు చివరకు నిరాశే మిగిలింది. కాస్ నిర్ణయంతో 29 ఏళ్ల వినేశ్ ఒలింపిక్ పతక కల భగ్నమైంది. కాగా, తనపై అనర్హత వేటు వేయడంతో కలత చెందిన వినేశ్.. ఆ వెంటనే రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం విదితమే.

షాక్‌కు గురి చేసింది: ఐఓఏ చీఫ్ ఉష

'కాస్ ఆర్బిట్రేటర్ నిర్ణయం షాక్‌కు గురి చేసింది. అప్పీల్‌ను కొట్టివేయడం వినేశ్‌పై ముఖ్యంగా క్రీడా రంగంపై ప్రభావం చూపుతుంది. ఇలాంటి అమానవీయ నిబంధనలతో అథ్లెట్లు తీవ్ర ఒత్తిడికి గురవుతారు' అని ఐఓఏ చీఫ్ ఉష తెలిపింది.

గూగుల్ శోధనలో వినేశ్ టాప్

వినేశ్ ఫొగట్‌ను పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో పాల్గొనకుండా అనర్హురాలిగా ప్రకటించడం సంచలనం రేపింది. ఈనేపథ్యంలో వినేశ్ గురించి తెలుసుకొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆసక్తి కనబరిచారు. దాంతో గతవారం గూగుల్ సెర్చ్‌లో అత్యధిక మంది శోధించిన అథ్లెట్‌గా వినేశ్ రికార్డు నెలకొల్పింది.

గంభీర్ కోరుకున్న మోర్కెల్‌కే

టీమిండియా బౌలింగ్ కోచ్ పదవి ఖరారు



న్యూఢిల్లీ: సౌతాఫ్రికా మాజీ పేసర్ మోర్నీ మోర్కెల్ టీమిండియా బౌలింగ్ కోచ్‌గా నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి జై షా బుధవారం వెల్లడించాడు. బౌలింగ్ కోచ్ పదవికోసం భారత జట్టు మాజీ పేసర్లు ఎల్.బాలాజీ, ఆర్. వినయ్ కుమార్ పోటీపడినా..గంభీర్ సిఫారసు మేరకు 39 ఏళ్ల మోర్కెల్‌కు పదవి దక్కింది. దాంతో భారత జట్టు సహాయ సిబ్బందిలో గంభీర్ కోరుకున్న వారందరి నియామకాలు పూర్తయినట్టయింది. గంభీర్ సహాయ సిబ్బందిలో..అభిషేక్ నాయర్ సహాయ కోచ్‌గా, ర్యాన్ టెన్ డొష్కాటే ఫీల్డింగ్ కోచ్‌గా ఇంతకుముందే నియామకమైన సంగతి తెలిసిందే. పరాస్ మాంబ్రే స్థానంలో నియమితుడైన మోర్కెల్ వచ్చేనెల 19 నుంచి బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్ ద్వారా బాధ్యతలు చేపట్టనున్నాడు. 2027లో దక్షిణాఫ్రికాలో జరిగే వన్డే వరల్డ్ కప్ వరకూ మోర్నీ బౌలింగ్ కోచ్‌గా ఉంటాడని జై షా తెలిపాడు. ఇక.. గతంలో గంభీర్ ఐపీఎల్‌లో లఖ్‌నవూకు రెండు సీజన్లు (2022, 23) మెంటార్‌గా వ్యవహరించిన సమయంలో మోర్కెల్ అతడితో కలిసి పనిచేశాడు. 2014 నుంచి 2016 వరకు గంభీర్ నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఆ జట్టుకు మోర్కెల్ ఆడాడు.

రెడ్‌బాల్ క్రికెట్‌లోకి పంత్ రీఎంట్రీ

● దులీప్ ట్రోఫీకి జట్ల ప్రకటన
● రోహిత్, కోహ్లీ, బుమ్రా దూరం



న్యూఢిల్లీ: టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మళ్లీ తెలుపు రంగు జెర్సీ ధరించనున్నాడు. దేశవాళీ రెడ్‌బాల్ టోర్నీ దులీప్ ట్రోఫీకి పంత్ ఎంపికయ్యాడు. తొలి రౌండ్‌కు సంబంధించి నాలుగు జట్లను అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ బుధవారం ప్రకటించింది. 2022 డిసెంబరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తర్వాత పంత్ మళ్లీ ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడుతుండడం ఇదే తొలిసారి. కాగా, స్టార్ ప్లేయర్లు రోహిత్, కోహ్లీ, బుమ్రాతోపాటు అశ్విన్‌కు సెలెక్టర్లు మినహాయింపునిచ్చారు. పేసర్ షమి పూర్తిగా కోలుకోకపోవడంతో అతడిని పరిగణనలోకి తీసుకోలేదు. సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయిన శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ దులీప్ ట్రోఫీకి ఎంపికయ్యారు. జడేజా, గిల్, కేఎల్ రాహుల్, కుల్దీప్, సూర్యకుమార్‌లతో పాటు ఐపీఎల్‌లో గాయపడిన తెలుగు ఆటగాడు తిలక్ వర్మతోపాటు కేఎస్ భరత్‌లకు జట్టులో చోటు దక్కింది. టోర్నీలో 4 జట్లు తలపడనున్నాయి. గిల్ కెప్టెన్సీలో టీమ్-ఎ, అభిమన్యు ఈశ్వరన్ సారథ్యంలో టీమ్-బి, రుతురాజ్ నాయకత్వంలో టీమ్-సి, శ్రేయాస్ కెప్టెన్సీలో టీమ్-డి ఆడనున్నాయి. వచ్చేనెల 5 నుంచి అనంతపురం, బెంగళూరుల్లో మ్యాచ్‌లు జరుగుతాయి.

హార్దిక్ ప్రేమలో పడ్డాడు!



ముంబై: సెర్బియా నటి నటాషా స్టాంకోవిచ్‌తో వివాహ బంధానికి ఇటీవలే ముగింపు పలికిన టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా.. ఇప్పుడు మరొకరితో ప్రేమలో పడ్డాడా? అంటే.. అవుననే వార్తలు గుప్పుమంటున్నాయి. బ్రిటిష్ సింగర్, నటి జాస్మిన్ వాలియాతో కలిసి హార్దిక్ చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నాడట. పాండ్యా గ్రీస్‌లోని ఓ హోటల్ స్విమ్మింగ్ పూల్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న తన ఫొటోను హార్దిక్ బుధవారం ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. సరిగ్గా నాలుగురోజుల క్రితం జాస్మిన్ కూడా ఇదే లొకేషన్‌లో దిగిన ఫొటోలను పోస్ట్ చేసింది. అంతే కాదు.. ఈ పోస్టులకు ఒకరినొకరు లైక్‌లు కూడా కొట్టడం విశేషం. దీంతో డేటింగ్‌లో మునిగితేలుతున్న ఇద్దరూ కలిసే విహారయాత్రకు వెళ్లారంటూ సోషల్ మీడియాలో వార్త కోడైకూస్తోంది.

బిజినెస్

ఎస్‌బీఐ వడ్డీ రేట్లు పెంపు

నేటి నుంచి అమలులోకి..

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ.. నిధుల సమీకరణ వ్యయం ఆధారిత రుణ రేట్లు (ఎంసీఎల్‌ఆర్) 0.10 శాతం పెంచింది. గురువారం నుంచి (ఆగస్టు 15) అన్ని కాలపరిమితి రుణాలకు పెంచిన వడ్డీరేటు అమలులోకి రానుంది. ఏడాది కాలపరిమితి ఎంసీఎల్‌ఆర్ రేటు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి పెరగనుండగా.. రెండేళ్ల టర్మ్ లోన్ రేటు 8.95 శాతం నుంచి 9.05 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి రుణ రేటు 9 శాతం నుంచి 9.10 శాతానికి చేరుకోనుంది.

తగ్గిన రామ్‌కీ లాభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): రామ్‌కీ ఇన్‌ఫ్రా కంపెనీ జూన్ త్రైమాసికానికి రూ.70.97 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది రూ.34.32 కోట్లు తక్కువ. అయితే ఇదే కాలంలో కంపెనీ ఆదాయం మాత్రం రూ.556.79 కోట్ల నుంచి రూ.569.12 కోట్లకు పెరిగింది. స్టాండ్ అలోన్ ప్రాతిపదికగా చూసినా నికర లాభం రూ.106.40 కోట్ల నుంచి రూ.86.41 కోట్లకు పడిపోయింది. ఆదాయం మాత్రం రూ.531.54 కోట్ల నుంచి రూ.550.14 కోట్లకు పెరిగింది.

పిట్టి ఇంజనీరింగ్ లాభంలో వృద్ధి

పిట్టి ఇంజనీరింగ్ కంపెనీ మొదటి త్రైమాసికంలో రూ.386.71 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.20.55 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఆదాయం 33.02 శాతం, లాభం 47.10 శాతం పెరిగినట్టు కంపెనీ ప్రకటించింది. క్యూ1లో స్టాండ్‌అలోన్ ప్రాతిపదికన ఆదాయం 21.93 శాతం వృద్ధితో రూ.290.71 కోట్ల నుంచి రూ.354.45 కోట్లకు పెరిగిందని, లాభం కూడా రూ.13.97 కోట్ల నుంచి రూ.19.70 కోట్లకు పెరిగిందని కంపెనీ తెలిపింది.

భారీగా పెరిగిన జీఓసీఎల్ లాభం

హిందూజాల యాజమాన్యంలోని జీఓసీఎల్ కార్పొరేషన్ జూన్ త్రైమాసికంలో రూ.294 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.36 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన ఆదాయం రూ.259 కోట్లు కాగా లాభం రూ.12 కోట్లు. ఆదాయంలో 14 శాతం, లాభంలో 200 వృద్ధి నమోదైనట్టు కంపెనీ ప్రకటించింది. అయితే ముడిసరకు ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణ ఒత్తిడులు వృద్ధికి అవరోధంగా మారాయని వెల్లడించింది.

గ్లెన్‌మార్క్ లాభం రెండింతలు

గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ జూన్ త్రైమాసికంలో రూ.340 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన లాభం రూ.150 కోట్లతో పోల్చితే ఇది రెండింతలు అధికం. ఇదే కాలంలో కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.3036 కోట్ల నుంచి రూ.3244 కోట్లకు పెరిగింది. రాబోయే కాలంలో మరిన్ని ఇన్నోవేటివ్ ఉత్పత్తులు విడుదల చేయడం ద్వారా ఈ వృద్ధిని కొనసాగించాలని భావిస్తున్నట్టు కంపెనీ సీఎండీ గ్లెన్ సల్దానా అన్నారు.

ఎగుమతులు డీలా



- గత నెలలో 1.2 శాతం క్షీణత
- రూ.2.85 లక్షల కోట్లకు పరిమితం
- రూ.1.97 లక్షల కోట్లకు వాణిజ్య లోటు

న్యూఢిల్లీ: వరుసగా మూడు నెలలు వృద్ధి పథంలో కొనసాగిన భారత ఎగుమతి వాణిజ్యం ఈ జూలైలో మళ్లీ క్షీణించింది. కేంద్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. గత నెలలో మన ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 1.2 శాతం తగ్గి 3,398 కోట్ల డాలర్లకు (రూ.2,85,432 కోట్లు) పరిమితమయ్యాయి. ఎగుమతుల తగ్గుదల కారణంగా వాణిజ్య లోటు (ఎగుమతి ఆదాయం, దిగుమతుల వ్యయం మధ్య వ్యత్యాసం) 2,350 కోట్ల డాలర్లకు (రూ.1,97,400 కోట్లు) పెరిగింది. కాగా, దిగుమతులు 7.45 శాతం పెరిగి 5,748 కోట్ల డాలర్లుగా (రూ.4,82,832 కోట్లు) నమోదయ్యాయి. గతనెలలో ముడిచమురు, వెండి, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల దిగుమతులు గణనీయంగా పెరగడం ఇందుకు కారణం. ముడిచమురు దిగుమతులు 17.44 శాతం పెరిగి 1,387 కోట్ల డాలర్లకు (రూ.1,16,508 కోట్లు), వెండి దిగుమతులు 439 శాతం ఎగబాకి 16.57 కోట్ల డాలర్లకు (రూ.1,391 కోట్లు) చేరుకున్నాయి.

తగ్గిన పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు

ప్రస్తుత ట్రెండ్‌ను బట్టి చూస్తే ఈ సారి భారత వస్తు, సేవల ఎగుమతులు గత ఏడాదిలో నమోదైన 77,800 కోట్ల డాలర్ల (రూ.64.96 లక్షల కోట్లు) స్థాయిని దాటవచ్చని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ అన్నారు. ఈ జూలైలో ఎగుమతుల తగ్గుదలకు పెట్రోలియం ఉత్పత్తులకు డిమాండ్ తగ్గడం ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. గత నెల పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 22.15 శాతం తగ్గి 522 కోట్ల డాలర్లకు (రూ.43,848 కోట్లు) పడిపోయాయి. వీటి ధరల తగ్గుదల, అంతర్జాతీయ మార్కెట్‌లో గిరాకీ మందగించడం, దేశీయంగా వీటి వినియోగం పెరగడం ఇందుకు కారణాలని అన్నారు. గత నెలలో బియ్యం, జీడిపప్పు, నూనె గింజలు, మెరైన్ ఉత్పత్తులు, జెమ్స్ అండ్ జువెలరీ, రసాయనాలు, కాటన్ యార్న్ లేదా ఫ్యాబ్రిక్స్ ఎగుమతులు సైతం తగ్గుముఖం పట్టాయి. కాగా, ఎలక్ట్రానిక్స్ గూడ్స్ (37.31 శాతం), ఫార్మా (8.36 శాతం), ఇంజనీరింగ్ (3.66 శాతం) ఎగుమతులు మాత్రం పుంజుకున్నాయి. కాగా, గతనెలలో బంగారం దిగుమతులు 10.65 శాతం తగ్గి 313 కోట్ల డాలర్లుగా (రూ.26,292 కోట్లు) నమోదయ్యాయి.

4 నెలల్లో రూ.12.10 లక్షల కోట్ల ఎగుమతులు


ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలలకు (ఏప్రిల్-జూలై) భారత ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 4.15 శాతం వృద్ధితో 14,412 కోట్ల డాలర్లకు (రూ.12.10 లక్షల కోట్లు), దిగుమతులు 7.57 శాతం పెరుగుదలతో 22,970 కోట్ల డాలర్లకు (రూ.19.29 లక్షల కోట్లు) చేరాయి. దాంతో వాణిజ్య లోటు 8,558 కోట్ల డాలర్లకు (రూ.7,18,872 కోట్లు) చేరుకుంది. కాగా, గడిచిన నాలుగు నెలల్లో సేవల ఎగుమతులు 11,735 కోట్ల డాలర్లకు (రూ.9,85,740 కోట్లు), దిగుమతులు 6,295 కోట్ల డాలర్లకు (రూ.5,28,780 కోట్లు) చేరుకుని ఉండవచ్చని అంచనా.

చైనా నుంచి దిగుమతులు 13 శాతం అప్

గత నెలలో చైనాకు భారత ఎగుమతులు 9.44 శాతం తగ్గి 105 కోట్ల డాలర్లకు (రూ.8,820 కోట్లు) పరిమితం కాగా.. చైనా నుంచి భారత్‌కు దిగుమతులు మాత్రం 13.05 శాతం పెరుగుదలతో 1,028 కోట్ల డాలర్లకు (రూ.86,352 కోట్లు) ఎగబాకాయి. గత నాలుగు నెలల్లో చైనాకు మన ఎగుమతులు 4.54 శాతం తగ్గి 480 కోట్ల డాలర్లకు (రూ.40,320 కోట్లు) పడిపోగా.. దిగుమతులు మాత్రం 9.66 శాతం పెరిగి 3,585 కోట్ల డాలర్లకు(రూ.3.01 లక్షల కోట్లు) చేరుకున్నాయి.

స్థిరాస్తి రంగంలో సెంటిమెంట్ డౌన్

నైట్ ఫ్రాంక్- నరెడ్కో నివేదిక



న్యూఢిల్లీ: భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో వచ్చే 6 నెలల కాలానికి స్థిరాస్తి రంగంలో వృద్ధిపై డెవలపర్లు, ఆర్థిక సంస్థలు అప్రమత్తతతో కూడిన ఆశావహ వైఖరి ప్రదర్శిస్తున్నాయి. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండో త్రైమాసికానికి ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టింగ్ కంపెనీ నైట్ ఫ్రాంక్, రియల్టర్ల సంఘం నరెడ్కో సంయుక్తంగా విడుదల చేసిన రియల్ ఎస్టేట్ సెంటిమెంట్ ఇండెక్స్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో (జనవరి-మార్చి) ఆల్‌టైం గరిష్ఠ స్థాయి 72 పాయింట్లకు ఎగబాకిన రియల్ ఎస్టేట్ సెంటిమెంట్ సూచీ.. రెండో త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) 65 పాయింట్లకు తగ్గిందని నివేదిక తెలిపింది. భవిష్యత్ సెంటిమెంట్ స్కోరు కూడా 73 నుంచి 65కి జారుకుంది. వర్తమాన, భవిష్యత్ సెంటిమెంట్ సూచీలు రెండూ పాజిటివ్ జోన్‌లోనే ఉన్నప్పటికీ, ఈ మధ్యకాలంలో వ్యాపార వృద్ధిపై ఇండస్ట్రీ వర్గాల్లో సానుకూలత కొంత సన్నగిల్లిందని నైట్ ఫ్రాంక్ పేర్కొంది.

పెరిగిన ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు

ముంబై: ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ కంపెనీ జూన్ త్రైమాసికంలో రూ.347 కోట్ల కన్సాలిడేటెడ్ నష్టం ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే కంపెనీ నష్టాలు రూ.80 కోట్లు పెరిగాయి. అయితే ఇదే కాలంలో కంపెనీ ఆదాయం రూ.1,243 కోట్ల నుంచి రూ.1,644 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.1,641 కోట్లుగా ఉన్న ఖర్చులు రూ.1,849 కోట్లకు చేరడం కంపెనీని దెబ్బతీసింది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 1,25,198 విద్యుత్ వాహనాలు కొనుగోలుదారులకు అందించినట్టు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. కంపెనీ త్వరలోనే బ్రేక్ ఈవెన్ స్థాయికి చేరుకుంటుందని పేర్కొంది.

రెండు రోజుల నష్టాలకు బ్రేక్

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్‌లో రెండు రోజుల నష్టాలకు బుధవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ 149.85 పాయింట్ల లాభంతో 79,105.88 వద్ద ముగిసింది. నిఫ్టీ మాత్రం 4.75 పాయింట్ల స్వల్ప లాభంతో 24,143.75 వద్ద క్లోజైంది. ఈ లాభాలకు ఐటీ కంపెనీల షేర్లు ప్రధానంగా దోహదం చేశాయి. అమెరికన్ ఫెడ్ సెప్టెంబరు భేటీలో వడ్డీరేట్లు తప్పకుండా తగ్గిస్తుందన్న అంచనాలు ఇందుకు తోడైనట్టు జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. గనుల రాయల్టీపై సుప్రీంకోర్టు తీర్పుతో మెటల్ కంపెనీల షేర్లు భారీగా నష్టపోయాయి. ఎనర్జీ, టెలికమ్యూనికేషన్స్, కమోడిటీస్, యుటిలిటీస్, పవర్, రియల్టీ కంపెనీల షేర్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

నేడు మార్కెట్లకు సెలవు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం స్టాక్ మార్కెట్లకు సెలవు. ఫారెక్స్, కమోడిటీస్, బులియన్ మార్కెట్లు కూడా గురువారం పనిచేయవు.

హెచ్‌జడ్ఎల్ ఓఎఫ్ఎస్ పెంచిన వేదాంత

న్యూఢిల్లీ: హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ (హెచ్‌జడ్ఎల్) ఈక్విటీలో తనకు ఉన్న వాటా నుంచి ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద విక్రయించే వాటాను, వేదాంత లిమిటెడ్ 2.60 శాతం నుంచి 3.31 శాతానికి పెంచింది. బుధవారం జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. ఓఎఫ్ఎస్‌లో షేరు ధరను రూ.486గా కంపెనీ ప్రకటించింది. ఇష్యూ 16న ప్రారంభమై 19న ముగుస్తుంది. ఓఎఫ్ఎస్ కింద వేదాంత లిమిటెడ్ అమ్మే హెచ్‌జడ్ఎల్ షేర్లకు రూ.8,021 కోట్ల వరకు సమకూరే అవకాశం ఉంది.

'కాఫీ డే'కు తాత్కాలిక ఊరట

» దివాలా చర్యల ఆదేశాలపై స్టే

న్యూఢిల్లీ: కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు తాత్కాలిక ఊరట లభించింది. కంపెనీపై దివాలా పరిష్కార చర్యలు ప్రారంభించాలంటూ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) గతంలో జారీ చేసిన ఆదేశాలపై అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) స్టే విధించింది. అయితే, ఈ కేసు తదుపరి విచారణ వరకు మాత్రమే స్టే వర్తిస్తుందని స్పష్టం చేసింది. దివాలా పరిష్కార చర్యల ద్వారా సీడీఈఎల్ నుంచి రూ.228.45 కోట్ల బకాయిల రికవరీ కోసం ఐడీబీఐ ట్రస్టీషిప్ సర్వీసెస్ లిమిటెడ్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది.

స్పైస్‌జెట్ లాభంలో 27% క్షీణత


న్యూఢిల్లీ: వర్తమాన ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో స్పైస్‌జెట్ స్టాండ్ అలోన్ లాభం 27 శాతం క్షీణించి రూ.149.96 కోట్లకు పడిపోయింది. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ రూ.204.56 కోట్ల లాభం ఆర్జించింది. జనవరి-మార్చి త్రైమాసిక లాభం రూ.118.99 కోట్లతో పోల్చితే మాత్రం లాభం పెరిగినట్టు కంపెనీ తెలిపింది. ఇదే కాలంలో కంపెనీ ఆదాయం కూడా రూ.2268.06 కోట్ల నుంచి రూ.2067.21 కోట్లకు తగ్గింది. మొత్తం వ్యయాలు కూడా రూ.2063.49 కోట్ల నుంచి రూ.1917.25 కోట్లకు తగ్గాయి. అయితే నిర్వహణాపరమైన లాభం మాత్రం 27 శాతం పెరిగి రూ.310 కోట్ల నుంచి రూ.393 కోట్లకు చేరింది. ఆర్థికంగా ఎదురీదుతున్న విమానయాన సంస్థ క్యూఐపీ విధానంలో రూ.3,000 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. సెప్టెంబరు చివరి నాటికి ఈ సమీకరణ పూర్తి కానుంది. ఈ రూ.3,000 కోట్లు తమ ఆర్థిక పునాదిని పటిష్ఠం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని కంపెనీ సీఎండీ అజయ్ సింగ్ అన్నారు.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	71,510 ▼	65,550 ▼	88,000 ▼
ముంబై	70,790 ▲	64,850 ▲	80,920 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



15వ తేదీ			
హైదరాబాద్	430	విజయవాడ	486
వరంగల్	432	గోదావరి	486
చిత్తూరు	493	విశాఖపట్నం	490
		దజను గుడ్లు రూ. 66	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	84	విజయవాడ	92
వరంగల్	84	గుంటూరు	92
కరీంనగర్	84	ఒంగోలు	92
మహబూబ్‌నగర్	84	చిత్తూరు	101
కర్నూలు	84	నెల్లూరు	101
విశాఖపట్నం	88	అనంతపురం	92
గోదావరి	92		

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
గురువారం | 15-8-2024
Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru
విజయవాడ సిటీ**


స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుద్దీపాల ధగధగలతో అమరావతిలోని సచివాలయం



తప్పులు చేయొద్దు!

పాలనా దుర్వినియోగాన్ని జనం ఇష్టపడరు: సీఎం

'పవర్'ను రాష్ట్రాభివృద్ధికి వినియోగిద్దాం

మనం మళ్లీ గెలవాలంటే నిత్యం ప్రజల్లో ఉండాలి

హామీల అమలుకు శ్రీకారం చుట్టాం

ఉచిత ఇసుకపై వైసీపీ బురద జల్లుతోంది

త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ

టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ

అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): 'అధికారంలో ఉన్నాం కదా అని తప్పులు చేయకూడదు. పొలిటికల్ గవర్నెన్స్‌ను దుర్వినియోగం చేస్తే.. ప్రజలు ఇష్టపడరు' అని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు మనకిచ్చిన అధికారాన్ని రాష్ట్రాభివృద్ధికి ఉపయోగిద్దామని ఆ పార్టీ శ్రేణులతో అన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని బాగు చేయాలనే బలమైన సంకల్పంతో ఉన్నామని చెప్పారు. 'మనం చేసిన మంచి పనులే మనతో ఉంటాయి. ఎక్కువ కాలం అధికారంలో ఉండి, అభివృద్ధి చేస్తూ ఉంటే.. దేశంలో ఏపీని అగ్రభాగాన నిలబెట్టుకోవచ్చు. అందుకే మనం 1995 మోడల్ పాలనను గుర్తు చేసుకోవాలి' అని దిశానిర్దేశం చేశారు. బుధవారం గ్రామ స్థాయి కార్యకర్తలతో

మిగతా 13వ పేజీలో...

నెట్‌వర్క్ ఆస్పత్రులకు 500 కోట్లు విడుదల

2,300 కోట్లు బకాయి పెట్టిన గత వైసీపీ ప్రభుత్వం

కూటమి సర్కారు ఏర్పడ్డాక ఇప్పటికి 700 కోట్లు చెల్లింపు

అయినా.. సమ్మెపై వెనక్కి తగ్గని ఆస్పత్రుల యాజమాన్యాలు

5


గుడివాడలో సీఎం చంద్రబాబు ప్రారంభించనున్న అన్న క్యాంటీన్

పేదకు పట్టెడన్నం

నేటి నుంచి అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం

ఐదేళ్ల తర్వాత తిరిగి రూ.ఐదు భోజనం

గుడివాడలో లాంఛనంగా చంద్రబాబు శ్రీకారం

రేపు రాష్ట్రవ్యాప్తంగా మరో 99 క్యాంటీన్లు

పండుగలా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు

వడ్డన చేయనున్న ఎమ్మెల్యేలు, మంత్రులు

హరేకృష్ణ మూవ్‌మెంట్‌కు ఆహార సరఫరా కాంట్రాక్టు

క్యాంటీన్ మెనూలో ఇడ్లీ/పూరి; అన్నం, సాంబార్/పప్పు, కూర, పెరుగు, ఊరగాయ

కోటి విరాళం ప్రకటించిన వారి పేరిట ఒకరోజు వడ్డన

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

పేదలకు పట్టెడు బువ్వ పెట్టే 'అన్న క్యాంటీన్లు' తిరిగి తెరుచుకుంటున్నాయి. వైసీపీ పాలనలో కనుమరుగైన రూ. ఐదుకే భోజనం పెట్టిన క్యాంటీన్లు ఐదేళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్యాంటీన్ల పునరుద్ధరణకు చకచకా సన్నాహాలు పూర్తి చేసింది. కృష్ణా జిల్లా గుడివాడలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను గురువారం, పంద్రాగస్టు రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా

మిగతా 12వ పేజీలో...

భువనేశ్వరి విరాళం రూ.కోటి



అన్న క్యాంటీన్లకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. పలువురు దాతలు భారీ విరాళాలు ప్రకటించారు. మంగళవారం శ్రీనివాసరాజు అనే దాత రూ.కోటి విరాళం చెక్కును సీఎం చంద్రబాబుకు అందించారు. బుధవారం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రూ.కోటి విరాళంగా ఇచ్చారు. ఈ నిధిని కార్పస్‌ఫండ్‌గా ఏర్పాటు చేసి దానిపై వచ్చే వడ్డీని క్యాంటీన్ అవసరాలకు వినియోగిస్తారు. రూ.కోటి విరాళం ఇచ్చిన దాతల పేరుతో ఒక రోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్‌లలో భోజనం వడ్డిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

రోజూ రావాల్సిందే

16 మంది సీనియర్ ఐపీఎస్‌లకు డీజీపీ ఆదేశం

ఉదయం 10 గంటలకే హెడ్‌క్వార్టర్స్‌కు వచ్చి రిజిస్టర్‌లో సంతకం చేయాలి

సాయంత్రం వరకూ అందుబాటులో ఉండాలని స్పష్టీకరణ

ఐఏఎస్‌లదీ అదే దారి.. సొంత పనుల్లో బిజీ బిజీ


పీఎస్ఆర్ ఆంజనేయులు | సునీల్ కుమార్ | సంజయ్

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): పోస్టింగ్ కోసం ఎదురు చూస్తూ... డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేసిన అధికారులు ప్రతి రోజూ హెడ్ క్వార్టర్స్‌కు రావాలి. ఇది నిబంధన! దీనిని పట్టించుకోని 16 మంది సీనియర్ ఐపీఎస్‌లకు డీజీపీ ద్వారకా తిరుమలరావు మెమో జారీ చేశారు. ప్రతి రోజూ కచ్చితంగా హెడ్‌క్వార్టర్స్‌కు రావాలని ఆదేశించారు. నిబంధనలు పట్టించుకోకుండా, రోజూ కార్యాలయానికి రాకుండా సొంత పనులు చక్కబెట్టుకుంటున్నారని ఆరోపణలు రావడంతో డీజీపీ స్పందించారు. ఇటీవల ప్రభుత్వం పలువురు సీనియర్, జూనియర్ అధికారులను బదిలీ చేసింది. కొందరు ఐపీఎస్‌లను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. వీరంతా

మిగతా 13వ పేజీలో...

గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం

మాదకద్రవ్యాల కట్టడికి కూటమి సర్కారు చర్యలు

ఏఎన్‌టీఎఫ్ చీఫ్‌గా ఆకే రవికృష్ణ నియామకం

724 మంది పోలీసు సిబ్బందితో రంగంలోకి..

ఇద్దరు ఎస్పీలు, నలుగురు ఏఎస్పీలు, ఆరుగురు డీఎస్పీలు

అమరావతిలో పోలీస్ స్టేషన్, జిల్లాకొక ఏఎన్‌టీఎఫ్ సెల్

14


సిద్ధమవుతున్న స్టాప్‌లాగ్‌లోని ఓ భాగం

నేడే స్టాప్‌లాగ్ బిగింపు

తుంగభద్ర డ్యాం వద్ద ప్రక్రియ షురూ

జిందాల్ కంపెనీ నుంచి ఒక సెగ్మెంటు బుధవారం రాత్రికే తరలింపు

13

నారాయణ, హిందూస్థాన్ నుంచి మిగతా నాలుగూ నేటి ఉదయానికి!

మధ్యాహ్నం నుంచి అమరిక పనులు.. ఇందుకోసం 2 భారీ క్రేన్లు, సామగ్రి సిద్ధం

జలాశయం వద్ద అధికారుల పూజలు.. వీఐపీల సందర్శనపై నిషేధం

డ్యాంలో ప్రస్తుత నిల్వ 83 టీఎంసీలు

ప్రవాహ ఉధృతిలోనే సెగ్మెంట్ల బిగింపు

కుదరకపోతే 65 టీఎంసీలకు తగ్గింపు

అప్పుడు కూడా సాధ్యం కాకపోతే 45 టీఎంసీల వద్ద దించేందుకు ప్రణాళిక

తుంగభద్ర గేట్లు మార్చాలని రెండేళ్ల క్రితమే నివేదిక!

కన్నయ్యనాయుడు హెచ్చరించినా పట్టించుకోని బోర్డు అధికారులు



జగన్ అక్రమాస్తుల కేసు..

విచారణ నుంచి తప్పుకొన్న న్యాయమూర్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించారు. జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి నమోదైన సీబీఐ కేసుల్లో తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పులు ఇవ్వాలని గతంలో

మిగతా 13వ పేజీలో...

వేట కొడవళ్లతో నరికి.. కారం చల్లి

టీడీపీ నాయకుడి దారుణ హత్య

కర్నూలు జిల్లాలో ఘోరం

బహిర్భూమికి వెళ్లగా వెనుక నుంచి దాడి

ప్రతిపక్ష వైసీపీ నేతలపై అనుమానాలు

13

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

చర్చలు ఫలించేనా?

ఇజ్రాయెల్–హమాస్ మధ్య నిలిచిపోయిన చర్చలను నేటినుంచి పునఃప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోంది. ఖతార్, ఈజిప్ట్, అమెరికా మధ్యవర్తిత్వంలో జరగబోయే ఈ చర్చలు ఫలప్రదమవుతాయన్న నమ్మకాలు పెద్దగా లేవు. సీఐఏ డైరెక్టర్, మొసాద్ అధినేత, ఖతార్ ప్రధాని, ఈజిప్ట్ ఇంటలిజెన్స్ అధినేత ఈ చర్చల్లో ఉంటారట. ఇజ్రాయెల్‌నుంచి ఓ భారీ బృందమే తరలివస్తున్నది కానీ, హమాస్ మాత్రం చర్చల్లో పాల్గొనడం లేదు. ఇజ్రాయెల్ వైఖరిలోనూ, చర్చల్లోని అంశాల్లోనూ చెప్పుకోదగ్గ గొప్ప మార్పులేమైనా ఉన్నట్టు తనకు అనిపిస్తే ఆ తరువాత మధ్యవర్తులతో మాట్లాడతానని ఈ ఉగ్రసంస్థ తేల్చేసింది. మళ్ళీ కొత్త చర్చలు అక్కరలేదని, ఇప్పటివరకూ అంగీకారం కుదిరినవి అమలు చేస్తే సరిపోతుందనీ, ఇజ్రాయెల్ మొండితనం కారణంగానే ఈ చర్చలు ఫలించలేదని హమాస్ ఆరోపణ. ఈ వారాంతంలోగా ఇజ్రాయెల్‌మీద ఇరాన్ ప్రతీకార దాడి ఖాయమని అనుమానిస్తున్న అమెరికా, ఆ దాడి ఆగాలంటే ఈ చర్చలు ఫలించాలని హెచ్చరిస్తున్నది. కరడుగట్టిన మితవాదశక్తులతో కలసి ప్రభుత్వాన్ని నడుపుతున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమీన్ నెతన్యాహూ తన మిత్రులకు ఆగ్రహం కలగకుండా ఉండేందుకు దేశప్రయోజనాలను పణంగా పెడుతున్నారు.

నాలుగైదు కీలక అంశాలు ఇంకా తేలవలసి ఉన్నందున, ఏదో అనూహ్య పరిణామం జరిగితే తప్ప ఈ చర్చల్లో మేలిమలుపు ఉండకపోవచ్చు. హమాస్ నాయకుడు ఇస్మాయెల్ హనియేను టెహ్రాన్‌లో ఇటీవల ఇజ్రాయెల్ హత్యచేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తన పాత్ర ఏమీ లేదని ఇజ్రాయెల్ బుకాయిస్తున్నది కానీ, హనియే హత్య తీరును బట్టి అది ఇజ్రాయెల్ పుణ్యమేనని సులువుగా అర్థమవుతుంది. నేరుగా తన రాజధాని నగరంమీదే విరుచుకుపడిన ఇజ్రాయెల్‌కు తగిన గుణపాఠం చెబుతానని భీషణ ప్రతిజ్ఞ చేసిన ఇరాన్ త్వరలోనే ఆ కక్ష తీర్చుకోవచ్చు. దాడిచేయకుండా ఇరాన్ నానుస్తున్నదని హిజ్బుల్లా, హమాస్ ఆగ్రహంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. శాంతి చర్చలకు ముందు ఇజ్రాయెల్‌మీద దాడులు చేయడం సరికాదని ఇరాన్ భావిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

ముగింపు దశకు చేరుకున్న చర్చలను ఇస్మాయెల్ హనియే హత్యద్వారా ఇజ్రాయెల్ మళ్ళీ మొదటికి తెచ్చింది. ఖతార్‌లో నివాసం ఉండే ఈ హమాస్ రాజకీయాధినేతను మోడరేట్ అంటారు. ఆయనమీద ఒత్తిడి తెచ్చి చర్చలు తుదిదశకు చేరేట్టు ఖతార్ చేయగలిగింది. ఈ తరుణంలో ఇజ్రాయెల్ ఆయనను చంపివేయడంతో హమాస్ తన నేతగా యాహ్యా సిన్వర్‌ను కూచోబెట్టింది. మొన్నటివరకూ సైనిక-విభాగం అధిపతిగా ఉంటూ అక్టోబర్ 7దాడి ఘటనకు కారకుడైన వ్యక్తినే ఇప్పుడు సర్వాధికారిని చేయడాన్ని బట్టి ఆ సంస్థ ఎంతమంది నాయకులను కోల్పోయిందో సులువుగా అర్థం చేసుకోవచ్చు. సిన్వర్‌ను చంపితీరుతానని ఇజ్రాయెల్ వెంటనే ప్రకటించి, ఆయన రోజులు కాదు, గంటలు లెక్కబెట్టుకుంటున్నాడని ఇప్పుడు గర్వంగా చెబుతోంది. సిన్వర్ అంత సులువుగా ఇజ్రాయెల్‌కు చిక్కడన్న వాదనలు ఉన్నప్పటికీ, ఉధృతంగా సాగుతున్న వేటలో ఆయన హతమైనపక్షంలో చర్చలపై ఆ ప్రభావం కూడా ఉంటుంది. అలాగే, కాస్త ఓపికపట్టమంటూ అగ్రదేశాలు చేసిన విజ్ఞప్తిని ఇప్పటికే తిరస్కరించిన ఇరాన్, ఇస్మాయెల్ హనియా హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ మీద దాడికి తెగబడిన పక్షంలోనూ చర్చలు సాగవు. ఏతావాతా ఇజ్రాయెల్ తాను అనుకున్నది చేసుకుపోగలుగుతోంది. ఒక పాఠశాలను ఉగ్రవాద స్థావరంగా ప్రకటించి వందలాదిమందిని హత్యచేయగల ఆ తెగింపు ఆశ్చర్యం కలిగిస్తుంది. యావత్ ప్రపంచమూ దిగ్భ్రాంతి చెందడం తప్ప మరేమీ చేయలేకపోతోంది. శాంతి శాంతి అంటూనే అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుధాలు ఇస్తోంది, యుద్ధనౌకలను తరలిస్తోంది.

చర్చలమీద నమ్మకం లేక అనేకంటే వ్యూహాత్మకంగానే హమాస్ నేరుగా పాల్గొనడం లేదన్నది వాస్తవం. చర్చల్లో పురోగతి కనిపిస్తూ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినపక్షంలో తన ప్రతీకారాస్త్రాన్ని పక్కకుపెట్టగల అవకాశం ఇరాన్‌కు కూడా ఉంటుంది. ఇజ్రాయెల్‌మీద దాడి కూడదంటూ ఇరాన్‌ను ఒత్తిడిచేస్తున్న అగ్రరాజ్యాలు, అదేస్థాయిలో ఇజ్రాయెల్‌మీద కాల్పుల విరమణకోసం ఒత్తిడి తేవడం లేదన్నది వాస్తవం.

మరీ ఇంత 'కళ' తప్పిందేమిటి తెలుగుదనం?



తెలుగు రాష్ట్రాల్లో సాహిత్యసభల్లో హాజరయ్యే జనాన్ని చూశారా? వారి సరాసరి వయస్సు ఎంతో గమనించారా? మరి కోరమంగళలో అంతమంది మిలీనియల్స్, జెన్‌జీలు సాహిత్యంతో ఎట్లా చెట్టపట్టాలు వేసుకున్నారు? నిత్యసాహిత్యోత్సవాలతో యునిసెఫ్ వారసత్వ సాహిత్యపట్టణంగా గుర్తింపు పొందిన కొజికోడ్‌లో సముద్రతీరంలో నవయవ్వనులు, యువకులు సీరియస్ సాహిత్యపఠనంలో సేదతీరుతారని తెలుసునా? కర్ణాటకలో ఆధునిక కవిత్వంతో పాటు శివకవుల వారసత్వాలు, యక్షగానాది ప్రదర్శనకళలు, నాటకాలు కలసి నడుస్తాయని, సినిమాల్లోకి కూడా ప్రవహిస్తాయని తెలిసి అబ్బురపడమా? తమిళనాట అణగారిన అస్తిత్వాల సాహిత్యం కొత్త వ్యక్తీకరణలను, కొత్త పాఠకశ్రేణిని సృష్టిస్తోందని, ధిక్కారం కూడా నలుపుతో, నీలంతో, ఎరుపుతో పదునెక్కుతున్నదని ముచ్చటపడమా?

అప్పుడే ప్రకాశ్‌రాజ్ ప్రదర్శన అయిపోయి, జనం హాలు నుంచి బయటకు వస్తున్నారు. అద్భుతమైన ఏకాభినయం. దక్షిణభాషలలోని ప్రసిద్ధ కవిగీతాలను ఆలాపిస్తూ, ఆ వైవిధ్యంలో ఏకతను ధ్వనింపజేస్తూ అతను ప్రేక్షకులను ముగ్ధులను చేశాడు. మాట్లాడమనడమే అన్ని భాషలలోనూ అతని సందేశం. 'ఆడు, మాతాడు'! అనేక సృజనకళల ఆ మేళవింపు ప్రేక్షక శ్రోతల మనః ప్రపంచాన్ని ఉన్నతీకరించింది. అంతకు ముందు అదే ఆడిటోరియంలో వెంకటేశ్ కుమార్ హిందుస్థానీ గాత్ర సంగీత ప్రదర్శన జరిగింది. పొద్దున్నే ఎనిమిదిన్నరకు మొదలైన ఆ కచేరీకి జనం కిక్కిరిసిపోయారు. కన్నడ శైవ వచనాల ఆలాపనతో కూడిన ఆ మధుర గాత్రసంగీతంలో తలమునకలైన కళాభిమానులు పదినిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

మరి, ఈ రెండు ఆనందాలనూ అనుభవించిన గీతా రామస్వామి ఎందుకు అంత విచారంగా, కలవరంగా కనిపించారు?

బెంగుళూరులోని కోరమంగళలో ఆగస్టు రెండో వారంలో మూడు రోజుల పాటు జరిగిన "బుక్ బ్రహ్మ సాహిత్యోత్సవం"లో గీతారామస్వామి పాల్గొన్నారు. తన 'హైదరాబాద్ బుక్ ట్రస్ట్' ప్రచురణలతో ఒక చిన్న స్టాల్‌ను కూడా ఆమె నిర్వహించారు. రచయితలలో, సాహిత్యాభిమానులలో ఎంతో ఉత్సాహాన్ని నింపిన ఆ ఫెస్టివల్ గీతారామస్వామిని దిగులులో ముంచింది. "చూశారా, ఈ కచేరీ, ఈ ప్రకాశ్‌రాజ్ అభినయం చూశారా, ఆడియన్స్‌ని చూశారా, మన తెలుగులో ఇటువంటివాళ్లెందుకు లేరు? ఇక్కడికి వచ్చిన పెరుమాళ్ మురుగన్, వసుధేంద్ర, జయమోహన్, సచ్చిదానందన్, ఒక్కొక్కరు ఎంతటి గొప్పవాళ్లు, వాళ్ల ఏ విషయాలు మాట్లాడుతున్నారో విన్నారా, తెలుగు నుంచి అటువంటి సాహిత్య వ్యక్తిత్వాలు వస్తున్నాయా? సాహిత్యాన్ని, కళలని ఇంతగా అభిమానించే సమాజం మనకెందుకు లేదు?" గీతా రామస్వామి బాధగా అంటున్నారు.

అది ఆమె ఒక్కరి బాధ కాదు. తెలుగు నేల నుంచి అక్కడి కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన వారందరిలోనూ అవే ప్రశ్నలు. ఒకవైపు ఉదాత్తమైన, గంభీరమైన కళా-సాహిత్య విషయాలను ఆనందిస్తూనే, గుండెలకు గుచ్చుకుంటున్న కించపాటుతో వారు నొప్పిపడ్డారు.

మనవాళ్లు ఉట్టి వెధవాయలోయ్-, అన్న తెలివిడి కలిగి ఉండడంలోను, బాహాటంగా ఆ విషయాన్ని ఒప్పుకుంటూ ఆత్మవిమర్శ చేసుకుంటున్నామనుకోవడంలోను తెలుగువాళ్లకు చాలా ప్రసిద్ధి ఉంది. అట్లా అనుకున్నాక, ఏమీ చేయకుండా ఊరుకోవడంలోనూ ప్రఖ్యాతి ఉంది. ఈ ప్రత్యేకతలు ప్రమాదవశాత్తానో, పూర్వజన్మ కర్మ కారణంగానో సమకూరినవి కాదు. పూర్తి స్వార్జితాలు. సాంస్కృతిక జీవనంలోను, విలువల పాటింపులోను కొత్త పతనస్థాయిని, లేకితనంలో కొంగ్రొత్త పతాకస్థాయిని అందుకుంటున్న ప్రయాణం తెలుగువారిది. నెలకు రెండు సాహిత్యోత్సవాలు జరుపుకుంటామని, లక్షల మంది హాజరవుతారని, కొత్త పుస్తకాలు వేలకు వేలు అమ్ముడుపోతాయని, పత్రికలు పాఠకసమ్మర్దంతో వర్ధిల్లుతున్నాయని కేరళనుంచి వచ్చిన ప్రతినిధులు చెబుతున్నప్పుడు ఆశ్చర్యం కలగదా? తెలుగు రాష్ట్రాల్లో సాహిత్యసభల్లో హాజరయ్యే జనాన్ని చూశారా? వారి సరాసరి వయస్సు ఎంతో గమనించారా? మరి కోరమంగళలో అంతమంది మిలీనియల్స్, జెన్‌జీలు సాహిత్యంతో ఎట్లా చెట్టపట్టాలు వేసుకున్నారు? నిత్యసాహిత్యోత్సవాలతో యునిసెఫ్ వారసత్వ సాహిత్యపట్టణంగా గుర్తింపు పొందిన కొజికోడ్‌లో సముద్రతీరంలో నవయవ్వనులు, యువకులు సీరియస్ సాహిత్యపఠనంలో సేదతీరుతారని తెలుసునా? కర్ణాటకలో ఆధునిక కవిత్వంతో పాటు శివకవుల వారసత్వాలు, యక్షగానాది ప్రదర్శనకళలు, నాటకాలు కలసి నడుస్తాయని, సినిమాల్లోకి కూడా ప్రవహిస్తాయని తెలిసి అబ్బురపడమా? తమిళనాట అణగారిన అస్తిత్వాల సాహిత్యం కొత్త వ్యక్తీకరణలను, కొత్త పాఠకశ్రేణిని సృష్టిస్తోందని, ధిక్కారం కూడా నలుపుతో, నీలంతో, ఎరుపుతో పదునెక్కుతున్నదని ముచ్చటపడమా?

ఇది కేవలం సాహిత్యానికి, పుస్తకపఠనానికి సంబంధించిన పోలిక కాదు. దక్షిణభారత భాషల సాహిత్యసమ్మేళనమే అయినా, అక్కడ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వారికి తాము తగినంత దక్షిణులము కామేమో అని సందేహం కలిగితీరుతుంది. ఉత్తరాదికి దక్షిణాదికి నడుమ ఉండడం వల్ల, అనేక భాషలు పొరుగులు కావడం వల్ల మనకు గాఢమైన భాషా సాంస్కృతిక అభినివేశం సమకూరలేదేమో అంటారు ప్రఖ్యాత కథారచయిత వివిన మూర్తి. ఈ అవలక్షణం కేవలం భౌగోళిక విశేషమేనా? సామాజిక, సాంస్కృతిక ఉద్యమాలు, రాజకీయ పోరాటాలు ఉన్నత సమష్టి విలువలను మనలో నింపలేదేమో? పెద్ద ఎత్తున సమీకరించి విముక్తి పోరాటాలు నడిపిన ఉద్యమాలు, సామాజిక, సాంస్కృతిక జీవనంలో ఉత్తమ, విశిష్ట ప్రమాణాల మీద దృష్టి పెట్టలేదేమో? ఇటీవలి దశాబ్దాలలో ప్రభావం వేసిన అస్తిత్వ ఉద్యమాలు మొదట శకలీకరణ చేసినా, అది అనంతరం సకలీకరణకు దారితీయలేదేమో?

శకలీకరణ అంటే అస్తిత్వాల ప్రాతిపదికనో, భావాల రీత్యానో మాత్రమే కాదు. వ్యక్తీకరణ రూపాల రీత్యా కూడా. ఆధునిక తెలుగు కవిత్వ రంగానికి ఇతర కళారూపాలతో ఏ సంబంధమూ కనపడదు. సంగీతంతోను, నృత్యరూపాలతోను కలసి పనిచేసే కవులెవరూ ఉండరు. సమకాలీన కవిత్వాన్ని ప్రదర్శించాలని రంగస్థల ప్రదర్శకులు అనుకోరు. నాటకం ఇంకా పురాణకాలంలోనో, గతకాలంలోనో మాత్రమే వైభవంతో ఉన్నది. ఆధునిక కాలంలోకి దాన్ని లాక్కు రావాలని పట్టింపుతో ఏదో ఒక స్థాయి ప్రయత్నం చేసే వారికి ఎటువంటి ప్రోత్సాహమూ సాటి కళారంగాల నుంచి దొరకదు. కనీసం ప్రేక్షకులుగా కూడా ఆదరించరు. రాజకీయసభల్లో ఉపన్యాసాల విసుగునుంచి ఉపశమనం కోసం పాటలు పాడిస్తారు. తెలంగాణ ఉద్యమం పుణ్యమా అని పాటల్లో కూడా కొత్త సాహిత్యం వస్తూనే ఉన్నది. కానీ, తక్కిన ప్రదర్శన రూపాల పరిస్థితి ఏమిటి?

గీతారామస్వామి మాతృభాష తెలుగు కాదు. కానీ, తెలుగు సమాజంలో ఆమె క్రియాశీల ప్రజాజీవితం గడుపుతున్నారు. అందులో భాగమే ఆమె నిర్వహించే పుస్తకప్రచురణ. తెలుగువారి సాహిత్య సాంస్కృతిక అభిరుచుల గురించి ఆమె ఆవేదన ఈ నాటిది కాదు. బెంగుళూరు సాహిత్యోత్సవానికి వెళ్లిన తరువాత అది రెట్టింపు అయింది. నిజానికి, తెలుగు సమాజం నుంచి గొప్ప సృజనశీలురైన, ధైర్యశాలురైన రచయితలు లేకపోలేదు. తెలుగు సమాజంలో సంగీతం, నృత్యం, నాటకం తదితర కళారూపాల వారసత్వమూ చిన్నదేమీ కాదు. కానీ, అన్నీ కలగలసిన ఒక ఉమ్మడి వాతావరణం, సంస్కారం లోపిస్తున్నది. "ఎవరి శిబిరం వారు నిర్వహించుకుంటూ కూడా ఉమ్మడి ఉత్సవాలు నిర్వహించుకోవచ్చు, కానీ, ఒకరిపొడ మరొకరికి గిట్టని తనం తెలుగులలో ఎక్కువ" అని, ప్రముఖ రచయిత, సాహిత్య అకాడమీ తెలుగు కన్వీనర్ సి.మృణాళిని అభిప్రాయపడ్డారు. బెంగుళూరు ఉత్సవం లాంటిది హైదరాబాద్‌లోనో, విజయవాడలోనో జరపాలంటే సవాలక్ష సమస్యలు ఎదురయ్యేవని ఆమె అన్నారు. దేశం నలుమూలలా అనేక సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవంతో చూస్తే, తెలుగు సాహిత్య సమాజంతో వ్యవహరించడమే అతి కష్టమని ఆమె వ్యాఖ్యానించారు. సొంతదనం మీద పట్టింపు లేని ఈ లక్షణం మీదనే వివినమూర్తి ఆవేదన చెందారు. తెలుగు కథాప్రపంచం మీద జరిగిన చర్చాగోష్ఠిలో మాట్లాడుతూ ప్రసంగవశాత్తూ ఆయన శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిని ఉటంకించారు. "నా అనే అహంకారం తప్ప, మన అనే మమకారం లేదు మనకు" అన్నారట శ్రీపాద. వాస్తవమేనా? స్వీయ అహంకారాలు, సామూహిక ఆభిజాత్యాలూ తెలుగువారిని ముందుకు నడవనివ్వవా?



■ కె. శ్రీనివాస్

సందర్భం

'బుక్ బ్రహ్మ' ఉత్సవం నిర్వాహకులు సతీశ్ చప్పరికెను అభినందిస్తూ, వచ్చేసారి హైదరాబాద్‌లో నిర్వహించవచ్చు కదా అని అడిగినప్పుడు ఆయన, "చేయవచ్చును కానీ, ఏర్పాట్లు కష్టం" అని అన్నారు. బెంగుళూరు కార్యక్రమానికి అనేక వాణిజ్య సంస్థల నుంచి, విద్యాసంస్థల నుంచి ప్రాయోజకత్వం లభించింది. అనేక మంది విద్యార్థులు, యువతీయువకులు స్వచ్ఛందంగా పనిచేశారు. వందలాదిమందికి వసతి ఇవ్వగలిగిన ప్రాంగణం లభించింది. తెలుగు రాష్ట్రాలలో, ఒక సాహిత్య ఉత్సవానికి సమర్పకులను సంపాదించగలమా?

> "నా అనే అహంకారం తప్ప, మన అనే మమకారం లేదు మనకు" అన్నారట శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి. వాస్తవమేనా? స్వీయ అహంకారాలు, సామూహిక ఆభిజాత్యాలూ తెలుగువారిని ముందుకు నడవనివ్వవా?

సంపాదించాలంటే, ఆ ప్రాంత జీవితవిధానంలో సాహిత్యానికి పెద్దపీట ఉండాలి. సాంస్కృతిక పరివారమంతా ఒకటిగా ఉంటూ, సమాజం మీద తమ ముద్రను బలంగా వేయగలిగిన స్థితిలో ఉండాలి. ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగిన పెద్ద పెద్ద మహాసభలు కూడా తెలుగువారి జీవనంలో కళా సాంస్కృతికతను పెంపొందించలేకపోయాయి. ఆ కర్తవ్యాన్ని నిర్వహించగలిగేది కళా సాహిత్య ఉద్యమాలే. బెంగుళూరు సాహిత్య ఉత్సవంలో పాలుపంచుకున్నవారంతా స్థూలంగా ప్రగతిశీలమైన ఆలోచనలు కలిగినవారే. కొంత భావచ్ఛాయల్లో తేడా ఉండవచ్చు. బుక్ బ్రహ్మ ఉత్సవంతోనూ కర్ణాటకతో సహా ఐదు రాష్ట్రాలలోను అసంతృప్తులు ఉండవచ్చు. కొందరిని వీరు మినహాయించి ఉండవచ్చు, కొందరు వారే ఎడంగా ఉండి ఉండవచ్చును. కానీ, మొత్తం మీద ఒక ప్రస్ఫుట కళాసాహిత్య చిత్రపటం ఆవిష్కృతమైంది. అందుకు బెంగుళూరు వేదిక కావడం ఒక ముఖ్య కారణం. ఆ యోగ్యతను తెలుగు నగరాలు ఎప్పుడు సంపాదించుకుంటాయి?

సమాజంలో అనేక తోవలు, కోవలు, పాయలు ఉంటాయి. ఎవరి మార్గంలో నడిచేవారు వారి బాటసారులతో సంభాషించుకోవాలి. అదే సమయంలో ఏదో కూడలిలో కలిసినప్పుడు, ఉమ్మడి ప్రయాణం గురించి, ప్రయాణపు ఉమ్మడితనం గురించి కూడా మాట్లాడుకోవాలి. భాషాసాంస్కృతిక అస్తిత్వం నుంచి చూసినప్పుడు తెలుగువారంతా ఒకటిగా బయటి ప్రపంచానికి కనిపించాలి. ఆ తపన లేనప్పుడు, కూడలులలో కూడా కలవనప్పుడు సొంత ప్రయాణం మాత్రమే మిగులుతుంది. ఎప్పుడైనా ఇంద్రధనుస్సులు కంటబడినప్పుడు, లోటు తెలుస్తుంది.

బెంగుళూరు వైభవాన్ని చూసి, తెలుగు రచయితలు కొందరికైనా నొప్పి కలిగింది. ఈ నెప్పి మంచిది.

సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం–జనసేన–బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తయింది. సమిష్టి పోరాటంతో వైసీపీ విధ్వంస పాలనకు చరమగీతం పాడిన కూటమి ప్రభుత్వం, ప్రజలు ఆశించినట్టుగా స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నది. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నది. అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు, పేదలకు పింఛను పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన నిర్వహణ లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతీరోజు అధికారులతో సమీక్షలు జరుపుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నారు. మద్యం, మట్టి, మైనింగ్, ఇసుక ఇలా ప్రకృతి సంపదనంతా దోచేసుకున్న వైసీపీ నేతల అక్రమాలను సాక్ష్యాధారాలతో వెలుగులోకి తీసుకొస్తున్నారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి నిత్యం కృషి చేస్తున్నారు. సంపద సృష్టి, ఉపాధి కల్పనకు దోహదపడేలా పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నారు. తద్వారా నైపుణ్య యువతకు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నారు.



> రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నది. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి నిత్యం కృషి చేస్తున్నది. ఒకవైపు సుపరిపాలన సాగిస్తూనే, మరోవైపు వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించింది. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నిరంతర కృషికి అందరూ అండగా నిలబడాలి.

కూటమి ప్రభుత్వానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుండడంతో త్వరితగతిన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇచ్చే ఏర్పాట్లు చేయడంలో సఫలీకృతం అయ్యారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు పడే ఏర్పాట్లు చేశారు. అన్న క్యాంటీన్లు తిరిగి తెరుచుకునేలా ఆదేశాలు జారీ చేశారు. పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు అందించడంతో పాటు, ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రూ.1,29,972 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి, బడ్జెట్‌లో నీటిపారుదలకు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. జలవనరుల శాఖకు రూ.13,308 కోట్లు, సంక్షేమానికి రూ.15,140 కోట్లు కేటాయించి తమ ప్రభుత్వ లక్ష్యాన్ని చెప్పకనే చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై పదేళ్లుగా అపరిష్కృతంగా ఉండిపోయిన విభజన సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేశారు.

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలోని నాయకులు, అధికారులు కుమ్మక్కై రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో, ప్రజలపై ఎంత ఆర్థిక భారాన్ని మోపారో గణాంకాలతో సహా శ్వేతపత్రాల రూపంలో ప్రజలు ముందు పెట్టింది కూటమి ప్రభుత్వం. వాటి ప్రకారం జగన్ పాలనలో అప్పులు, చెల్లింపుల భారం రూ.9,74,556 కోట్లు. వివిధ విభాగాలకు పెండింగ్ బకాయిలు రూ.1,35,224 కోట్లు. ఒక్క విశాఖలోనే 121 ఎకరాల విలువైన ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చింది రూ.1,914 కోట్లు. ఇలా వివిధ రకాలుగా జగన్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం మొత్తం విలువ రూ.12,93,261 కోట్లు. విద్యుత్ రంగానికి జరిగిన నష్టం రూ.1.9 లక్షల కోట్లు.

ఇదే సమయంలో గత ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన కోట్లాది రూపాయలను దారి మళ్లించిన వివరాలు కూడా బయటపెట్టారు. వాటి ప్రకారం కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచి రూ.5,500 కోట్లు వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది. వాటిలో పంచాయితీలకు సంబంధించినవే రూ.3,198 కోట్లు. మిగతా రూ.2,302 కోట్లు జిల్లా, మండల పరిషత్తులకు ఇచ్చినవి. పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్లలో వివిధ పథకాల కింద రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో రూ.1,355 కోట్లు దారి మళ్లించారు. గ్రామాల్లో ప్రతీ ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు అమర్చేందుకు ఉద్దేశించిన జల్ జీవన్ మిషన్ పథకానికి నాబార్డు నుంచి రుణంగా తీసుకున్న రూ.700 కోట్లను జగన్ ప్రభుత్వం మళ్లించింది. 2023–24లో తీసుకున్న ఈ రుణానికి రాష్ట్ర వాటా సమకూర్చకుండా పక్కదారి పట్టించింది. లక్షకు పైగా జనాభా గల పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అమృత్ పథకం 1.0, 2.0 కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1,639.43 కోట్లలో రూ.840.67 కోట్లనే వైసీపీ ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా రూ.798.76 కోట్లను దారి మళ్లించేసింది. ఈ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద ఇవ్వవలసిన రూ.574.71 కోట్లను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. ఒక్క సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచిపెట్టిన సొమ్ము అక్షరాలా రూ.403 కోట్లు. టీడీఆర్ బాండ్ల రూపంలో రూ.2వేల కోట్లకు పైగా కమీషన్ల రూపంలో నొక్కేశారు. ఒక్క ఏపీ ఫైబర్ నెట్ సంస్థలోనే రూ.151 కోట్లకు ఎలాంటి బిల్లులు కనిపించడం లేదంటే వైసీపీ ప్రభుత్వ దోపిడీని అర్థం చేసుకోవచ్చు.

ఒకవైపు సుపరిపాలన సాగిస్తూనే, మరోవైపు వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించింది కూటమి ప్రభుత్వం. గంజాయి సాగుని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొనేలా చర్యలు చేపడుతున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధికి సైంధవుడిలా అడ్డుపడిన జగన్‌రెడ్డి అండ్ కో... అధికారం కోల్పోయినా కూడా ప్రజా తీర్పును గౌరవించకపోగా, ఇప్పటికీ కూటమి ప్రభుత్వాన్ని బలహీనపరిచే కార్యక్రమాలనే చేస్తున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నిరంతర కృషికి అందరూ అండగా నిలబడాలి. జగన్ భ్రష్ట విధానాల కారణంగా అతలాకుతలమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే పనిలో అందరూ భాగస్వాములు కావాలి.

• కూసంపూడి శ్రీనివాస్
జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా
ఎడిట్‌పేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్విని లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033. మెయిల్: editpage@andhrajyothy.com

అడుగడుగునా దేశభక్తి!

గాంధీ నెహ్రూలే కాదోయ్!
అడుగడుగునా బిగిసిన పిడికెళ్ళలోంచి
మన తూరుపు తెల్లారింది!
తలరాతలు తల్లక్రిందులైన తరతరాల ఘోష
పరదాస్య పరిచ్ఛేదనకు జన ఉప్పెనై పొంగింది
స్వతంత్ర సమరాగ్ని గుండంలో జ్వలించిన
సమిధలెన్నో
అఖండ భారతావని ప్రకాశంలో అసువులు
బాసిన భానులెందరో
ఒళ్ళు జలదరించే కథలెన్నో
ఉరికొయ్యలకు వేళ్ళాడిన శవాలు
ఏ భుజకీర్తులు లేని నిష్కళంక దేశభక్తికి
ఆనవాళ్ళు
నాడు నాయకుల పిలుపుతో
భారత్ మాతాకీ జై!
మృత్యువుకి ఎదురెళ్లిన స్వేచ్ఛా పిపాస
మానభంగాలు చేయబడి
ఆత్మహత్య చేసుకొన్న
తల్లులు...
అండమాన్, బర్మాల్లో మగ్గిపోయిన బతుకులు...
లాఠీలకు విరిగిన ఎముకలు...
తుపాకీ గుళ్ళకు తూట్లు పడ్డ దేహాలు...
మానాలు, ప్రాణాలు త్యజించి తెచ్చిన
స్వరాజ్యాన్ని ఎంత నిర్లజ్జగా
అనుభవిస్తున్నామో తెల్సా!
ఎందరో ఎందరెందరో
ముక్కూమొహం తెలీని
మరుగున పడ్డ మహా వీరులు...
శోధించి నివాళులర్పించడం
మన కర్తవ్యం కాదా!?

– భీమవరపు పురుషోత్తమ్



'స్వర్ణ భారత సామ్రాజ్ఞీ!'

శ్రీ హిమగిరీంద్ర వజ్రకిరీటధారి!
శుభకరారుణ కుంకుమ శోభితాస్య!
శాంతిపారిజాత శోభిత స్వర్ణగాత్రి!
స్వర్ణ భారత సామ్రాజ్ఞి! వందనమ్ము!

భారత మందిర ప్రాంగణమ్మున గణ
గణమ్రోగెరా– జయగంటలెల్ల!
'ఝాన్సీ'కృపాణ– విజయదీప్తి!
'తాంతియా'–
అల్లూరి'– వీర శంఖారవమ్ము!
'లజపతి–బాల్–పాల్–తిలక్–భగత్సింగు
–నే
తాజి–నెహ్రూ'ల స్వాతంత్ర్యభేరి!
'గాంధి'– స్వరాజ్యదీక్ష– అహింసాత
పస్వి–స్వాతంత్ర్య సాఫల్యయాత్ర!

భారత–త్రివర్ణపతాక ఎఱ్ఱకోట
పైన విజయగర్వమున రెపరెపలాడ
భారత స్వతంత్రోదయ వజ్ర విభవ
చరిత! దివ్య సువర్ణాక్షర రచితమ్ము!!

– శ్రీ ...

స్వేచ్ఛా పతాకం

పింగళి మేధోసంపత్తికి
ప్రతీకయై,
భరతదేశ ప్రతిష్ఠకు
ప్రతిరూపమై,
అశోక ధర్మచక్రంతో కూడిన
త్రివర్ణ పతాకం
స్వేచ్ఛావాయువుల్ని పీలుస్తూ,
వినీల గగనాన రెపరెపలాడుతూ
అలరిస్తోంది మది నిండుగా.
మంచితనం, మానవత్వం
నైతికవిలువలే సూచికగా,
త్యాగధనుల, నిస్వార్థుల
పోరాటాల పునాదులపై
స్థిరంగా నిలిచిన ఆ కేతనం
ఉత్తుంగ హిమాలయానికే
తలమానికం.
త్రివర్ణ తేజంతో ఎగిరే ఆ పతాకం
సమతా భావానికి సూచికయై
భరతమాత వ్యక్తిత్వాన్ని చాటే
సందేశాత్మక రూపం.

శతాబ్దాల దాడుల నెదుర్కొని
ఉనికిని ఊగిసలాడనీయకుండా
ధైర్య సాహసాలతో
ఎదురొడ్డి నిలిచి
ఉడుంపట్టు పట్టిన
స్వతంత్ర సేనానుల సాక్షిగా,
స్వేచ్ఛగా తిరుగాడే
భరతమాత సేవలో
పునరంకితమవుదాం...

– వేమూరి శ్రీనివాస్

జాతీయోద్యమంలో ముస్లింల భాగస్వామ్యం

పదహారో శతాబ్దంలో ఆంగ్లేయులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో వర్తకం చేసుకుంటామని మన దేశంలో కాలుమోపారు. ఒకవైపు వ్యాపారాన్ని విస్తరించుకుంటూ, మరోవైపు అధికారం కోసం పావులు కదపడం మొదలుపెట్టారు. ఈ పరిణామాలపై కలత చెందిన ఆనాటి ముస్లిం రాజులు వాళ్ళ ఎత్తుగడల్ని తిప్పికొట్టేందుకు తిరుగుబాటు మొదలుపెట్టారు. సాధారణంగా 1857లో మొదటి స్వాతంత్ర్య ఉద్యమం ప్రారంభమైందని చెబుతుంటారు. కాని దానికి వందేళ్ళ పూర్వమే ముస్లింలు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సమరశంఖం పూరించారు.

మొట్టమొదట షా వలివుల్లా ముహద్దిస్ దహెల్వీ రహిమహుల్లా ఆంగ్ల ముష్కరుల కుట్రలను పసిగట్టి, ప్రజలను చైతన్యవంతం చేశారు. వారసత్వాన్ని అందిపుచ్చుకున్న ఆయన కుమారులు ఆంగ్ల మూకకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా 'జిహాద్' చేయాలని దేశంలో మొట్టమొదట ఫత్వా జారీ చేసింది షా వలియుల్లా కుమారుడు షా అబ్దుల్ అజీజ్ జహీమాబాదీ. తరువాత అలీ వర్దీ ఖాన్ బెంగాల్, ముర్షదాబాద్ ప్రాంతాల్లో ఆంగ్లేయులను ఢీకొన్నాడు. 1757లో వర్దీఖాన్ మనవడు, బెంగాల్ నవాబ్ సిరాజుద్దౌలా ఆంగ్ల ముష్కరులపై విరుచుకుపడ్డాడు. 1780లో మన విశాఖపట్నంలోని ఈస్ట్ ఇండియా కంపెనీలో సూబేదారుగా పనిచేస్తున్న షేఖ్ అహ్మద్‌ను మైసూరుపై దండెత్తమని అక్కడి ఆంగ్ల అధికారులు ఆదేశించారు. కాని ఆయన వారి ఆదేశాలను బేఖాతరు చేసి, తన మద్దతుదారులతో కలిసి ఈస్ట్ ఇండియా సైన్యం పైనే కాల్పులు జరిపాడు.

తరువాత 1820లో వహాబీ ఉద్యమం ప్రారంభమైంది. షా ఇస్మాయిల్ షహీద్, షా అహ్మద్ బరేల్వీలు ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. వందలాదిమంది ముస్లింలు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయారు. ముస్లిం యోధుల తిరుగుబాటును దెబ్బతీయకపోతే పుట్టగతులుండవని భావించిన బ్రిటిషర్లు హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టడానికి శక్తి వంచనలేని ప్రయత్నాలు చేశారు. ఈ కుట్రను పసిగట్టిన ముస్లిం యోధులు హిందూ ముస్లింల ఐక్యత కోసం మౌలానా ముహమ్మద్ బాఖర్ సంపాదకత్వంలో 'దిల్లీ ఉర్దూ అఖ్‌బార్' పేరిట ఉద్యమ పత్రికను నడిపారు. ఈ పత్రిక హిందూ ముస్లింల మధ్య ఐక్యతను ప్రోది చేసి ఆంగ్లేయుల కుట్రల్ని బట్టబయలు చేసింది. దాంతో ఈ పత్రికపై, పత్రిక సంపాదకుడిపై ఆంగ్ల అధికారులు ఉక్కుపాదం మోపారు. నయానా భయానా దారిలోకి తెచ్చుకోడానికి ప్రయత్నించారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మౌలానా బాఖర్ ఏ మాత్రం బెదరకపోయేసరికి ఆంగ్ల ముష్కరులు ఆయన్ని చిత్రహింసలు పెట్టి పొట్టన పెట్టుకున్నారు. హిందూ ముస్లిం ఐక్యత కోసం పరితపించి ప్రాణాలొదిలిన సంపాదకుడూ, సమరయోధుడు మౌలానా ముహమ్మద్ బాఖర్.


1857లో జరిగిన సైనిక తిరుగుబాటును సర్ హెండ్రీమీడ్ అనే ఆంగ్ల రచయిత, 'అది సిపాయీల తిరుగుబాటు కాదు, ముస్లింల తిరుగుబాటు. దీనికి నారు నీరు పోసినవారు, ముందుండి నడిపించినవారు ముస్లిం పండితులు (ఉలమాలు)' అని రాశాడంటే స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల పాత్ర ఎంత మహోజ్వలమైనదో అర్థం చేసుకోవచ్చు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' గ్రంథంలో ఈ సిపాయీల తిరుగుబాటుకు అసలు ప్రేరణ ముస్లిములే అనీ, స్వాతంత్ర్యోద్యమానికి ఆద్యులు వారేననీ రాశారు.

స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మరో ముద్దుబిడ్డ మౌల్వీ సయ్యద్ అలావుద్దీన్. ఈయన హైదరాబాద్‌లోని చరిత్రాత్మకమైన మక్కా మసీదు ఇమాంగా సేవలందించారు. తన ప్రసంగాల ద్వారా బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ప్రజల్లో దేశభక్తిని నూరిపోశారు. ఈయన ప్రియశిష్యుడు, దేశం గర్వించదగ్గ యువకిశోరం, హైదరాబాద్ సమర సింహం తుర్రేబాజ్ ఖాన్. ఉద్యమంలో భాగంగా గురుశిష్యులిద్దరూ వందలాది మందిని కదిలించి బ్రిటీష్ రెసిడెన్సీపై మెరుపు దాడి చేశారు. ఆంగ్లేయులను అడుగడుగునా ముప్పుతిప్పలు పెట్టి, పంటి కింద రాయిలా మారిన మరో యోధుడు మౌల్వీ అహమదుల్లాహ్ షా ఫైజాబాదీ. ఈయన్ని సజీవంగా కాని, నిర్జీవంగా కాని పట్టిచ్చినవారికి యాభైవేల రూపాయల నజరానా ప్రకటించింది ఈస్ట్ ఇండియా కంపెనీ. ఒక ద్రోహి ఆంగ్లేయులు కక్కిన కూడుకు ఆశపడి మౌలానాకు ద్రోహం తలపెట్టాడు. దీంతో, 'ఉత్తర భారత దేశంలో ఒక ప్రధాన శత్రువు అడ్డు తొలగిపోయింది' అని బ్రిటిష్ వాళ్ళు సంబరపడ్డారు.

స్వదేశీ పాలకుల మధ్య ఐక్యత కోసం పరితపిస్తూ, లేఖల ద్వారా కార్యోన్ముఖుల్ని చేసిన మరోయోధుడు అజీముల్లాఖాన్. 'పయామె ఆజాదీ' అనే పత్రికను హిందీ, ఉర్దూ భాషల్లో నడిపారు. మౌలానా లియాఖత్ అలీఖాన్, హిక్మతుల్లా ఖాన్, ముహమ్మద్ బఖ్త్ ఖాన్, ఖాన్ బహదూర్ ఖాన్, బక్షిష్ అలీ, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, తుర్రెబాజ్ ఖాన్, మౌలానా ఆజాద్, దూదూమియాలతో పాటు అసంఖ్యాక ముస్లిం యోధులు దేశం కోసం పోరాడారు. అనేకమంది ముస్లిం మహిళలు కూడా అనుపమాన త్యాగాలు చేశారు. ఆబాదీ బానూ, బేగం హజ్రత్ మహల్, బేగం అజీజున్, ముందర్, హమీదా బేగం, బేగం రహీమా, బేగం హబీబా, అజ్గరీ బేగం లాంటి ఎందరో వీరవనితలు జీవితాలను ధారపోశారు. బేగం హజ్రత్ మహల్ స్వయంగా ఏనుగు అంబారీపై స్వారీ చేస్తూ, యుద్ధ రంగంలో ఆంగ్లేయులపై శివంగిలా విరుచుకు పడిన వీరనారి. పాతికేళ్ళ పడుచు ప్రాయంలోనే ఇద్దరు బిడ్డలు కలిగి, భర్త మరణించినా పునర్వివాహం కూడా చేసుకోకుండా భారతమాత సంకెళ్ళు తెంచడానికి దేశసేవకు అంకితమైన మహిళ ఆబాదీ బానూ. ఇద్దరు కొడుకులకూ ఉగ్గుపాలతోనే విప్లవభావాలు రంగరించి పోసి సమరరంగానికి పంపిన ధీశాలి ఆమె. అలీ బ్రదర్స్‌గా ప్రసిద్ధులైన మౌలానా ముహమ్మద్ అలీ, మౌలానా షౌకత్ అలీ ఆబాదీబాను ముద్దుబిడ్డలే కాదు, భారతమాత ముద్దుబిడ్డలు కూడా. స్వాతంత్ర్యోద్యమంలో ఈ ఇద్దరు అలీల పాత్ర అజరామరం. గాంధీజీ ఆబాదీబానూను అమ్మా అని పిలిచేవారు. దాంతో ప్రజలంతా కూడా ఆమెను అమ్మా అని పిలుచుకునేవారు. దీంతో ఆమె బీబీ అమ్మాన్‌గా ప్రసిద్ధిగాంచారు.



■ యండి. ఉస్మాన్ ఖాన్
జర్నలిస్టు



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

సోనోవిజన్ ఇండిపెండెన్స్ డే సేల్

అతి తక్కువ ధరలు · Lowest Prices GUARANTEED · Best Service · నమ్మకమైన సర్వీస్

BAJAJ FINSERV: Upto 11500/- క్యాష్‌బ్యాక్, 1EMI రిఫండ్, షరతులు వర్తిస్తాయి	IDFC FIRST Bank: Upto 7500/- క్యాష్‌బ్యాక్, 1EMI రిఫండ్, షరతులు వర్తిస్తాయి	HDFC BANK: Upto 6000/- క్యాష్‌బ్యాక్, 1EMI రిఫండ్, షరతులు వర్తిస్తాయి	HDB FINANCIAL SERVICES: Upto 10% క్యాష్‌బ్యాక్, 1EMI రిఫండ్, షరతులు వర్తిస్తాయి

ఎల్.ఇ.డి. టీవి	వాషింగ్ మెషిన్	రిఫ్రిజిరేటర్	ఎయిర్ కండీషనర్	మొబైల్	ల్యాప్‌టాప్	వాటర్ ప్యూరిఫైర్
Upto 22.5% క్యాష్ బ్యాక్	Upto 20% క్యాష్ బ్యాక్	Upto 20% క్యాష్ బ్యాక్	Upto 3000/- క్యాష్ బ్యాక్	Upto 15000/- క్యాష్ బ్యాక్	Upto 5000/- క్యాష్ బ్యాక్	Upto 10% క్యాష్ బ్యాక్

అన్నీ క్రెడిట్ కార్డ్ స్వైపింగ్స్ పై, సెలెక్టెడ్ మోడల్స్ పై, షరతులు వర్తిస్తాయి.

మీరు ఎక్కడ ఉన్నా, మీరు ఎక్కడి నుండి అయినా EMI ద్వారా కొనుగోలు చేయగలరు (ఎటువంటి లోకల్ ప్రూఫ్ అవసరం లేకుండా)

- LG Life's Good — 208 Cm (83") 4K OLED
- SAMSUNG — 189 Cm (75") LED 4K Ultra UHD
- SONY — 164 Cm (65") LED 4K Ultra HD Smart
- Panasonic — 108 Cm (43") LED 4K HD
- TCL — 108 Cm (43") 4K Google LED
- BPL — 108 Cm (43") HD Linux LED

- iPhone 15, 15+ — 10000/- Cash Back; 12/0, 24/8 Schemes Available, Selected Bank Cards (Exchange Bonus)
- 15 Pro, 15 Pro Max — 3000/- Cash Back, SBI, ICICI Crdit Card Available
- Smart Watch — 12/0, 24/8 Schemes Available
- SAMSUNG S-24 Ultra — 12000/- Cash Back, 24/0 Scheme Available
- SAMSUNG A-55 5G — 11/0 Scheme Available
- vivo 5G V-40, V-40 Pro Ram Expandable — 7/1, 6/0, 9/0 Schemes Available
- oppo 5G Reno 12 Pro, 12 Pro+ — 8/0, 9/0, 12/1 Schemes Available
- ONEPLUS 5G 12 & 12-R Ram Expandable — Instant CashBack ICICI Credit Card, 12/4 Scheme Available
- realme 5G 13 Pro, 13 Pro+ — 6/0, 8/2, 10/3 Schemes Available

- Redmi 5G 13 - C — 12/4 Schemes Available
- hp LAPTOP — 12/4 Scheme Available
- DELL LAPTOP — 15/4 Scheme Available
- ASUS LAPTOP — 12/4 Scheme Available
- Lenovo LAPTOP — 12/4 Scheme Available
- MacBook LAPTOP — 24/0 Scheme Available

- LG — Side by Side 635 Litres Refrigerator
- SAMSUNG — Side by Side 650 Litres Refrigerator
- Whirlpool — Frost Free Double Door 235 Litres Refrigerator
- Haier — Frost Free Double Door 240 Litres Refrigerator
- Godrej — Frost Free Double Door 233 Litres Refrigerator

- LG — Front Load Automatic Washing Machine 11 KGS
- SAMSUNG — Front Load Automatic Washing Machine 8 KGS
- IFB — Top Load Automatic Washing Machine 7 KGS
- Whirlpool — Top Load Automatic Washing Machine 7.5 KGS
- LLOYD — Semi Automatic Washing Machine 6.5 KGS

- LG — 5Star & 3Star Dual Inverter A.C
- LLOYD — 5Star & 3Star Inverter A.C
- BLUE STAR — 5Star & 3Star Inverter A.C
- DAIKIN — 5Star & 3Star Inverter A.C
- VOLTAS — 5Star & 3Star Inverter A.C
- HITACHI — 5Star & 3Star DC Inverter A.C

Water Dispenser · Water Purifier RO · Water Geyser 10 Litres · Microwave Oven · Air Chimney · 3 Burner Glass Cooktop · Wet Grinder · Rice Cooker · Mixer Grinder 3 Jar, 750 Watts · Juicer · Air Fryer · Kettle · Iron Box · Blender

Conditions Apply



సోనోవిజన్ ఇండిపెండెన్స్ డే సేల్ లక్కీడ్రాలో HONDA AMAZE కారు బహుమతి

తేది : 17-8-2024, సమయం : సాయంత్రం గం॥ 6-30 ని॥లకు, వేదిక : సోనోవిజన్, విజయప్లాజా, ఏలూరు రోడ్డు, విజయవాడ.

Special Offers On Mobiles & Laptops | AMAZON PAY Upto 2000/- CASH BACK Selected Bank Cards, Conditions Apply

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

మా నూతన షోరూంలు సందర్శించండి

- విజయవాడ, కానూరు, యం.జి.రోడ్. 8712600536, 8712600537,
- శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్డు, విజయవాడ. 8712600531, 32, 33
- మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు. 7331149379, 80, 81
- కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి. 7331149366, 367, 368
- విజయవాడ, ఏలూరు రోడ్, రామమందిరం దగ్గర. 9440804182, 9246666202
- విజయవాడ, విజయప్లాజా, ఏలూరు రోడ్, విజయవాడ 9154281648, 649, 650.
- విజయవాడ, ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట. 9246666664, 9100991701, 9440804184
- విజయవాడ, యం.జి.రోడ్, ఆల్ ఇండియా రేడియో ఎదురు. 9246666203, 9154281640
- విజయవాడ, పటమట, మోహన్‌దాస్ థియేటర్ దగ్గర. 9246661616, 9100991702
- విజయవాడ, కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్ 9440804183, 9246666209
- గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్. 8333924930, 9154281628
- ఎనికేపాడు, ఏలూరు రోడ్. 9100991703, 9154281626
- పోరంకి, మెయిన్ రోడ్ సెంటర్. 9154281645, 46, 47
- గుడివాడ, ఏలూరు రోడ్. 9154281178, 79













PARAS



FARNAZ



శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ

తిరుమల, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలకు బుధవారం రాత్రి అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా ఉదయం శ్రీవారి మూలవిరాట్టు వద్ద ఆచార్య ఋత్విక్‌వరణం నిర్వహించారు. సాయంత్రం శ్రీవారి సర్వసైన్యాధిపతి విష్వక్సేనుడిని మాడవీధుల్లో ఊరేగింపుగా వసంతమండపానికి తీసుకొచ్చాక మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించారు. తర్వాత పవిత్ర మండపంలో అంకురార్పణకు సంబంధించిన వైదిక కార్యక్రమాలు చేపట్టారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. అంకురార్పణ కారణంగా బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవను రద్దు చేశారు. గురువారం నుంచి మూడురోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉదయం ఆలయంలో పవిత్ర ప్రతిష్ఠ జరగనుంది.

నెట్‌వర్క్ ఆస్పత్రులకు
500 కోట్లు విడుదల

2,300 కోట్లు బకాయి పెట్టిన గత వైసీపీ ప్రభుత్వం

- కూటమి సర్కారు ఏర్పడ్డాక ఇప్పటికి 700 కోట్లు చెల్లింపు
- అయినా.. సమ్మెపై వెనక్కి తగ్గని ఆస్పత్రుల యాజమాన్యాలు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వైద్య సేవ నెట్‌వర్క్ ఆస్పత్రులకు కూటమి ప్రభుత్వం ఉపసమనం కల్పించింది. గత ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.2,300 కోట్ల బకాయిలు పెట్టింది. దీంతో ఆస్పత్రుల నిర్వహణే కష్టంగా మారింది. కనీసం సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి నెట్‌వర్క్ ఆస్పత్రులు వెళ్లాయి. ఆ ఇబ్బందులను గుర్తించిన కూటమి ప్రభుత్వం వెంటనే రూ.500 కోట్లు విడుదల చేసేందుకు ఆమోదం తెలిపింది. బుధవారం దాదాపు రూ.200 కోట్లను నెట్‌వర్క్ ఆస్పత్రుల ఖాతాల్లో జమ చేసింది. మరో రెండు రోజుల్లో రూ.300 కోట్లు బకాయిలు విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు పెట్టిన బకాయిల్లో దాదాపు రూ.700 కోట్ల వరకూ విడుదల చేసింది. మరో రూ.1,600 కోట్ల వరకూ చెల్లించాల్సి ఉంది.

ఆస్పత్రుల సమ్మె కొనసాగుతుంది..

తాము ఆశించిన స్థాయిలో బకాయిలు విడుదల కాకపోవడంతో నెట్‌వర్క్ ఆస్పత్రులు సమ్మె కొనసాగించాలని నిర్ణయించాయి. బకాయిలు విడుదల చేయకపోతే ఈనెల 15వ తేదీ నుంచి సమ్మె చేస్తామని వారం క్రితమే నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలు నోటీసు ఇచ్చాయి. ప్రభుత్వం కనీసం 10 శాతం బకాయిలైనా విడుదల చేస్తుందని యాజమాన్యాలు భావించాయి. కానీ, బుధవారం రూ.200 కోట్లు మాత్రమే విడుదల చేయడంతో యాజమాన్యాలు తీవ్ర నిరాశకు గురై.. గతంలో ఇచ్చిన నోటీసుకు అనుగుణంగా ఈనెల 15 నుంచి సమ్మె చేయాలని నిర్ణయించాయి.

కుమార్తె వివాహ ఏర్పాట్ల కోసం ఢిల్లీ నుంచి వచ్చి....

రోడ్డు ప్రమాదంలో ఏపీ భవన్ ప్రొటోకాల్ అధికారి దుర్మరణం


నారాయణస్వామి

శాంతిపురం, ఆగస్టు 14: చిత్తూరు జిల్లా శాంతిపురం మండలంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రొటోకాల్ అధికారి నారాయణస్వామి (60) దుర్మరణం చెందారు. ఈయన స్వగ్రామం బెండనకుప్పం. తన కుమార్తె వివాహ ఏర్పాట్ల నిమిత్తం రెండు రోజుల కిందట కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి వచ్చారు. బుధవారం సాయంత్రం ఆయన భార్యతో కలసి వి.కోట నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా, అనికెర- బెండనకుప్పం రహదారిలోని శెట్టిపల్లె వద్ద ప్రైవేటు పాఠశాల బస్సు ఢీకొంది. ఈ ఘటనలో నారాయణస్వామి అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన భార్య విజయలక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు ఆమెను కుప్పంలోని పీఈఎస్ ఆస్పత్రి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిన జగన్

- ఆసుపత్రులకు 1600 కోట్లమేర బకాయిలు
- 11 నెలలుగా పైసా చెల్లించని వైనం
- ఆసుపత్రుల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి: షర్మిల

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): 'పేదల ఆరోగ్య వరప్రదాయిని ఆరోగ్య శ్రీ పథకాన్ని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడు. రూ.1600 కోట్ల మేర వైద్యశాలలకు బకాయిలు పెట్టిపోయాడు' అని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో బుధవారం షర్మిల విలేకరులతో మాట్లాడారు. 'బిల్లులు చెల్లించకపోవడంతో రోగులకు ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలను ఆసుపత్రులు నిలిపివేశాయి. దాదాపు 11 నెలలుగా ఒక్క పైసా కూడా ఆరోగ్యశ్రీ బిల్లుల కింద చెల్లించలేదు. ఆరోగ్యశ్రీని ఆసుపత్రులు నిలిపివేయడంపై కూటమి ప్రభుత్వం తక్షణం స్పందించాలి. ఆరోగ్యశ్రీని ఎవరు ప్రవేశ పెట్టారో చూడకుండా.. పథకాన్ని అమలు చేయడం ద్వారా పేదలను ఆదుకునేలా అడుగులు ముందుకు వేయాలి. ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు కూటమి ప్రభుత్వం పిలవాలి. ఎంతో కొంత బిల్లులు చెల్లించడం ద్వారా ఆరోగ్య శ్రీ పథకం కొనసాగేలా చర్యలు చేపట్టాలి. సూపర్ సిక్స్ అని ఊదరగొట్టిన చంద్రబాబు రెండు నెలలు పూర్తయినా ఇంకా ఒక్క సిక్స్‌నూ అమలు చేయలేదు. సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్ వస్తే బాగుండునని ప్రజలు చెప్పుకుంటున్నారని అంటోన్న జగన్మోహన్ రెడ్డి.. అసలు మళ్లీ ఎందుకు అధికారంలోకి రావాలో జనానికి వివరించాలి. మరోసారి అధికారంలోకి వచ్చి మరో రూ.10 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడానికా? పోలవరంతో సహా రాష్ట్రాన్ని జగన్ తాకట్టు పెట్టేశారు. మద్యపాన నిషేధం అని చెప్పి.. ప్రజల ప్రాణాలు తీయడానికి మళ్లీ జగన్ అధికారంలోకి రావాలా? ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయినా రిపేర్లు చేయనందుకు జగన్ మళ్లీ రావాలా? జగన్ ఇంకోసారి అధికారంలోకి రాడు. వైసీపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు. ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణపై కూటమి అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో? బొత్స నిండు సభలో విజయమ్మను అవమానించాడు. సార్వత్రిక ఎన్నికల్లో 11 శాసనసభా సీట్లకే పరిమితమైన జగన్.. ఇప్పుడు కొత్తగా వచ్చిన ఒక ఎమ్మెల్సీ స్థానంతో పండుగ చేసుకోవాలి' అని షర్మిల సలహా ఇచ్చారు.


పార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లతో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, టీడీపీ కార్పొరేటర్లు

టీడీపీ ఖాతాలోకి ఒంగోలు కార్పొరేషన్

- వైసీపీకి ఊహించని షాక్
- సైకిలెక్కిన మాజీ మంత్రి బాలినేని వర్గం

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 14 : ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ తెలుగుదేశం పార్టీ కైవసమైంది. గడిచిన ఐదేళ్లు వైసీపీలో అన్నీతామై కీలకంగా వ్యవహరించిన ఆ పార్టీ కార్పొరేటర్లు గట్టి షాక్ ఇచ్చారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అనుచరులుగా, ద్వితీయశ్రేణి నాయకులుగా చెలామణి అయిన మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి వెంకటసూర్యనారాయణ, పలువురు కార్పొరేటర్లు బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టంగుటూరు మండలంలోని జనార్దన్ స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలో ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలులో 50 డివిజన్లు ఉండగా, మూడేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ఆరు స్థానాలకే పరిమితం కాగా, జనసేన తరపున ఒకరు గెలిచారు. 43 మంది సభ్యులతో వైసీపీ ఏకపక్ష నిర్ణయాలతో కార్పొరేషన్‌ను ఇష్టారీతిన ఏలింది. కాగా, కార్పొరేషన్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే దామచర్ల వ్యూహాత్మకంగా పావులు కదిపారు. దీంతో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి వెంకట సూర్యనారాయణతోపాటు మరో ఏడుగురు బుధవారం టీడీపీలో చేరారు. ఎన్నికలకు ముందు ఐదుగురు, ఇటీవల కాలంలో మరో ఏడుగురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. మొత్తం 19మంది వైసీపీ కార్పొరేటర్లు రావడంతో టీడీపీ బలం 26కు చేరింది. ఇద్దరు ఎమ్మెల్యేలు దామచర్ల, విజయకుమార్, ఎంపీ మాగుంట ఎక్స్‌అఫిషియో మెంబర్లుగా ఓటింగ్ ఉంది. దీంతో మొత్తం బలం 29గా ఉంది. అలాగే మరో ముగ్గురు వైసీపీ కార్పొరేటర్లు చేరేందుకు సిద్ధం ఉన్నట్లు సమాచారం.

కాలినడకన తిరుమలకు మహేష్‌బాబు కుటుంబం


చివరిమెట్టు వద్ద కొబ్బరికాయ కొడుతున్న నమ్రత

తిరుమల, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): ప్రముఖ హీరో మహేష్ బాబు కుటుంబ సభ్యులు బుధవారం కాలినడకన తిరుమలకు వచ్చారు. మహేష్ బాబు సతీమణి నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితార బుధవారం సాయంత్రం అలిపిరి నుంచి కాలినడక ప్రారంభించి రాత్రి 7.30 గంటలకు తిరుమలకు చేరుకున్నారు. చివరిమెట్టు వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. గురువారం ఉదయం వీరు ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకోనున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No.11 to 20/TO/2024-25 తేది: 12.08.2024

కృష్ణా జిల్లాలో వివిధ గ్రాంట్స్ క్రింద రూ.1409.00 లక్షల అంచనా వ్యయంతో 10 రోడ్ల పనుల కోసం ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ అప్‌లోడ్ మరియు డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 20.08.2024 నుండి తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్: 6305693265

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, పంచాయతీ రాజ్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా

DIPR RO No.13880/CL/ADVT/1/1/2021-22, Dt: 14.08.2024

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED

e - Procurement TENDER NOTICE

APTRANSCO invites bids online for the following work. Spec No. APT-e-25/2024 for "Supply, erection, testing and commissioning of Temporary Diversion of existing 220kV VTS-Podili - Narsaraopeta DC Line between location Nos. 35 to 37 passing through allotted site of Basavataraka Ramarao Memorial Cancer Foundation Hospital in Capital Region Development Authority in Guntur district under DC works on turnkey basis." Date & availability of tenders in http://www.apeprocurement.gov.in from 13.08.2024. Phone: 9490153087.

Sd/- Chief Engineer, Projects

DIPR R.O.No.3119PP/CL/ADVT/1/1/2021-22, Dt: 14/08/2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్
విజయవాడ, ఆంధ్రప్రదేశ్
ఇ-టెండరు ప్రకటన
టెండరు నం: APSBCL/02 & 03/Security/2024

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ రిటైల్ ఔట్‌లెట్స్ మరియు హోల్‌సేల్ డిపోల వద్ద టెండరు డాక్యుమెంట్‌లో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం రిటైల్ అవుట్‌లెట్స్ వద్ద ఒక (1) నెల అంటే (సెప్టెంబర్ 2024) కొరకు మరియు IMFL డిపోలు మరియు కార్పొరేట్ ఆఫీస్, విజయవాడ వద్ద ఒక (1) సంవత్సరం అంటే (ఆగష్టు 2024 నుండి జూలై 2025 వరకు) అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన సెక్యూరిటీ పని ఏర్పాటు చేయడానికి ఏజెన్సీ ఎంపిక కొరకు పోటీ ఇ-టెండరింగ్ ప్రక్రియ ద్వారా ప్రతిపాదనలు ఆహ్వానిస్తోంది. అర్హతా ప్రమాణాలు, పని స్వభావం మరియు నియమ నిబంధనలకు సంబంధించిన ఇతర సమాచారం మొత్తం కార్పొరేషన్ వెబ్‌సైట్ అంటే www.apsbcl.ap.gov.in మరియు www.tender.apeprocurement.gov.in లో కూడా లభిస్తుంది. ఏవేని తదుపరి స్పష్టీకరణల కొరకు మెయిల్ ఐడి: apsbclco2122@gmail.com, సంప్రదించు నం: 7032708573

చిరునామా: ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్, 88-2బి, కోళ్లఫారం రోడ్డు, SER సెంటర్, ప్రసాదంపాడు, విజయవాడ, ఆం.ప్ర.-521108

సం/- మేనేజింగ్ డైరెక్టర్

DIPR RO No.3120 PP/CL/ADVT/1/1/2021-22, Dt: 14.08.2024

DR.N.T.R. UNIVERSITY OF HEALTH SCIENCES, A.P.,
VIJAYAWADA-08

ADMISSIONS INTO MBBS AND BDS COURSES FOR THE ACADEMIC YEAR 2024-25 UNDER

1) Competent Authority (SELF-FINANCING) seats and Competent Authority (NRI Category) seats in new Government Medical Colleges;
2) MANAGEMENT QUOTA [Category-B1, B2 and Category-C(NRI)] seats in Private Un-aided Non-Minority and Minority Medical Colleges and Dental Colleges affiliated to Dr. NTRUHS; and
3) NRI Category seats in Sri Padmavathi Medical College for Women (Under SVIMS), Tirupati.

Online Application forms along with uploading scanned original certificates are invited from the eligible candidates who secured the cut off marks and more in NEET UG 2024 for admission into MBBS and BDS Courses under various categories as stated above for the academic year 2024-25.

SCHEDULE

Schedule of availability of online Application form	From 10.00 PM on 14.08.2024 to 06.00 PM on 16.08.2024 & From 09.00 PM on 18.08.2024 to 09.00 PM on 21.08.2024
With late fee	After 09.00 PM on 21.08.2024 upto 06.00 PM on 23.08.2024
For application, Prospectus and complete details visit University Website	https://drntr.uhsap.in

NO. OF COLLEGES AND SEATS AVAILABLE

Course	College Status	No. of Colleges	Competent Authority	
			Self-Financing (B2)	NRI Category
MBBS	Government	05	225	95
	SVIMS, Tirupati	01	-	23

Course	College Status	No. of Colleges	Category of Seat				
			B	B1	B2	C (NRI)	
MBBS	Private Non- Minority	16	-	149	842	434	472
	Private Minority	02	87	-	-	38	
BDS	Private Non- Minority	14	-	64	390	196	211
	Private Minority	01	35	-	-	15	

NOTE: 1) Category- B1 seats are open to the candidates from all over the Country and filled first by order of merit from the merit list notified.
2) Category-B2 seats shall be allotted to local candidates from Andhra Pradesh State only i.e. by order of merit from the merit list notified.

Vijayawada
Date:14.08.2024

Sd/- (Dr. VEMIREDDY RADHIKA REDDY)
REGISTRAR

(Endorsement No.845/MBBS/BDS/EA1/2024-MQ)

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

ఇ-వేలం ప్రకటన నం. BZA-07-2024-25
తేది : 12/08/2024

PUB/0810

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ వారు విజయవాడ డివిజన్‌లో ఇతర NFR & పార్కింగ్ కాంట్రాక్టులు ప్రదానం చేయడానికి IREPS 'ఇ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్: www.ireps.gov.in ద్వారా ఇ-వేలం కొరకు పద్దెనిమిది సంవత్సరాల వయస్సు పైబడిన భారత జాతీయులు మరియు కంపెనీలు / సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఇ-వేలం షెడ్యూలు దిగువ వివరించబడింది.

కాంట్రాక్టు రకం	వేలంలో ఆఫర్ చేయు లాట్ల సంఖ్య	వేలం షెడ్యూల్ తేది మరియు ప్రారంభ సమయం
ఇతర NFR	1. విజయవాడ & రాజమండ్రి సర్క్యులేటింగ్ ఏరియా వద్ద ఎలక్ట్రిక్ వెహికల్ (EV) చార్జింగ్ స్టేషన్ స్థాపన కొరకు కాంట్రాక్ట్.	19/08/2024 11.00 గం.
	2. OGL స్టేషన్ల వద్ద హెల్త్ చెక్ కియోస్క్ నెలకొల్పుట, ఆపరేట్ చేయుట మరియు నిర్వహణ (01 స్టేషన్).	
	3. CLX స్టేషన్ వద్ద ATM స్థాపన మరియు ఆపరేషన్.	19/08/2024 12.00 గం.
పార్కింగ్	పార్కింగ్ లాట్: చీరాల- Gen 4 వీలర్, తెనాలి-Gen 4 వీలర్, వేటపాలెం-Gen 2 వీలర్, నిడుబ్రోలు-Gen 2 వీలర్, వేదాయపాలెం-Gen 2 వీలర్ & Gen 4 వీలర్	19/08/2024 15.00 గం.

పైన తెలిపిన ఇ-వేలం తేదీలలోని టైమ్ స్లాట్లు IREPS అప్లికేషన్ (www.ireps.gov.in) లోని ఇ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి. దీనిని గమనించి తదనుగుణంగా వేలంలో పాల్గొనగలరు.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

ఇ-వేలం లీజింగ్ ద్వారా కమర్షియల్ ఎర్నింగ్ మరియు నాన్-ఫేర్ రెవెన్యూ కాంట్రాక్టుల ప్రదానం కొరకు గుంటూరు డివిజన్ యొక్క సమగ్ర నెలవారీ కేటలాగ్

PUB/0811

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు వారు IREPS వెబ్‌పోర్టల్‌లో ఇ-వేలం లీజింగ్ విధానం ద్వారా ఇ-బిడ్లు కోరుచున్నారు. కేటలాగ్‌ల వివరాలు దిగువ విధంగా ప్రచురించబడినవి:

SLRs పార్సిల్ లీజింగ్

క్ర. సం.	కాంట్రాక్టు రకం	రైలు నంబర్	కాంట్రాక్టు కాలం	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	SLRs లీజింగ్	17251 Front (F1) SLR Coach (సింగిల్ కంపార్ట్‌మెంట్)	2 సంవత్సరములు	02.09.2024 12.30 గం.
2		17646-F2 Front (F2) SLR (సింగిల్ కంపార్ట్‌మెంట్)		
3		17201 Front (F2) SLR Coach (సింగిల్ కంపార్ట్‌మెంట్)		
4		17243 Front (F1) SLR Coach (సింగిల్ కంపార్ట్‌మెంట్)		
5		17261 Front (F2) SLR Coach (సింగిల్ కంపార్ట్‌మెంట్)		
6		12705 Front SLR Coach (సింగిల్ కంపార్ట్‌మెంట్)		
7		17239 Front (F2) SLR Coach (సింగిల్ కంపార్ట్‌మెంట్)		
8		17626 Front (F2) SLR Coach (సింగిల్ కంపార్ట్‌మెంట్)		
9		12747 Front (F2) SLR Coach (సింగిల్ కంపార్ట్‌మెంట్)		

ఇ-టెండర్లలో పాల్గొనుటకు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందుట మరియు IREPS లో ఇ-ఆక్షన్ లీజింగ్‌లో తమకు తాము నమోదు చేసుకొనుట టెండరుదారులదే బాధ్యత. రిజిస్ట్రేషన్ కొరకు మరియు IREPS పోర్టల్ ద్వారా ఇ-వేలం లీజింగ్‌లో పాల్గొనుటకు ముందస్తు అవశ్యకతలు www.ireps.gov.in పోర్టల్‌లోని మాన్యువల్ మరియు మార్గదర్శకాల క్రింద లభిస్తాయి. టెండరుదారులు కోరబడినప్పుడు దిగువ సంతకందారు కార్యాలయానికి అవసరమైన డాక్యుమెంట్లు దాఖలు చేయవలెను. టెండరుకు సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లు అప్‌లోడింగ్ చేయు సమయంలో లేదా చెల్లింపులు చేయు సమయంలో IREPS పోర్టల్‌లో తలెత్తే ఏదేని అంతరాయానికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండరు ఫారంలో నిర్దేశించబడిన అన్ని నిబంధనలు నెరవేర్చకుండా అందినట్టి టెండర్లు వెంటనే తిరస్కరించబడతాయి. పై టెండరు యొక్క పూర్తి వివరాలు ఇ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్ www.ireps.gov.in పోర్టల్‌లో లభిస్తాయి.

A1042 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

भारत सरकार - अंतरिक्ष विभाग / GOVERNMENT OF INDIA - DEPARTMENT OF SPACE
निर्माण एवं अनुरक्षण समूह, एसडीएससी-शार / CONSTRUCTION AND MAINTENANCE GROUP, SDSC-SHAR
श्रीहरिकोटा / SRIHARIKOTA - 524124

संक्षिप्त ई–निविदा सूचना / Brief E-TENDER NOTICE

ई–निविदा सूचना सं. / e- Tender Notice No: SHAR/CMD/E/F 2487206/2024-25 तिथि/ Date. 12.08.2024

भारत के राष्ट्रपति की ओर से "132/33/11 कि.वा. मुख्य अभिग्राही केंद्र, एसडीएससी शार हेतु विद्युत कार्य - पैकेज-I (132 कि.वा. स्विच यार्ड का निर्माण) (विद्युतीय कार्य)" (अनुमानित लागत: ₹ 1,530.82 लाख) के लिए ई–निविदा के माध्यम से मद दर निविदाएं आमंत्रित की जाती हैं। निविदा दस्तावेज 07-09-2024 को 14:30 बजे तक डाउनलोड किए जा सकते हैं। विस्तृत सूचना हेतु इच्छुक निविदाकार हमारी वेबसाइट www.isro.gov.in या www.tenderwizard.com/ISRO पर जा सकते हैं।

On behalf of President of India, Item Rate tenders are invited through e-tendering for "Electrical works for New 132/33/11 kV Main Receiving Station, SDSC SHAR - Package-I (Realization of 132 kV Switch yard)." (Estimated cost: ₹ 1,530.82 Lakhs). Tender documents can be downloaded up to 07-09-2024, 14:30 hrs. Interested tenderers may visit www.isro.gov.in or www.tenderwizard.com/ISRO for details.

हस्ताक्षरित- समूह प्रधान, सीएमजी / एसडीएससी शार / Sd/- GROUP HEAD, CMG / SDSC SHAR

కౌన్సెలింగ్

పేగులు చొచ్చుకొస్తే... హెర్నియా!

డాక్టర్ నాకు కొన్ని నెలల నుంచి పొత్తికడుపులో అసౌకర్యంగా ఉంటోంది. ఒకవైపు గుచ్చుతున్న బాధ, ఈ బాధ దగ్గినప్పుడు పెరుగుతోంది. వైద్యులు 'ఇంగ్వైనల్ హెర్నియా' అంటున్నారు. దీన్ని సరిదిద్దుకోవడానికి సర్జరీ తప్ప వేరే మార్గం లేదా?

- ఓ సోదరుడు, హైదరాబాద్.

పొత్తికడుపులోని పేగులు పొట్ట దగ్గరున్న కణజాలాన్ని నెట్టుకుంటూ చర్మం అడుగున ఓ మూటలాగా బయటకు చొచ్చుకొని కనిపిస్తాయి. ఈ రకం ఇంగ్వైనల్ హెర్నియా పొత్తికడుపు, గజ్జల దగ్గర స్పష్టంగా కనిపిస్తుంది. నిలబడినప్పుడు, దగ్గినప్పుడు కనిపిస్తూ పడుకున్నప్పుడు లేదా చేత్తో నెట్టుకున్నప్పుడు మామూలుగా అయిపోతూ ఉంటుంది. మొదట్లో నొప్పి లేకపోయినా చర్మం అడుగున పడిన రంధ్రం పరిమాణం పెరుగుతూపోయే కొద్దీ లక్షణాలు కూడా తీవ్రమవుతుంటాయి.

లక్షణాలు

ఎవరిలోనైనా హెర్నియా లక్షణాలు ఒకేలా ఉంటాయి. అవేంటంటే..

- దగ్గినప్పుడు, వంగినప్పుడు, వ్యాయామం చేస్తున్నప్పుడు నొప్పి ఎక్కువవుతుంది.
- నొప్పి సూదిదో గుచ్చినట్టు ఉంటుంది.
- గజ్జల్లో బరువుగా ఉంటుంది.
- పురుషుల్లో బీజాల వాపు కనిపిస్తుంది.

ఎందుకొస్తుంది?

హెర్నియాకు ఎన్నో కారణాలున్నాయి. పుట్టుకతోనే మన పొత్తికడుపులో 'ఇంగ్వైనల్ కెనాల్' అనే సహజసిద్ధమైన ఓపెనింగ్ ఉంటుంది. ఏడవ నెల గర్భంలో మగపిల్లల్లోనైతే ఈ కెనాల్‌లో బీజాలు చోటు చేసుకుని ఉండి ప్రసవానికి ముందు కిందకి జారతాయి. ఆడపిల్లల్లోనైతే ఈ కెనాల్‌లో మూత్రాశయ లిగ్మెంట్లు ఉండి ప్రసవానికి కొద్ది రోజుల ముందు కిందకి జారతాయి. ఈ రకమైన శారీరక లక్షణం కారణంగా స్వతస్సిద్ధంగానే స్త్రీపురుషుల పొత్తికడుపుల్లో ఖాళీ ప్రదేశం ఉంటుంది. ఈ కెనాల్స్ ఉన్న చోట కణజాలం కూడా కాస్త బలహీనంగా ఉంటుంది. దీనికితోడు పెరిగే వయసు, సర్జరీలు, వ్యాధుల కారణంగా పొత్తికడుపు మీద ఒత్తిడి పెరిగితే ఈ కెనాల్‌లోకి పేగులు చొచ్చుకునివచ్చి 'హెర్నియా' సమస్య తలెత్తుతుంది. ఈ సమస్యకు కారణాలు వ్యాధులు, వయసు, శరీర తత్వాలనుబట్టి మారుతూ ఉంటాయి.

నిర్లక్ష్యం చేస్తే?

చర్మపు తిత్తిలోకి పేగులు దిగిపోయి పొత్తికడుపు లేదా గజ్జల్లో హెర్నియా కనిపిస్తే వీలైనంత తొందరగా వైద్యుల్ని సంప్రతించి



హెర్నియా రాకుండా జాగ్రత్తలు

హెర్నియా రాకుండా ఉండాలంటే పొత్తికడుపు మీద ఒత్తిడి పడే పనులకు దూరంగా ఉండాలి. అలాగే సర్జరీల కోసం అనుభవజ్ఞులైన వైద్యులను ఎంచుకోవాలి. హెర్నియా రాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు మరికొన్ని... సాధారణ ప్రసవం, సిజేరియన్ సర్జరీ తర్వాత త ప్పనిసరిగా పొట్ట కండరాలు బలపడే వ్యాయామాలు చేయాలి.

- మలబద్ధకం లేకుండా చూసుకోవాలి.
- మధుమేహం అదుపులో ఉంచుకోవాలి.
- దగ్గు తెప్పించే ధూమపానం మానేయాలి.
- పురుషులు ప్రొస్టేట్ గ్రంథి సమస్యలను సరిదిద్దుకోవాలి.
- బరువులెత్తేటప్పుడు క్రమపద్ధతి పాటించాలి.
- ఎత్తుకు తగిన బరువు మెయింటెయిన్ చేయాలి.
- అధిక బరువు తగ్గించుకోవాలి.
- దగ్గుకి కారణమయ్యే రుగ్మతల్ని అదుపు చేయాలి.

చికిత్స మొదలుపెట్టాలి. లేదంటే పొట్టలో చర్మం అడుగున ఏర్పడిన రంధ్రం పెద్దదైపోతూ సమస్య మరింత జటిలమవుతుంది. కొన్ని సందర్భాల్లో ఈ తిత్తిలోకి చేరుకున్న పేగులకు రక్త ప్రసరణ అందక కుళ్లిపోవచ్చు కూడా! ఇలాంటప్పుడు ఆ పేగులు సెప్టిక్ అవుతాయి. ఇన్‌ఫెక్షన్ పెరిగి ప్రాణాలకే ప్రమాదం సంభవించవచ్చు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేసే కొంతమందిలోనైతే పేగుల పనితీరు తలకిందులై మలం, ఆహారం కలిసిపోయి అవి వెళ్లే మార్గాలు తారుమారవ్వచ్చు. ఇది ఎంతో ప్రమాదకరమైన పరిస్థితి. ఇలా జరగకుండా ఉండాలంటే హెర్నియా లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించాలి.

- డాక్టర్ శ్రీధర్
జనరల్ సర్జన్, హైదరాబాద్.

'దిక్సూచి' వెబ్ పేజీలో...
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/f2Dxq9D లో చదవండి.



పసికందులకు ఎన్ఐసియు వైద్యం అందించలేని పేదలకు ఆర్థికంగా సహాయపడుతూ, ప్రాథమిక వైద్య అవసరతలను తీరుస్తూ అవసరార్థులను ఆదుకుంటోంది హైదరాబాద్‌కు చెందిన పిల్లల వైద్యురాలు డాక్టర్ నిటాషా బగ్గా. 'ఎక్స్‌ట్రామైల్' ఎన్‌జివోను స్థాపించి నిధులను సేకరించడంతో పాటు, తాజాగా ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒక వినూత్న ప్రయత్నానికి కూడా పూనుకున్నారామె. ఆ వివరాలను 'నవ్య'తో ఇలా పంచుకున్నారు.

స్ఫూర్తి

పసి ప్రాణాలే ప్రధానంగా..

పిల్లల వైద్యురాలినీ, న్యూబోర్న్ స్పెషలిస్ట్‌ను కాబట్టి పసికందులకు మెరుగైన వైద్యం అందించే స్థోమత లేక వాళ్లను పోగొట్టుకునే ఎంతో మంది పేదలను నేను చూస్తూ ఉంటాను. మరీముఖ్యంగా ఎన్ఐసియు ఖరీదైన చికిత్స. పసికందుల ప్రాణాలను నిలపడంలో కీలకంగా మారే ఎన్ఐసియు ఖర్చును భరించే స్థోమత పేదలకు ఉండదు. అలాంటి నిస్సహాయ పరిస్థితిలో ఉన్న పేదలను అప్పటికి ఆదుకోగలిగినా, వేర్వేరు ప్రాంతాల్లో, వేర్వేరు ఆస్పత్రుల్లో అదే దుస్థితిని ఎదుర్కొంటున్న పేదల పరిస్థితేమిటి? అనే ఆలోచన నా మనసును తొలిచేయడం మొదలుపెట్టింది. అలాంటి వారి కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో మూడేళ్ల క్రితం ఎక్స్‌ట్రా మైల్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించాను. ఎంతోమంది వైద్యులు, స్నేహితులు, సహృదయులు ఈ సంస్థకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఉంటారు.

నేను ఢిల్లీలో పుట్టి పెరిగాను. చిన్నప్పటి నుంచీ పేదలకు సహాయపడడం అలవాటు. పెళ్లి తర్వాత 2006లో హైదరాబాద్ వచ్చేశాను. ప్రస్తుతం న్యూబోర్న్ స్పెషలిస్ట్‌గా, రెయిన్‌బో ఆస్పత్రిలో పని చేస్తున్నాను. మా వారు డాక్టర్ భూపేష్ బగ్గా, ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రిలో డాక్టర్‌గా పని చేస్తున్నారు. ఎక్స్‌ట్రామైల్ ద్వారా ఇప్పటివరకూ 197 మంది పసికందులకు సహాయపడ్డాం. వీలైనంత ఎక్కువ మంది పిల్లల ప్రాణాలను కాపాడుతూ, భవిష్యత్తులో ఎన్ఐసియు సేవలను బలపరచాలన్నదే నా లక్ష్యం.

మంత్లీ డొనేషన్ చేసేవాళ్లు కూడా ఉన్నారు. ఈ ఎన్‌జీవోకు అందే డబ్బుతో, అప్పుడే పుట్టిన పిల్లలతో పాటు, నెలలు నిండకుండా పుట్టి ఎన్ఐసియులో ఉంచి చికిత్సను అందించే పరిస్థితిలో ఉండి, ఆ చికిత్సకు తగిన ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉంటాం. ప్రస్తుతం మా ఎన్‌జీవో హైదరాబాద్‌లోని అన్ని ఆస్పత్రులతో పాటు భారతదేశమంతటా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానమై సేవలందిస్తోంది.

ప్రిమెథాన్‌తో నిధులను సేకరిస్తూ...

నిజమైన అవసరార్థులను నిర్ధారించుకోవడం కోసం ప్రతి ఆస్పత్రిలో ఎమ్ఓయులు ఉంటారు. పిల్లల వైద్య పరిస్థితిని డాక్టరు ధృవీకరించిన తర్వాత, ఎమ్ఓయులు మమ్మల్ని నేరుగా సంప్రతించినప్పుడు, పిల్లల చికిత్సకు అవసరమైన నిధులను మేం అందిస్తూ ఉంటాం. అలాగే అవసరంలో ఉన్నవాళ్లు ఎక్స్‌ట్రా మైల్‌ను కూడా నేరుగా సంప్రతించవచ్చు. ఎక్స్‌ట్రామైల్‌తో పాటు మేం ప్రతి ఏడాదీ 'ప్రిమెథాన్' (ప్రిమెచ్యూర్ బేబీ రన్)ను కూడా చేపడుతూ ఉంటాం. ఈ రన్



ద్వారా కూడా నిధులను సేకరిస్తూ ఉంటాం. ప్రతి ఏటా వరల్డ్ న్యూబోర్న్ వీక్ నాడు రన్‌ను చేపడుతూ ఉంటాం. ఈ ఏడాది నవంబరు 17న మూడోసారి ఈ రన్‌ను చేపట్టబోతున్నాం. ఆ రోజున పోగయిన నిధులను సంవత్సరం మొత్తం వినియోగించుకుంటాం! అలాగే ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యవసర చికిత్సకు ఉపయోగించే పరికరాలు, వెంటిలేటర్ సర్క్యూట్స్, డిస్పోజబుల్ ఐటమ్స్, మందులను కొనుగోలు చేసుకోలేని వారికి కూడా వాటిని అందిస్తూ ఉంటాం. పసికందుల రోజువారీ అవసరాలకు ఉపయోగపడే వస్తువలన్నిటినీ సమకూర్చి పెడతాం!

నర్సులుగా తీర్చిదిద్దుతూ..

12వ తరగతి పూర్తి చేసిన అనాథ ఆడపిల్లలకు నర్సింగ్ శిక్షణ ఇచ్చి, వేర్వేరు ఆస్పత్రుల్లోని ఎన్ఐసియుల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ ఉంటాం. ఎక్స్‌ట్రా మైల్ చేపట్టిన మరొక ప్రాజెక్టు ఇది. ఈ ప్రాజెక్టు కోసం ఇన్ఫోసిస్ మాకు నిధులను అందిస్తోంది. ఇప్పటికి రెండేళ్లుగా నర్సింగ్ ట్రైనింగ్ అందిస్తున్నాం. ఇప్పటి వరకూ 20 మంది ఆడపిల్లలు నర్సులుగా ఆస్పత్రుల్లో సేవలందిస్తున్నారు. శిక్షణలో భాగంగా ఆడపిల్లలకు ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటు స్టైఫండ్‌ను కూడా అందిస్తున్నాం. అర్హత పొందిన నర్సులు నేను పనిచేస్తున్న రెయిన్‌బో ఆస్పత్రిలో ఉద్యోగాలు చేసుకోవచ్చు.

ఆగష్టు 15న ఉచిత భోజనం

పేద పిల్లలను ఆదుకోవడం కోసం ఎక్స్‌ట్రామైల్‌తో జతకట్టిన హైదరాబాద్‌లోని అకాన్ రెస్టారెంట్ ఒక వినూత్నమైన ఫండ్ రైజింగ్ కార్యక్రమానికి పూనుకుంది. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నాలుగు గంటల వరకూ విచ్చేసే వారికి ఉచిత భోజనాన్ని అందించబోతోంది. భోంచేసిన వాళ్లు తోచినంత డబ్బును డొనేట్ చేయవచ్చు. అలా సేకరించిన మొత్తాన్నీ అకాన్, ఎక్స్‌ట్రామైల్‌కు అందిస్తుంది.

• గోగుమళ్ల కవిత

పట్టుదలతో ఏదైనా సాధించొచ్చు. మహిళలకు సహనమే అసలైన పేటెంట్ అంటోంది భవాని జల్లెపల్లి. గృహిణిగా.. అమ్మగా.. మల్టీనేషనల్ కంపెనీలో సీనియర్ మేనేజర్‌గా మల్టీటాస్క్ వర్క్ చేస్తున్న భవానీ.. సామాజిక సేవ చేస్తారు. ఇటీవలే జరిగిన మిసెస్ ఇండియా 2024లో నాలుగో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆమెను 'నవ్య' పలకరించింది.

మహిళలకు... అదే అసలైన స్వాతంత్ర్యం

"ఢిల్లీలో ఆగస్టు ఎనిమిదో తేదీ నుంచి పదో తేదీ వరకు మిసెస్ ఇండియా క్వీన్ ఆఫ్ సబ్‌స్టాన్స్ పోటీల్లో పాల్గొన్నా. మిసెస్ హ్యూమానిటీగా నాలుగోస్థానం అందుకున్నా. ఈ అవార్డు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. నన్ను నేను చూసుకున్న ఆ సందర్భం ఎంతో ప్రత్యేకమైనది.

ఊహించని విజయమిది...



మా కొడుకు అభినవ్ గతేడాది బి.టెక్ చదవటానికి కర్ణాటక వెళ్లాడు. కాస్త ఖాళీగా ఉన్నా. ఏదైనా చేయాలనుకున్న సమయంలో.. మిసెస్ అమెరికా అయిన స్వాతిని హైదరాబాద్‌లో కలిశా. 'మిసెస్ ఇండియా'లో పాల్గొనమని ఆమె సలహా ఇచ్చారు. వెంటనే దరఖాస్తు చేశా. పోటీలకు కేవలం రెండు నెలల స్వల్ప వ్యవధి మాత్రమే ఉంది. ముందడుగేశా. ఈ పోటీలో మూడు వందల యాభై మంది పాల్గొన్నారు. మూడు రౌండ్ల వడపోతలో చివరికి ముప్ఫయి మంది మిగిలారు. వారిలో నేనొక్కదాన్ని. ఫైనల్ కోసం శిక్షణ తీసుకున్నా. కరెంట్‌అఫైర్స్ కోసం పత్రికలు చదవటం ఆరంభించా. వ్యక్తిత్వ వికాస పుస్తకాలూ తిరగేశా. ఎలా మాట్లాడాలి? అనేందుకు యూట్యూబ్‌లో ఇంటర్వ్యూలు చూశా. ఎలా నడవాలో శిక్షణ తీసుకున్నా. వ్యక్తిగత ప్రతిభ విభాగం కోసం.. చిన్నప్పుడు నేర్చుకున్న కూచిపూడి నృత్యంలో మళ్లీ శిక్షణ తీసుకున్నా. ఈ పోటీలో నెగ్గాలని తపించా. ఫైనల్ వేదికపై కాన్సర్‌తో పోరాడిన అమ్మను.. కరోనాతో కన్నబిడ్డను పోగొట్టుకున్న తల్లిని చూశా. తోటి పోటీదారుల కథలు విని చలించిపోయా. ఎంతో నేర్చుకున్నా. అందం, తెలివే కాదు.. సమయస్ఫూర్తినీ పరీక్షించారు. నా సామాజిక సేవనూ గుర్తించారు. పాల్గొనగలమా? అనే స్థాయి నుంచి నాలుగో స్థానం దక్కించుకోవటం అసలైన విజయంగా భావిస్తాను. ఈ పోటీలతో ఆత్మవిశ్వాసం రెట్టింపయ్యింది. నేనెప్పుడూ ఊహించని విజయమిది.

ఇదీ నా నేపథ్యం...

అమ్మ పేరు కోమల.. గృహిణి. నాన్న పేరు గౌరీ శంకర్. ఫుడ్ కార్పొరేషన్‌లో అధికారిగా పని చేశారు. కాకినాడ, పాలకొల్లు, విజయవాడ, శ్రీకాకుళం.. లాంటి పలు ప్రాంతాలకు బదిలీ కావటంతో ఆ ప్రాంతాల్లోనే చదువుకున్నా. 'బాగా చదువుకోవాలి. చేతనైనంత సాయం చేయాలి' అనేది మా నాన్నగారి నినాదం. నేను డాక్టర్ అవుదామనుకున్నా. ర్యాంక్ రాకపోవటం వల్ల కుదరలేదు. ఎమ్‌సీఏ చదివాక సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం సంపాదించా. అప్పుడే మా వారు పరిచయం అయ్యారు. పేరు అశోక్ కుమార్. మాది లవ్ మ్యారేజ్. ఇద్దరిదీ సాఫ్ట్‌వేర్ రంగమే. ఐదేళ్లు ముంబైలో పని చేశాం. పదిహేనేళ్ల నుంచి హైదరాబాద్‌లోనే ఉంటున్నాం.

అలా సామాజిక సేవలో...

వాస్తవానికి చిన్నప్పటి నుంచే నాలో సేవాగుణం ఉంది. మా సంస్థ చేసే సీఎస్ఆర్ యాక్టివిటీస్‌లో చురుగ్గా పాల్గొనేదాన్ని. వృద్ధాశ్రమాలకు వెళ్లి వాళ్ల కనీస అవసరాలను తీర్చేవాళ్లం. గత ఐదేళ్ల నుంచీ మేం పిల్లలపై దృష్టి సారించాం. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో.. నలభైకి పైగా సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. వారాంతాల్లో పిల్లలకు లైఫ్‌సైన్స్ బోధిస్తుంటా. వెళ్లిన ప్రతి పాఠశాలలో పిల్లలకు అవసరమైన కిట్లు పంపిణీ చేశాం. ఆరోతరగతి నుంచి పదో తరగతి వరకు చదివే పిల్లలతోనే మా ఇంటరాక్షన్ ఉంటుంది. ఎందుకంటే ఆలోచించే వయసులోనే సరైన ప్రణాళిక ఇవ్వాలనేదే మా ఆలోచన. ఒకరోజు స్కూల్‌కి వెళ్లినప్పుడు ఒకబ్బాయి మైక్రో ఆర్ట్ అద్భుతంగా చేశాడు. అది చూసి 'ఆ ఆర్ట్ ప్రత్యేకత చెప్పాను. దీనికో వేదిక ఉంది. తదుపరి కార్యాచరణ ఎలా ఉండాలి?' అనే విషయం చెప్పాను. పదో తరగతి పూర్తయ్యాక.. ఫోన్ చేయమని నంబర్ కూడా ఇచ్చా. అన్నట్టు ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలను మాదాపూర్‌లోని మా ఆఫీసుకు ఆహ్వానిస్తాం. ఎందుకంటే వాళ్లకు కార్పొరేట్ ప్రపంచం తెలియాలని! మా సంస్థను చూశాక.. పిల్లలంతా ఎన్నో ప్రశ్నలడుగుతారు. 'ఇక్కడ ఉద్యోగం చేయాలంటే ఏం చేయాలి?' అని సూటిగా ప్రశ్నిస్తారు. మేం చక్కగా వివరిస్తాం. ప్రభుత్వ పాఠశాలనుంచి వచ్చి.. మా సంస్థలో పని చేసే ఉద్యోగులతో ఆ పిల్లలకు మోటివేషన్ క్లాసులు ఇప్పిస్తాం.

ఇరవై ఏళ్ల నుంచి సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేస్తున్నా. ఫుడ్, ట్రావెల్ బ్లాగ్ రాయటం హాబీ. పెయింటింగ్స్ చేస్తా. నా అచీవ్‌మెంట్స్‌ను మా అబ్బాయి అభినవ్ ప్రశంసించటం గొప్పగా భావిస్తా. మా నాన్నగారు విచిత్రంగా రిటైర్ అయ్యాక.. ఫిట్‌నెస్ సంపాదించారు. డెబ్బయ్ రెండేళ్ల వయసులో విదేశాల్లో సైతం.. రన్నింగ్‌లో వరల్డ్ ఛాంపియన్‌గా బంగారు పతకాలు కొడుతున్నారు. ఇకపోతే మా మామయ్యగారు టేబుల్ టెన్నిస్ పోటీల్లో దేశస్థాయిలోనూ పతకాలు గెలిచారు. ఆయన వయసు డెబ్బయ్ ఎనిమిదేళ్లు. ఇలా మా ఇంట్లోనే ఇద్దరు రియల్ హీరోలు ఉన్నారు.




ఆక్షణంలో ఆ పసి హృదయాల్లోని ఆశ్చర్యం, ఆనందాన్ని వర్ణించలేం!

ఇంటినుంచే నాయకత్వ లక్షణాలు...

ఎన్ని కష్టాలున్నా.. మహిళలు సవాళ్లను స్వీకరిస్తారు. ఒత్తిడిని అధిగమించే శక్తీ ఎక్కువే. ఇక్కడ మేనేజ్‌మెంట్ విభాగంలో లీడర్‌గా ప్రూవ్ చేసుకోవటం పెద్ద టాస్క్. వాస్తవం ఏంటంటే.. మహిళలకు నాయకత్వ లక్షణాలు ఇంటినుంచే అలవడతాయి. చిన్నప్పుడు అమ్మానాన్నలు సపోర్టుగా ఉన్నారు. పెళ్లయ్యాక.. మా ఆయన సహకారం మరువలేనిది. ఆయనే నా బలం. నా పనిని గుర్తించి.. నన్ను ముందుకు నడిపించి.. చప్పట్లు కొట్టి మెచ్చుకునే తత్వం తనది. మా సంస్థ ప్రాజెక్టు పని కోసం బెల్జియంకు ఆహ్వానిస్తే.. 'ఆల్ ది బెస్ట్' చెప్పారు మా వారు. ఏడాది పాటు ఆ దేశంలో పని చేయటం వల్ల నాలో కాన్ఫిడెంట్ పెరిగింది. ఐఐఎమ్‌లోనూ ఏంబీఏ చదివించారు. కుటుంబ సహకారం లేనిదే నేను లేను. ఇకపోతే మా మామయ్యగారి పేరు గిరిధర రావు. 'భావన ఎడ్యుకేషనల్ ట్రస్ట్' నెలకొల్పారు. ఇంటర్‌లో అరవై శాతం సాధించిన పేద విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ కోసం లేదా పైచదువుల కోసం ఆర్థిక సహకారం అందిస్తారు. నేను కూడా ఆ ట్రస్ట్‌ను చూసుకుంటా. నేను చెప్పేదొక్కటే.. ప్రతి మహిళకు ఆర్థిక స్వేచ్ఛ ఉండాల్సిందే. అదే అసలు సిసలైన స్వాతంత్ర్యం. అది తెచ్చే భద్రత, ఆత్మవిశ్వాసం.. ఏదీ ఇవ్వదు. గృహిణి అయినా సరే.. తనకున్న వనరుల్లో సంపాదించాలి. అప్పుడే ఆత్మగౌరవం పెరుగుతుంది. ఇతరులు చూసే దృక్కోణం మారుతుంది. ఈ విషయాలను ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లినప్పుడు ముఖ్యంగా ఆడపిల్లలకు చెబుతాను. కొత్తగా మా సంస్థలో చేరే ఫ్రెషర్స్‌కు కాస్త ఖర్చులు తగ్గించి.. కనీసం పదిశాతం మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ చేయమని చెబుతా. కొత్తతరాన్ని ఎడ్యుకేట్ చేయటం నాకెంతో ఇష్టం. ఇదో సామాజిక బాధ్యతగా భావిస్తాను."

• రాళ్లపల్లి రాజావలి



సూత్రధారి దర్జాగా..



అగ్రిగోల్డ్ భూముల కేసులో ముగ్గురు అధికారుల పాత్రే కీలకం

జోగి రమేశ్ భూ అక్రమాల కేసులో మరో మలుపు

- వీఆర్‌వో పడమట శ్రీనివాసరావు పాత్ర కీలకం
- తొలుత భూములపై సానుకూల ఎండార్స్‌మెంట్
- దాని ఆధారంగానే రిజిస్ట్రేషన్
- కొంతకాలానికి అవే భూములపై కేసు పెట్టాలని తహసీల్దార్‌కు వీఆర్‌వో లేఖ
- ముందుగా కేసు పెట్టిందీ రెవెన్యూ అధికారులే
- వైసీపీ హయాంలో నీరుగారిన కేసు
- ఎండార్స్‌మెంట్‌ను మాయం చేసిన వీఆర్‌వో

అగ్రిగోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ కేసు కొత్త మలుపు తిరుగుతోంది. సీఐడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కోసం మాజీ మంత్రి జోగి రమేశ్ అధికారులను మచ్చిక చేసుకుని తనవైపు తిప్పుకున్నట్టు స్పష్టమవుతోంది. ఆ అధికారుల్లో ఒకరు సబ్‌రిజిస్ట్రార్, మరొకరు సర్వేయర్, ఇంకొకరు వీఆర్‌వో. ఈ ముగ్గురిలో మూల సూత్రధారి వీఆర్‌వో అని తెలుస్తోంది. ఈ భూములపై సర్వేశాఖకు సానుకూలంగా ఎండార్స్‌మెంట్ ఇచ్చిందీ ఆయనే అనీ, ఆ తరువాత కొంతకాలానికి వీటిపై కేసు పెట్టాలని తహసీల్దార్‌కు లేఖ రాసిందీ ఆయనే అనీ స్పష్టమవుతోంది. ఇలా ద్విపాత్రాభినయం చేసిన అధికారే అక్రమాల్లో కీలకం. అయితే తన పాత్ర ఏమీ లేనట్టు ఆయన దర్జాగా తిరుగుతున్నారు. - (ఆంధ్రజ్యోతి, విజయవాడ)

• కేసు పెట్టాలని తహసీల్దార్‌కు లేఖ

అగ్రిగోల్డ్ భూములపై చర్చ నడుస్తున్న తరుణంలో ఇది తన మెడకు చుట్టుకుంటుందేమోనని వీఆర్‌వో శ్రీనివాసరావు మరో దారి ఎతికారు. నిజాయితీపరుడిగా నటించారు. ఈ భూములపై ఆయన తహసీల్దార్ జాహ్నవికి ఒక లేఖ రాశారు. రిజిస్ట్రేషన్ జరిగిన భూములు వివాదంలో ఉన్నాయని, తక్షణం పోలీసు కేసు పెట్టాలని ఆ లేఖలో పేర్కొన్నారు. దీంతో తహసీల్దార్ జాహ్నవి ఆదేశాల మేరకు కేసు నమోదైంది. వైసీపీ అధికారంలో ఉండటం, మాజీ మంత్రి జోగి రమేశ్‌కు చెందిన వ్యవహారం కావడంతో కేసుపై ఎవరూ శ్రద్ధ పెట్టలేదు. కొంతకాలానికి బాధితులు కేసు పెట్టారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసు పురోగతి అందికుంది. స్థానిక పోలీసుల విచారణతో పాటు, ఏసీబీ, సీఐడీల విచారణ కూడా మొదలైంది.

• సానుకూల ఎండార్స్‌మెంట్ ఇచ్చి..



అగ్రిగోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌లో వీఆర్‌వో పాత్ర ప్రధానమని తెలుస్తోంది. ఈ భూములపై తొలుత సర్వేశాఖకు వీఆర్‌వో సానుకూలంగా ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. ఆ లేఖ సర్వే శాఖకు చేరింది. ఆ ఎండార్స్‌మెంట్ ఆధారంగా అగ్రిగోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు తొలిమెట్టు పడింది. ఈ ఎండార్స్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకుని డిప్యూటీ తహసీల్దార్ సంతకం చేశారు. వాస్తవంగా అంతర్గతంగా జరిగిన అక్రమ వ్యవహారం డిప్యూటీ తహశీల్దార్‌కు కూడా తెలియదని సమాచారం. కొంతకాలానికి అగ్రిగోల్డ్ భూముల సమస్య ముందుకు రావడం, అది సంచలనం కావడం లాంటి పరిణామాలతో వీఆర్‌వో ఇచ్చిన ఎండార్స్‌మెంట్ కాపీ విజయవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో కనిపించకుండా చేసినట్టు తెలిసింది. ఈ ఎండార్స్‌మెంట్ కాపీ ఏసీబీ అధికారుల దగ్గర ఉన్నట్టు తాజాగా చర్చ నడుస్తోంది.

వీఆర్‌వో, సర్వేయర్, సబ్ రిజిస్ట్రార్‌లే ప్రధాన పాత్రధారులు

ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో మండల సర్వేయర్ రమేష్, వీఆర్‌వో పడమట శ్రీనివాసరావు, సబ్‌రిజిస్ట్రార్ నాగేశ్వరరావులను జోగి రమేశ్ తనకు అనుకూలంగా మార్చుకున్నట్టు తెలుస్తోంది. ఈ కేసులో జోగి రమేశ్ కుమారుడిని అరెస్టు చేశాక కూడా వీఆర్‌వో పడమట శ్రీనివాసరావు మాత్రం దర్జాగా తిరుగుతున్నారు. ఏమీ సంబంధంలేని రెవెన్యూ తహసీల్దార్ జాహ్నవిని ఈ కేసులో అన్యాయంగా ఇరికించేశారు. ఏసీబీ వాళ్లకు వీఆర్‌వో పడమట శ్రీనివాసరావుపై ఎప్పుడో అనుమానం కలిగింది. సర్వేశాఖకు ఆయన ఇచ్చిన ఎండార్స్‌మెంట్ కాపీని కూడా ఏసీబీ వాళ్ల స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది. దీనిపై పలుమార్లు ఏసీబీ అధికారులు వీఆర్‌వోను ప్రశ్నిస్తే తనకేమీ తెలియదని, తానే కేసు పెట్టమని లేఖ ఇచ్చానని వాదించటంతో ఏసీబీ అధికారులు అవాక్కయ్యారు. వీఆర్‌వో తరువాత రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సర్వేశాఖ కీలకపాత్ర పోషించింది. మండల సర్వేయర్ రమేశ్ రెవెన్యూ కీని ఉపయోగించినట్టుగా తెలుస్తోంది. ఎఫ్‌లైన్ పిటిషన్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు సమాచారం. ఈ వ్యవహారంలో సర్వేయర్‌ను అరెస్టు చేశారు. ఎఫ్‌లైన్ పిటిషన్ ద్వారా సబ్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారన్నది అర్థమైంది. దీంతో ఆయన పరారీలో ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో జోగి రమేశ్‌కు అనుకూలంగా వ్యవహరించిన కీలక సూత్రధారి వీఆర్‌వో శ్రీనివాసరావు మాత్రం దర్జాగా తిరుగుతున్నారు.

సొంత కులస్తులనే దోచేశాడు!

గుణం లేని వాడే కులం గురించి మాట్లాడతాడు

- ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల వద్ద అక్రమ వసూళ్లు
- నియోజకవర్గం మొత్తానికి ఆయన బాగోతం తెలుసు
- జోగి రమేశ్‌పై మైలవరం ఎమ్మెల్యే వసంత ఫైర్

8లో..



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం రంగు రంగులవిద్యుత్ కాంతులతో ధగధగ లాడుతోంది. నగరంలోని అన్ని కార్యాలయాలూ జాతీయ పతాకంలోని రంగులతో సర్వాంగసుందరంగా ముస్తాబయ్యాయి. నగరంలో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతను చాటుతూ 3,303 అడుగుల 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ అందర్నీ ఆలోచింపజేసింది.



నా సంతకాలు ఫోర్జరీ

2014లో తప్పుడు డాక్యుమెంట్లతో మళ్లీ అమ్మినట్లు చూపారు

- పోలవరపు మురళీ మోహన్ ఆరోపణ
- అగ్రి దందాలో కొత్త మలుపు

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) అగ్రిగోల్డ్ భూముల కబ్జా వ్యవహారం మరో మలుపు తిరిగింది. జోగి కుటుంబ సభ్యులు తొలుత సర్వే నంబరు 88లో కొనుగోలు చేసిన భూమి పూర్వ యజమాని మురళీమోహన్ బుధవారం తెరపైకి వచ్చారు. తాను భూమిని విక్రయించకున్నా ఫోర్జరీ పత్రాలతో తాను అమ్మినట్టు చూపుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. మురళీమోహన్ కథనం ప్రకారం.. అంబాపురంలో అగ్రిగోల్డ్ భూముల చెంతనే ఆర్ఎస్ నంబరు 88లో మొత్తం 7.47 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇందులో కనుమూరి వెంకట రామరాజు, కనుమూరి వెంకట సుబ్బరాజు కుటుంబ సభ్యుల పేరున 4 ఎకరాలు ఉంది. ఈ భూమిని వీరు బొమ్ము వెంకట చలమారెడ్డికి విక్రయించారు. చలమారెడ్డి అందులో ఒక ఎకరాను 2001లో పోలవరపు మురళీ మోహన్‌కు విక్రయించారు. మురళీ మోహన్ తాను కొనుగోలు చేసిన ఎకరాలో ప్లాట్లు వేసి 2003లో విక్రయించేశారు. తిరిగి 2014లో మహాలక్ష్మి ప్రాపర్టీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ తరఫున అడుసుమిల్లి మోహనరామదాసుకి పోలవరపు మురళీమోహన్ అదే సర్వే నంబరులోని 3800 గజాలు విక్రయించినట్లు మరో డాక్యుమెంట్‌ను సృష్టించారు. అయితే తాను సదరు రామదాసుకు అసలు భూమినే విక్రయించలేదని, అది ఫోర్జరీ డాక్యుమెంట్ అని పోలవరపు మురళీ ఆరోపిస్తున్నారు. సదరు అడుసుమిల్లి మోహన రామదాసు కొనుగోలు చేసినట్టు చెబుతున్న 3800 గజాల నుంచి 2022లో జోగి వెంకటేశ్వరరావు, జోగి రాజీవ్ కలిసి 2160 గజాల భూమిని కొనుగోలు చేశారు. సర్వే నం.88లో తొలుత 2160 గజాలు 2022లో కొనుగోలు చేసినట్లుగా చూపిన జోగి కుటుంబ సభ్యులు అనంతరం దస్తావేజుల్లో తప్పు దొర్లిందని పేర్కొంటూ 2023లో స్వీయ సవరణ చేయించారు. ఈ స్వీయ సవరణ చేయించే సమయంలో అగ్రిగోల్డ్ భూములు ఉన్న సర్వే నంబరు ఆర్ఎస్ నం.87ను అసలు నంబరుగా పేర్కొన్నారు. సర్వే నంబరు 87లో అగ్రిగోల్డ్ భూములు ఉన్నాయన్న విషయం తెలిసే వీరు ఈ ఎత్తుగడ వేశారని, అడుసుమిల్లి మోహనరామదాసుతో దొంగ డాక్యుమెంట్లు సృష్టించింది కూడా జోగి మనుషులేనని మురళీమోహన్ ఆరోపిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి దొంగ డాక్యుమెంట్ల విషయం నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలకూ వసూళ్లే!

సొంత సామాజికవర్గాన్నీ వదలని జోగి

- ఒక్కొక్కరి నుంచి రూ. 7 లక్షలు చొప్పున వసూళ్లు
- ఎన్టీఆర్, కృష్ణాలో 50 పైచిలుకు పోస్టులకు బేరం
- రూ. 3.50 కోట్లు వసూలు.. వెలుగులోకి జోగి లీలలు

అగ్రిగోల్డ్ భూముల కబ్జా వ్యవహారంలో పీకల్లోతు కూరుకుపోయిన మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు జోగి రమేశ్ అవినీతి బాగోతాలు ఒక్కొక్కటి వెలుగుచూస్తున్నాయి. విద్యుత్తు సబ్ స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులనూ వదలకుండా జోగి రమేశ్ ఆయన అనుచరులు వసూళ్ల దందా నడిపించిన ఉదంతం తాజాగా వెలుగులోకి వచ్చింది. జోగి రమేశ్ ప్రాతినిధ్యం వహించిన పెడన నియోజకవర్గంతోపాటు మైలవరం నియోజకవర్గంలోనూ ఈ వసూళ్ల దందా నడిచింది. దీంతోపాటు మంత్రి అయిన తర్వాత ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని పలు సబ్ స్టేషన్లలోని పోస్టులనూ జోగి అనుచరులు అమ్మేసుకుని సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా 33 కేవీ సబ్ స్టేషన్లు 1500 ఉన్నాయి. వీటిలో గత ఐదేళ్లలో నిర్మించిన సబ్‌స్టేషన్లు 50 పైచిలుకు ఉన్నాయి. ఒక్కో సబ్‌స్టేషన్‌లో నాలుగు షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. 50 సబ్ స్టేషన్లలో 200 షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేశారు. ఒక్కో పోస్టును రూ.7 లక్షలకు అమ్ముకున్నారు. జోగి రమేశ్ పెడన నియోజకవర్గంలో 15 షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు అందుబాటులోకి రాగా వాటన్నింటినీ ఆయన అనుచరగణం అమ్మకానికి పెట్టి సొమ్ము చేసుకుంది. మైలవరంలో 5 పోస్టులు అమ్ముకుంది. సొంత సామాజికవర్గానికి చెందిన ఓ యువకుడి నుంచి రూ.7 లక్షలు వసూలు చేసి షిఫ్ట్ ఆపరేటర్ పోస్టు కట్టబెట్టారు. ఇతనికి అవకాశం కల్పించేందుకుగాను అప్పటికే అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సీ యువకుడిని తొలగించారు. ఈ రెండు నియోజకవర్గాలతోపాటు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో 30 పైచిలుకు పోస్టులను అమ్ముకున్నారు.

అల్లరి కాకుండా సర్దుబాటు

రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రాగానే మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం కౌలూరు సబ్‌స్టేషన్‌లో జోగి రమేశ్ తొలగించిన ఎస్సీ ఆపరేటర్‌ను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తిరిగి నియమించాలని అధికారులను ఆదేశించారు. గతంలో విధులు నిర్వహించిన ఎస్సీ ఆపరేటర్‌కు తిరిగి ఉద్యోగం ఇచ్చారు. జోగి రమేశ్ డబ్బులు తీసుకుని నియమించిన ఆపరేటర్ ఉద్యోగం ఊడింది. ఆ ఆపరేటర్ జోగిని నిలదీయగా ఆ యువకుడు ఇచ్చిన రూ.7 లక్షలను వెనక్కి ఇచ్చేశారు.

సొంత కులస్థులనే దోచేశాడు!

జోగి రమేశ్‌పై మైలవరం ఎమ్మెల్యే వసంత ఫైర్ 8లో..

గంజాయికి సెంటర్ పాయింట్

గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి వచ్చి అమ్మకాలు



పట్టుబడిన గంజాయిను చూపుతున్న పోలీసులు

- ప్రత్యేకంగా కోడ్
- మూడు పీఎస్‌ల పరిధిలో తొమ్మిది మంది అరెస్టు
- ఆరు కిలోల గంజాయి స్వాధీనం

విజయవాడ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : గంజాయి అమ్మకాలకు విజయవాడ సెంటర్ పాయింట్ మారుతుందా? పొరుగు జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చి గంజాయి అమ్మకాలు సాగిస్తున్నారా? ముఖ్యంగా విజయవాడకు కుడి, ఎడమగా ఉన్న గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన గంజాయి బ్యాచ్ ఇక్కడ అమ్మకాలు సాగిస్తోందా? అంటే పోలీసులు అవుననే చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం వరకు భారీగా గంజాయిని తీసుకొచ్చిన గ్యాంగ్ ఇప్పుడు తక్కువ మొత్తంలో గంజాయిని తీసుకొస్తోంది. విజయవాడలో అనువైన ప్రదేశాల్లో విక్రయాలు చేస్తోంది. విద్యార్థుల ముసుగులో వస్తూ గంజాయిని విక్రయిస్తున్న తొమ్మిది మందిని యాంటీ నార్కోటిక్ విభాగ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి తొమ్మిది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ ఆర్.శ్రీహరిబాబు విజయవాడలోని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

• మాల్... మాల్....

మాల్ ఉందా... ఇది సినిమాల్లో మాఫియా లీడర్ల నోటి నుంచి వినిపించే పదం. ఈ పదాన్నే గంజాయి బ్యాచ్ కోడ్‌గా మార్చుకుంది. రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ల పరిసర ప్రాంతాల్లో ఈ మాల్ పేరుతో గంజాయిని విక్రయిస్తున్నారు. యాంటీ నార్కోటిక్ పోలీసులు సత్యనారాయణపురం, కృష్ణలంక, పటమట పోలీసు స్టేషన్ల పరిధిలో మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారిపై ఆయా పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేశారు. కృష్ణా జిల్లా నందివాడకు చెందిన చాగల్లు కృష్ణచైతన్య రెడ్డి అలియాస్ చైతు, తోట్లవల్లూరుకు చెందిన చాట్ల రవితేజ, పెనమలూరుకు చెందిన వేములవాడ శివరామకృష్ణపై సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. విజయవాడ కృష్ణలంక రాణిగారితోటకు చెందిన కోరాడ అజయ్, గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన కొక్కుల రుత్విక్, తుళ్లూరుకు చెందిన కలియపూడి అనిల్‌కుమార్, పసుపులేటి నరేష్‌పై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. విజయవాడ పటమటకు చెందిన గడ్డం లక్ష్మణరావు, భవానీపురానికి చెందిన రేమల్లి కీర్తన్ అలియాస్ బంటి అలియాస్ బండ కీర్తన్‌పై పటమట పోలీసులు కేసులు నమోదు చేశారు. కృష్ణచైతన్య బీటెక్ రెండో సంవత్సరం మధ్యలో మానేశాడు. ఈ మధ్య కాలంలో పాస్‌పోర్టు, వీసాలకు ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. చైతన్య ఉయ్యూరుకు చెందిన ఓ వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసేవాడు. తర్వాత అక్కడి నుంచి సరుకుని తీసుకుని కాలేజీ బ్యాగ్‌లో పెట్టుకుని విజయవాడకు తీసుకొస్తున్నాడు. రవితేజ ఐటీఐ చదివాడు. ఓ ప్రైవేటు స్కూల్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. శివరామకృష్ణ ఇంటర్ మధ్యలో మానేశాడు. వాళ్లంతా ఉయ్యూరులో ఒక వ్యక్తి నుంచి సరుకుని తీసుకుంటున్నారు. ఆయా ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు, ఆటోల్లో విజయవాడ రైల్వేస్టేషన్‌కు చేరుకుంటున్నారు. అక్కడ మారుమూల ప్రదేశాల్లో విద్యార్థుల మాదిరిగా నటిస్తున్నారు. రైల్వేస్టేషన్ నుంచి వచ్చిపోయే వారి వద్దకు వెళ్లి మాల్... మాల్... అంటూ కోడ్ వినిపిస్తున్నారు. అవతలి వ్యక్తులు కొనడానికి సిద్ధమైతే నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి బేరం కుదుర్చుకుంటున్నారు. ప్యాకెట్‌ను రూ.8000-రూ.10000 వరకు విక్రయిస్తున్నారు.

సొంత కులస్తులనే దోచేశాడు!

- గుణం లేని వాడే కులం గురించి మాట్లాడతాడు
- ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల వద్ద అక్రమ వసూళ్లు
- నియోజకవర్గం మొత్తానికి ఆయన బాగోతం తెలుసు
- జోగి రమేష్‌పై మైలవరం ఎమ్మెల్యే వసంత ఫైర్



మైలవరం, ఆగస్టు 14 : ఉద్యోగం ఇప్పిస్తామని సాటి గౌడ కులస్తుడి వద్దే డబ్బు కొట్టేసిన నీచ చరిత్ర వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ది అని, అందుకు మైలవరం ఏఎంసీ మాజీ చైర్మన్ టీడీపీ సీనియర్ నేత ఉయ్యూరు వెంకట నరసింహారావు సాక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మైలవరంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ, నియోజకవర్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఐదుగురి నుంచి రూ.7 లక్షల చొప్పున వసూలు చేశాడని, నిల దీసిన ఒకరికి మాత్రం డబ్బు తిరిగి ఇచ్చాడని, మిగిలినవి కూడా ఇచ్చేందుకు జోగి సిద్ధంగా ఉండాలన్నారు. బీసీ కార్డు వాడుకొని బీసీలనే దోచుకున్న జోగి నైజం నియోజ కవర్గంలో ప్రతి గౌడ సోదరుడికి తెలుసన్నారు. జోగి, ఆయన కుమారుడు చేసిన అక్ర మాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. కొడుకు అరెస్టును కూడా కుల రాజ కీయానికి వాడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సీఐడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న అగ్రి గోల్డ్ భూములను సర్వే నంబరు మార్చి కొట్టేసి వేరే వారికి విక్రయించి సొమ్ము చేసు కున్న జోగి పాపం పండిందన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందన్నారు.



ఢిల్లీపబ్లిక్ స్కూల్లో అకడమిక్ ఎక్స్‌పో తిలకిస్తున్న లఖింశెట్టి రాజేంద్రకుమార్

ప్రతిభకు గుర్తింపు వైజ్ఞానిక ప్రదర్శనలు

- రాజేంద్ర కుమార్

గుణదల, ఆగస్టు 14 : ప్రతిభకు గుర్తింపు దక్కాలంటే బాలబాలికలు వైజ్ఞానిక ప్రదర్శనలను వేదికగా చేసుకుంటే మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఏపీ ఆరోగ్య, వైద్య ఆయుష్ కమిషనర్ డాక్టర్ లఖింశెట్టి ఎస్.ఆర్.రాజేంద్రకుమార్ అన్నారు. నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో అకడమిక్ ఎక్స్‌పో కార్యక్రమం బుధవరం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా బాలబాలికలు ఎక్స్ పోలో ప్రదర్శించిన రోబో కార్, డ్రోన్, స్మార్ట్ బుక్ ట్రాకర్ డివైస్ వంటి పరిశోధనాత్మక అంశాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు పుస్తక పఠనంతోపాటు పరిశోధనాత్మక అంశాలపై దృష్టిపెడితే మంచి ఆలోచనలు రావడంతో పాటు సమాజ అవసరాలకు తగ్గట్టుగా నమూనాలు తయారు చేసే స్థాయికి ఎదుగు తారని అన్నారు. ఆటపాటలతో కూడిన విద్యాబోధనతో మంచి ఫలితాలు వస్తాయ న్నారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు, డైరెక్టర్లు కె.ప్రవీణ్ కుమార్, పి.పవన్ చంద్ ప్రిన్సిపల్ ఎం.ఎస్.భువనేశ్వరన్, తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ కమిషనర్ వేదపాఠశాల సందర్శన

వన్‌టౌన్, ఆగస్టు 14: దుర్గమ్మ దేవస్థానం పోరంకిలో నిర్వహిస్తున్న వేదపాఠశాలను బుధవారం దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఈవో రామారావు, ఈఈ లింగం రమాదేవి, ముఖ్య అర్చకుడు ఆర్ శ్రీనివాస శాస్త్రితో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం, తాగునీరు, వేదవిద్య, మౌలిక వసతుల కల్పన, శానిటేషన్‌ను పరిశీలించారు. వేద విద్యారులకు ఆయన కొన్ని ప్రశ్నలు వేసి వారి నాలెడ్జిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖాళీస్థలంలో మొక్కలు పెంచాలని, ప్రాంగణాన్ని ఆహ్లాదకరంగా ఉండేటట్లు తీర్చిదిద్దాలని సూచించారు.



వైజ్ఞానిక ప్రదర్శనలతోనే ప్రతిభకు గుర్తింపు

- రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఆయుష్ కమిషనర్ డాక్టర్ రాజేంద్ర కుమార్



గుణదల, ఆగస్టు 14: ప్రతిభకు గుర్తింపు దక్కాలంటే బాల బాలికలు వైజ్ఞానిక ప్రదర్శనలను వేదికగా చేసుకుంటే ఉన్నతస్థాయికి ఎదుగుతారని రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఆయుష్ కమిషనర్ డాక్టర్ లఖింశెట్టి ఎస్ ఆర్ రాజేంద్ర కుమార్ అన్నారు. బుధవారం నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్లో అకడమిక్ ఎక్స్ పో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేంద్ర కుమార్ ముందుగా బాలబాలికలు ఎక్స్‌పోలో ప్రదర్శించిన రోబోకార్, డ్రోన్, స్మార్ట్ బుక్ ట్రాకర్ డివైస్ వంటి పరిశోధనాత్మక అంశాలను తిలకించారు. అనంతరం మాట్లాడుతూ చిన్నారులు పుస్తక పఠనంతోపాటు పరిశోధనాత్మక అంశాలపై దృష్టిపెడితే మంచి ఆలోచనలు రావడంతోపాటు సమాజ అవసరాలకు తగ్గట్టుగా నమూనాలు తయారు చేసే స్థాయికి ఎదుగుతారన్నారు. పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు, డైరెక్టర్లు కె.ప్రవీణ్ కుమార్, పి.పవన్ చంద్ పాఠశాల ప్రిన్సిపల్ ఎంఎస్ భువనేశ్వరన్, వైస్ ప్రిన్సిపల్ సంజయ్ బాటియా పాల్గొన్నారు.

సమస్యలపై ఈడీకి మెమోరాండం ఇస్తాం

బస్‌స్టేషన్, ఆగస్టు 14: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అన్ని అంశాలతో కూడిన మెమోరాండంను త్వరలోనే ఇంజనీరింగ్ విభాగం ఈడీ రవి వర్మకు అందజేస్తామని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నేతలు ప్రకటించారు. బుధవారం నగరంలోని యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశా రు. గ్యారేజీ ఉద్యోగులు, వర్క్‌షాపుల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వీటిపై నివేదికను తయారు చేసి మెమోరాండం రూపంలో ఈడీకి అందచేసి తగు చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ సమావేశంలో తీర్మానించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇంకా శ్రీనివాసరాజు, వీవీ శివారెడ్డి, నాగరాజు, రామారావు, అంజయ్య, ప్రసాద్, అనంతరాములుతోపాటు ప్రతి జిల్లా నుంచి గ్యారేజీ ప్రతినిధి, ఎస్‌వోయు కార్యదర్శి హాజరయ్యారు.



బుద్దా వెంకన్న విరాళం



వన్‌టౌన్, ఆగస్టు 14: ఇటీవల బుద్దా వెంకన్న జన్మదినోత్సవం సందర్భంగా ఉండవల్లి వద్ద బ్యానర్లు కడుతూ కరెంట్‌షాక్ తగిలి చనిపోయిన ఏనుగుతల అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న బుధవారం రూ.2.25 లక్షల విరాళం అందచేశారు. భానునగర్‌కు చెందిన అప్పలనాయుడుకు భార్య, నలుగురు సంతానం. బ్యానర్లు కడుతూ అప్పలనాయుడు మృతిచెందటంతో భానునగర్‌లో ఉంటున్న అతడి కుటుంబ సభ్యులను పరామర్శించిన వెంకన్న రూ.25వేలు మట్టిఖర్చుల నిమిత్తం, రూ.2 లక్షలు కుటుంబ పోషణ నిమిత్తం అందజేశారు.

గవర్నర్ తేనీటి విందుకు ఇందుపల్లి రైతుకు ఆహ్వానం

ఉంగుటూరు, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ రాజ్‌భవన్‌లో ఇచ్చే తేనీటి విందుకు మండలంలోని ఇందుపల్లి గ్రామ ప్రకృతి వ్యవసాయ రైతు కోగంటి శ్రీరామ ప్రసాద్‌కు ఆహ్వానం అందినట్టు మండల వ్యవసాయాధికారి హరీష్‌కుమార్ తెలిపారు. పదేళ్ల నుంచి 15 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయపద్ధతిలో వరిపంటను సాగుచేస్తూ ఎకరాకు 25 నుంచి 28 బస్తాల వరకు దిగుబడులు సాధిస్తున్న రైతు శ్రీరామప్రసాద్‌కు ప్రభుత్వం తరపున అరుదైన గౌరవం లభించడం పట్ల ఏవో హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ ఆహారపంటల్లో నాణ్యమైన ఉత్పత్తులు సాధిస్తూ, తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న శ్రీరామ్‌ప్రసాద్ సేవలను కొనియాడారు.

స్వాతంత్ర్య సమరయోధుల నుంచి స్ఫూర్తి పొందాలి

- ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన డీఆర్‌ఎం పాటిల్

రైల్వే స్టేషన్, ఆగస్టు 14: స్వాతంత్ర్యం కోసం పోరాడిన లక్షలాది మంది చేసిన త్యాగాల నుంచి స్ఫూర్తి పొందాలని రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా బుధవారం విభజన భయాందోళనల సంస్మరణ దినం (పార్టిషన్ హర్రర్స్ రిమెంబరెన్స్ డే) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రైల్వేస్టేషన్‌లో ఫొటోగ్యాలరీని డీఆర్‌ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శతాబ్దంలో దేశంలో అత్యధికంగా మానవ జనాభా స్థానభ్రంశం చెందిందన్నారు. ఎంతోమంది ప్రాణాలు పోయాయని, వాటి గుర్తు చేసేందుకే ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. నగరంతో పాటు మచిలీపట్నం, ఏలూరు, భీమవరం టౌన్, తెనాలి, బాపట్ల, ఒంగోలు, గూడూరు, తుని, అనకాపల్లి, నెల్లూరులోనూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని, ప్రత్యేకంగా విజయవాడ, నెల్లూరు, రాజమండ్రిలో డిజిటల్ మ్యూజియం ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పింగళి వెంకయ్య మనుమరాలు సుశీల, స్వాతంత్ర్య సమరయోధులు, రైల్వే సేవకుడు, అజాద్ హింద్ ఫౌజ్‌లో పనిచేసిన గోపారాజు వెంకట అనంత శర్మ కుమారుడు గోపారాజు వెంకట రఘురామ్ అతిథిగా పాల్గొనగా అధికారులు వీరిని సత్కరించారు. తొలుత భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో నేలను అడుగు చెబుతుంది అనే నాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల హర్షధ్వానాలు అందుకున్నారు. రైల్వే సిబ్బంది దేశభక్తి గీతాలు ఆలపించారు. రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్ కూడలిలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. నరేంద్ర ఏ పాటిల్ సతీమణి 3 రంగుల బెలూన్లను గాల్లోకి వదిలారు.



విద్యార్థులతో రైల్వే డీఆర్‌ఎం పాటిల్



24, 25న క్రెడాయ్ ఏపీ సౌత్‌కాన్ 2024 సదస్సు

కంకిపాడు, ఆగస్టు 14: క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ సౌత్‌కాన్ 2024 సదస్సును కంకిపాడులో ఈ నెల 24, 25న నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని బుధవారం సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి సదస్సుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఈ సదస్సులో మొత్తం 5 రాష్ట్రాలకు సంబంధించిన 700 మంది డెలిగేట్స్ హాజరు కానున్నట్టు తెలిపారు. 2 రోజుల పాటు జరిగే ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, క్రెడాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇద్దరు రైల్వే ఏఎస్సైలకు ప్రతిష్ఠాత్మక ఇండియన్ పోలీస్ మెడల్

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వేలోని ఇద్దరు పోలీసులకు ప్రతిష్ఠాత్మక ఇండియన్ పో లీస్ మెడల్ లభించింది. రైల్వేలో అత్యుత్తమ ప్రతిభావంతమైన సేవలకుగాను కామారెడ్డి ఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ జె.సుధాకర్, విజయవాడ డివిజన్‌లో ఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ నయాం బాషా షేక్ (అనలిటికల్ డే టా మేనేజ్‌మెంట్ సెల్)లు పోలీస్ మెడల్‌కు ఎంపికైనట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. కామారెడ్డి ఔట్‌పోస్టులో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రైల్వేకు సంబంధించిన పలు దొంగతనం కేసులను విజయవంతంగా పరిష్కారించారు. 2018లో హరియాణా దొంగల ముఠాను చాకచక్యం గా అరెస్టు చేసి అపహరించిన సొమ్మును రికవరీ చేశారు. 2019-20లో 14 టీవోపీటీ నేరాల్లో 23.2 తులాల బంగారం, 6 ల్యాప్‌టాప్‌లతో సహా రూ.12 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. రైల్వే చట్టంలోని వివిధ సెక్షన్ల కింద 393 మంది నేరస్థుల అరెస్టులో కీలక పాత్ర పోషించారు. డివిజన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న షేక్ నయాం బాషా 1995లో రైల్వే రక్షణ దళంలో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. ఆర్‌పీఎఫ్ నియామక కమిటీలో, పదోన్నతి కల్పించే కమిటీల్లో పని చేస్తూ ప్రశంసలందుకున్నారు. పోలీస్ మెడల్‌కు ఎంపికైన సుధాకర్, నయాం బాషాలను దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ అభినందించారు.



జె.సుధాకర్, నయాం బాషా షేక్

షేక్ చినసైదాకు పోలీస్ మెడల్



చందర్లపాడు : గ్రామానికి చెందిన షేక్ చిన సైదా రాష్ట్రపతి నుంచి ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఏపీ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఆయన దిగువమధ్య తరగతికి చెందినవాడు. కష్టపడి అంచెలంచెలుగా ఎదిగాడు. ఇంటెలిజెన్స్ విభాగంలో ఉత్తమ సేవలకుగాను ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది. సైదా ఎంపిక పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

ఢిల్లీలో స్వాతంత్ర్య వేడుకలకు అంగన్‌వాడీలు

- మహిళా శిశు సంక్షేమ డైరెక్టర్ వేణుగోపాలరెడ్డి

కృష్ణలంక, ఆగస్టు 14: మహిళా శిశు సంక్షేమ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, పరిపాలన అధికారిణి ఆగస్టు 15న ఢిల్లీలో నిర్వహించనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవాలకు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారం ఇచ్చినట్టు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.గోపాలరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న అనకాపల్లి జిల్లా సబ్బవరం గ్రామం మల్లెనాయుడు పాలెం 3 అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన అంగన్‌వాడీ వర్కర్ ఆర్.రమణమ్మ, అనంతపురం నేతాజీ కాలనీ సెక్టార్-4 అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన అంగన్‌వాడీ వర్కర్ జి.నిర్మలమ్మ, అన్నమయ్య జిల్లా మదనపల్లె ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన అంగన్‌వాడీ వర్కర్ టి.జయలక్ష్మి, బాపట్ల జిల్లా సంతమాగులూరు ప్రాజెక్ట్ పరిధిలోని కె.మల్లయ్యపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్ జి.నాగమణి, ఏలూరు ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో పరిపాలనా అధికారిణిగా పనిచేస్తున్న సీహెచ్ నిర్మల అందిస్తున్న ఉత్తమ పనితీరును గుర్తిస్తూ కేంద్రప్రభుత్వం వారిని ఢిల్లీలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవాల్లో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనాలని ఆహ్వానం పంపించిన నేపథ్యంలో వారు వేడుకల్లో పాల్గొననున్నట్లు డైరెక్టర్ వేణుగోపాలరెడ్డి తెలిపారు.

మేలైన విధానాలతో అధికలాభాలు

- రాష్ట్ర ఉద్యానవనశాఖ ముఖ్య కార్యదర్శి ఎ. బాబు



హనుమాన్‌జంక్షన్ రూరల్, ఆగస్టు 14: ఎగుమతికి అవసరమైన నాణ్యత ప్రమాణాలకు లోబడి సస్యరక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అధిక దిగుబడులతో రైతులు లాభాలను ఆర్జించవచ్చని రాష్ట్ర ఉద్యానవశాఖ ముఖ్య కార్యదర్శి ఏ బాబు సూచించారు. మల్లవల్లిలో రైతులు సాగుచేస్తున్న కూరగాయ తోటలు, మామిడి తోటలను బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిశీలించారు. మామిడి పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసేలా ఫ్రూట్ కవర్స్, ప్లాస్టిక్ క్రేట్స్ లాంటి సాంకేతికత సాయంతో నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా దిగుబడి సాధించాలన్నారు. గన్నవరం విమానాశ్రయంలోని కార్గో సర్వీస్‌ను ఉపయోగించుకుని ఉద్యావన ఉత్పత్తులను ఎగుమతి చేసే విధానాన్ని రైతులకు వివరించారు. ఉద్యానవన ఉత్పత్తులైన మామిడి, డ్రాగన్‌ఫ్రూట్ ఎగుమతికి అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలతో ప్రాసెస్ చేసేందుకు తీసుకున్న చర్యలపై రేమల్లెలోని విజయకృష్ణా ప్రాసెసింగ్ యూనిట్, మల్లవల్లిలోని సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్, సూక్ష్మగామా రేడియేషన్ ప్లాంట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎగుమతికి అవసరమైన నాణ్యతతో కూడిన ఉద్యానవన ఉత్పత్తుల ద్వారా రైతులు లాభాలు గడించేలా చూడాలని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి జ్యోతికి సూచించారు. అనంతరం రైతులు ఎ బాబును ఘనంగా సత్కరించారు. మండల ఉద్యానవనశాఖ అధికారి హరిశ్చంద్, మల్లవల్లి, రేమల్లె, తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఏటీఏ అభివృద్ధికి కృషి: గంధం

- 13సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా 28న జరిగే అధ్యక్ష ఎన్నికల బరిలోకి

ఆటోనగర్, ఆగస్టు 14: ఆటోనగర్‌లోని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆటోనగర్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (ఏటీఏ) అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి గంధం వెంకటేశ్వరరావు (కొండ) పేర్కొన్నారు. బుధవారం ఆటోనగర్‌లో జరిగిన ఏటీఏ అనుబంధ సంఘాల ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దకాలంగా నిర్లక్ష్యానికి గురైన ఏటీఏను తిరిగి గాడిలో పెట్టి అభివృద్ధి దిశగా పయనింపజేసేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కానూరు ఆటోనగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఖాలిక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఏటీఏలోని సమస్యలను ఏకరువు పెట్టారు. శ్రీవెంకటేశ్వర డీజిల్ సర్వీస్ చైర్మన్ నెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొద్దినెలల్లోనే ఆటోనగర్‌లోని కార్మికులు, పరిశ్రమల యాజమానులు గడ్డు పరిస్థితులు ఎదుర్కొనబోతున్నారని, అవుటర్ రింగురోడ్డు నిర్మాణంతో లారీలు భవిష్యత్తులో ఆటోనగర్‌లోకి వచ్చే పరిస్థితులు లేవని, ఇలాంటి మరి కొన్ని ఇబ్బందులతో కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ అబ్దుల్ కలాం, బాహుబలేంద్ర కోటేశ్వరరావుతో పాటు వివిధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల దుర్గారావు, దస్తగిరి, గణేష్, వీరాచారి తదితరులు వెంకటేశ్వరరావు అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారు.





భక్తులను ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

వన్‌టౌన్, ఆగస్టు 14: ఇంద్రకీలాద్రి పైనున్న ధర్మపథం వేదికపై జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. బుధవారం సాయంత్రం కళా వేదికపై నగరానికి చెందిన త్రిధార ది ఆర్ట్ ల్యాండ్, మాదిరాజు ఉమా బృందంచే నిర్వహించిన ఆనంద నర్తనం, పలు కీర్తనలు కృష్ణుడి రాసలీలతో నిర్వహించిన కూచిపూడి నృత్యం, కోలాట ప్రదర్శన భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. మాదిరాజు ఉమా, వెంకట రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళ ట్రైనీ పీజీలకు రక్షణ కల్పించాలి

గన్నవరం, ఆగస్టు 14: మహిళ ట్రైనీ పీజీలు, ఇంటర్న్‌షిప్‌లో ఉన్నవాళ్లకి రక్షణ కల్పించాలని వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు. మండలంలోని చిన అవుటపల్లి సిద్ధార్థ మెడికల్ కళాశాలలో కోల్‌కతాలోని అత్యాచారానికి ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌లో ట్రైనీ పీజీ విద్యార్థిని అత్యాచార ఘటనను ఖండిస్తూ బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు మాట్లాడుతూ మహిళా ట్రైనీ పీజీలే కాకుండా ఏ ఒక్క యువతి అత్యాచారానికి గురి కాకుండా చూడాలన్నారు. సీపీఏ చట్టం అమల్లోకి వస్తేనే డాక్టర్లకు రక్షణ ఉంటుందన్నారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలన్నారు. డాక్టర్లు ప్రాణాలు నిలబెట్టేవారని, సేవ్ ఉమెన్, సేవ్ డాక్టర్స్, సేవ్ నేషన్ అంటూ ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. వైద్య విద్యార్థులకు డాక్టర్లు మద్దతు తెలిపారు.

సహకార రంగంతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

- ఆర్బీఐ డైరెక్టర్ సతీష్ మరాఠే

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 14 : సహకార వ్యవస్థతోనే పాడిరైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమని, దీనిని ప్రభుత్వాలు కూడా ప్రోత్సహిస్తున్నాయని ఆర్బీఐ డైరెక్టర్ సతీష్‌మరాఠే అన్నారు. వీరవల్లిలోని ప్రాజెక్ట్ కామధేను(విజయ) పాల ఉత్పత్తుల ఫ్యాక్టరీని సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు అడ్డూరి శ్రీనివాసరావు, మహారాష్ట్రకు చెందిన రీజనల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆయన బుధవారం సందర్శించారు. పాడిరైతుల సంక్షేమానికి యూనియన్ ద్వారా చేస్తున్న సేవలు, పథకాల గురించి ఎండీ కొల్లి ఈశ్వరబాబు వివరించారు. సహకారరంగంలో అత్యాధునిక సాంకేతికతో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పాల ఉత్పత్తులను తయారు చేయడం అభినందనీయమని సతీష్ మరాఠే కొనియాడారు. పాడిరైతులకు మినీ డెయిరీల ఏర్పాటును ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన నైపుణ్యాన్ని అందించే విధంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చైర్మన్ చలసాని ఆంజనేయులుకు సూచించారు. పాడిరైతులను ప్రోత్సహించేందుకు, పాలసేకరణ పెంపొందించే విధంగా విటమిన్ దాణాను, సాంకేతిక పరికరాలను సబ్సిడీపై అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్బీఐ డైరెక్టర్ సతీష్ మరాఠేను చైర్మన్ చలసాని కోరారు. అనంతరం సతీష్‌మరాఠేను కృష్ణామిల్క్ యూనియన్ తరఫున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, ప్లాంట్ మేనేజర్ సరిత తదితరులు పాల్గొన్నారు.



ఆర్బీఐ డైరెక్టర్ సతీష్ మరాఠేను సత్కరిస్తున్న కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

960 సీసాల తెలంగాణ మద్యం స్వాధీనం

వత్సవాయి, ఆగస్టు 14 : జాతీయ రహదారి 65పై భీమవరం క్రాస్ రోడ్డు వద్ద ఎస్‌ఈబీ అధికారుల వాహనాల తనిఖీలో భాగంగా ఓ కారులో అక్రమంగా తరలిస్తున్న 960 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పల్నాడు జిల్లా అమరావతికి చెందిన పాణ్యం మోహన్‌రావు తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం రామాపురం క్రాస్ రోడ్డు వద్ద మద్యం దుకాణాల నుంచి 20 కేసుల మద్యం కొనుగోలు చేసి వాహనంలో తరలిస్తూ పట్టుబడ్డాడు. కారు, మద్యంను సీజ్ చేసి మోహన్‌రావును అదుపులోకి తీసుకున్నారు. మద్యం విలువ సుమారు రూ.1,38,240లు ఉంటుందని ఎస్‌ఈబీ ఎస్‌ఐ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు.




స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్‌ఈబీ అధికారులు

స్వాతంత్ర్య దినోత్సవ కానుక అన్న క్యాంటీన్లు

- కేశినేని శివనాథ్ (చిన్ని)



విద్యాధరపురం, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా పేద ప్రజలకు అందుబాటులో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 14 అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్టు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గురువారం 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం కానుండటంతో పేద ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని, నగరంలో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గత జగన్ ప్రభుత్వం కక్ష పూరిత విధానాలతో అన్న క్యాంటీన్లను మూసివేసిందని విమర్శించారు. ఎన్నికల హామీలో కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పినా 65 రోజుల వ్యవధిలోనే క్యాంటీన్లను ప్రారంభించటం చంద్రబాబుకు పేద ప్రజల పట్ల అంకితభావానికి నిదర్శనమన్నారు. జగన్ నిర్ణయం కారణంగా పేద ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు పిలుపు మేరకు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలో 300 అన్న క్యాంటీన్లను పార్టీ శ్రేణులు నిర్వహించారని గుర్తు చేశారు. విజయవాడ పరిధిలోని కొండ ప్రాంతాలు, రూరల్‌లో పేదలు నివసించే ప్రాంతాల్లో నిత్యం మూడు వేలమందికి పైగా భోజనం అందించినట్టు తెలిపారు.



చంద్రబాబును కలిసిన మద్దిపాటి సీతారామమోహన్‌రావు

అన్నక్యాంటీన్లకు మూడెకరాల్లో కిచెన్ సామగ్రి

- మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి ట్రస్ట్ ఔదార్యం

భవానీపురం, ఆగస్టు 14 : ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్, రమేష్ హాస్పిటల్ చైర్మన్ మద్దిపాటి సీతారామమోహన్‌రావు తాను పుట్టి పెరిగిన ఏలూరు జిల్లా దెందులూరు గ్రామంలో తండ్రి మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడెకరాల్లో నిర్మించిన సువిశాల ఆధునిక బేస్ కిచెన్, ఎక్విప్‌మెంట్, మూడు ట్రాన్స్‌పోర్టు వాహనాలను అన్నక్యాంటీన్‌లకు ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లాలో 11 సెంటర్లకు అక్షయపాత్ర ద్వారా అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనాలను ప్రజలకు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో కలిసి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి పి.నారాయణ మద్దిపాటి సీతారామమోహన్‌రావును అభినందించారు. ట్రస్ట్ మెంబర్ ఎంసీ దాస్, మేనేజర్ చావా శివ పాల్గొన్నారు.



రేషన్ బియ్యం లారీతో అధికారులు

20 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

గుణదల, ఆగస్టు 14 : పేదలకు చేరాల్సిన 20 టన్నుల రేషన్ బియ్యాన్ని లారీలో తరలిస్తుండగా పట్టుకుని లారీని సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్టు సివిల్ సప్లై ఏఎస్‌వో లక్ష్మణబాబు తెలిపారు. లారీలో రేషన్ బియ్యం తరలిస్తున్నట్టు ముందస్తు సమాచారంతో బుధవారం ఉదయం గూడవల్లి వద్ద నిఘా పెట్టారు. కంచికచర్ల నుంచి 20 టన్నుల బియ్యం లోడుతో వస్తున్న లారీని గూడవల్లి వద్ద పట్టుకున్నట్టు చెప్పారు. లారీలో 122 సీల్డ్ గన్నీ బ్యాగ్గులు, 278 పాలిథిన్ సంచుల్లో రేషన్ బియ్యం ఉన్నట్టుగా గుర్తించామన్నారు. బియ్యం స్వాధీనం చేసుకుని ఎనికేపాడులోని రామయ్య రైస్ మిల్లులో భద్రపరిచి ఇరువురిని అదుపులోకి తీసుకుని పటమట పోలీసులకు అప్పగించినట్టు ఏఎస్‌వో లక్ష్మణబాబు, ఆర్ఐలు శరత్‌బాబు,వెంకట రమ్యలు తెలిపారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి

ఆటో, మినీ వ్యాన్ ఢీ

- ఒకరి మృతి, తొమ్మిది మందికి గాయాలు

ఎ.కొండూరు, ఆగస్టు 14 : కూలి పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ఆటోను మీనివ్యాన్ ఢీకొన్న ఘటనలో ఒక్కరు మృతి చెందాగా, 9మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఎ.కొండూరు ఎస్ఐ చల్లా కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. చీమలపాడు హరిజనవాడకు చెందిన కూలీలు పనులు ముగించుకొని సాయంత్రం ఆటోలో ఇంటికి వెళుతుండగా హరిజనవాడ సమీపంలో అతివేగంగా వచ్చిన మీనివ్యాన్ ఆటోను ఢీకొంది. ప్రమాదంలో మొక్కలకత్తి పుల్లమ్మ (54) అక్కడిక్కడే మృతి చెందగా, చాపలమడుగు ఉమకు కాలు విరిగింది. మరో 8 మందికి తీవ్రగాయాలుకాగా 108 వాహనంలో మైలవరం ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆసుపత్రిలో క్షతగాత్రులను పరమర్శించారు. కాలు విరిగిన ఉమను విజయవాడ తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతునట్టు ఎస్ఐ కృష్ణ తెలిపారు.

వైద్యురాలిపై ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని శిక్షించాలి

- నగరంలో జూడాల కొవ్వొత్తుల ర్యాలీ

ప్రభుత్వాసుపత్రి, ఆగస్టు 14: పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తాలో మహిళా వైద్యురాలిని దారుణంగా హత్యాచారం చేసిన నిందితుడిని శిక్షించాలని జూనియర్ డాక్టర్లు ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం నగరంలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో జూడాలు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీ నుంచి ప్రభుత్వాసుపత్రి, ఏలూరు రోడ్డు, తిరిగి ప్రభుత్వాసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూడాలు మాట్లాడుతూ రోగులకు వైద్యం అందించి విశ్రాంతి కోసం వెళ్లిన మహిళా వైద్యురాలిపై దురాఘతానికి పాల్పడటం దారుణమన్నారు. ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలి డిమాండ్ చేశారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	95, 104, 115
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ స్కిన్‌లెస్	194

నెక్ కోడిగుడ్డు ధర
విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.86

రామ్మోహన్ గ్రంథాలయంలో పుస్తక వితరణ

గవర్నర్‌పేట, ఆగస్టు 14: ఎంజీ రోడ్డులోని రామ్మోహన్ గ్రంథాలయంలో బుధవారం ఉచిత పుస్తక వితరణ కార్యక్రమం జరిగింది. గ్రంథాలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు చింతలపూడి కోటేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుస్తక ప్రియులు అనేకమంది గ్రంథాలయాన్ని సందర్శించి తమకు కావాలసిన పుస్తకాలను సేకరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు కూడా పుస్తక వితరణ జరుగుతుందని, పుస్తక ప్రియులు తమకు కావాల్సిన పుస్తకాలను ఉచితంగా తీసుకుని వెళ్లవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు దమ్మాల రామచంద్రరావు, సభ్యులు కోటా కృష్ణ భగవాన్, మద్దినేని పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హర్ ఘర్ తిరంగాలో కమిషనర్ ధ్యానచంద్ర, ఆర్డీఓ భవానీశంకర్ తదితరులు



బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే సుజనా చౌదరి



జెండాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు



ర్యాలీలో బుల్లా విజయ్‌కుమార్

నగరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలు

మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఆర్డీవో భవానీశంకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కృష్ణలంక, ఆగస్టు 14 : హర్ ఘర్ తిరంగా త్రివర్ణ శోభిత వేడుకల్లో భాగంగా బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆర్డీఓ భవానీశంకర్‌ల ఆధ్వర్యంలో నగరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. బీఆర్‌టీఎస్ రోడ్డులో నిర్వహించిన భారీ ర్యాలీలో వివిధ శాఖ అధికారులతో పాటు దాదాపు 450 మంది విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర, ఆర్డీఓ భవానీశంకర్‌లు జాతీయ పతాక విశిష్టతను వివరించారు. జాతీయ పతాక ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల త్యాగాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్, నార్త్ తహసీల్దార్లు సూర్యారావు, శిరీష, జెడ్‌సీ-2, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు తదితరులతో పాటు బిషప్ అజరయ్య బాలికల హైస్కూల్, ఏకేటీపీమున్సిపల్ హైస్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఎమ్మెల్యే సుజనా చౌదరి

వన్‌టౌన్: హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు. భవానీపురంలోని ఎన్డీయే కార్యాలయం దగ్గర ప్రారంభమైన బైక్ ర్యాలీ స్వాతి థియేటర్, దుర్గగుడి ఘాట్ రోడ్, బ్రాహ్మణ వీధి, చిట్టినగర్, సితార సెంటర్‌ల మీదుగా సాగింది. ● విజయవాడ నార్త్ పోస్టాఫీసు సహాయ సూపరింటెండెంట్ రవికిషోర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసి జెండాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వాము లైనందుకు పోస్టల్ అధికారులను సుజనా చౌదరి అభినందించారు. సబ్ పోస్టుమాస్టర్ ఈ. లక్ష్మణరావు పాల్గొన్నారు.

గవర్నర్‌పేట: 23వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని విష్ణువర్ధన్‌రావు వీధి, గోవిందరాజుల నాయుడు వీధి, నక్కల రోడ్డు, చిలుకు దుర్గయ్య వీధి, ఏలూరు రోడ్డు, విజయా టాకీస్ సెంటర్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. టీడీపీ నేతలు కోటి, ఆలపాటి రాము, చింతా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్: 49వ డివిజన్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఔన్నత్యాన్ని ప్రాధాన్నాన్ని చాటిచెప్పేలా, ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. యూసీడీ విభాగం సీపీడీవో దుర్గాప్రసాద్, స్థానిక నేతలు, ప్రజలు పాల్గొన్నారు.



జనశిక్షణా సంస్థాన్ ఆధ్వర్యంలో ర్యాలీ



నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ

జెండాల పంపిణీ

మొగల్రాజపురం: జనశిక్షణా సంస్థాన్ చైర్‌పర్సన్ డాక్టర్ నాగళ్ల విద్యాఖన్నా అధ్వర్యంలో మొగల్రాజపురం రావి చెట్టు సెంటర్‌లో ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ జెండాలను అందించారు. సంస్థ డైరెక్టర్ ఏ.పూర్ణిమ, సిబ్బంది, శిక్షకులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

లబ్బీపేట: నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్స్‌పాల్ ఎం. అనురాధ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నుంచి రెడ్‌క్రాస్ సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించా మని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కళాశాల ఎన్‌సీసీ (17వ బెటాలియన్), ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ 4ఎ గరల్స్ బెటాలియన్, వి. వెంకటేశ్వరరావు, కె. సుధాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటో ప్రదర్శన అద్భుతం : మోతుకూరి



ఫొటో గ్యాలరీని తిలకిస్తున్న మోతుకూరి వెంకటేశ్వరరావు తదితరులు

లబ్బీపేట, ఆగస్టు 14: భారత స్వాతంత్ర్య పరిణామాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటోప్రదర్శన అద్భు తంగా ఉందని యువత, విద్యార్థినీ విద్యార్థులు తప్పక చూడాలని స్వాతంత్ర్య సమరయోధుల భవన నిర్వాహ కులు మోతుకూరి వెంకటేశ్వరరావు అన్నారు. బందరు రోడ్డులోని పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంకులో 1947 ఆగస్టు 14, 15 తేదీలలో, అనంతరం జరిగిన పరిణామాలపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులు అభినందనీయులని అన్నారు. బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎక్స్ సర్వీస్‌మెన్ రాష్ట్ర అధ్యక్షుడు సీబీజీ బాబు, వేమూరి బాబూరావు, అనిల్ కుమార్, వరప్రసాద్, ఎంవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం



సత్యనారాయణపురం, ఆగస్టు 14: ప్రతీ పార్కులో మహిళలు జిమ్ చేసుకొనేందుకు తగిన పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 27వ డివిజన్ దుర్గాపురం సాంబమూర్తి రోడ్డులోని వాకర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ట్రాక్ వెంట మొక్కలు నాటి, జిమ్ పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో పార్కులను, వాకింగ్ ట్రాక్‌లను మెరుగుపరచడమే కాకుండా స్టేడియంను అభివృద్ధి చేస్తామన్నారు. 28వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత, టీడీపీ రాష్ట్రకార్యదర్శి నవనీతం సాంబశివరావు, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్యను పరిష్కరిస్తా

● ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గద్దె

రాణిగారితోట, ఆగస్టు 14: కృష్ణా రిటైనింగ్ వాల్ నిర్మాణం వలన ఏర్పడిన డ్రెయినేజీ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బుధవారం ఆయన 17వ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెయినేజీ సమస్యను పరిష్కరించేందు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఇందుకు రూ.47 లక్షల నిధులు కూడా మంజూరు చేశామని త్వరలోనే పనులు కూడా ప్రారంభమవుతాయని, వచ్చే వర్షాకాలం నాటికి ఈ సమస్య లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 17, 18 డివిజన్ల టీడీపీ అధ్యక్షులు, రాయి రంగమ్మ, వేముల దుర్గారావు, ముని పోలిపల్లి, పీరుబాబు కుమారి, రాము, అమీన, పుట్ల రమణ పాల్గొన్నారు.

200 మందికి భోజన ఏర్పాట్లు

అజిత్‌సింగ్‌నగర్, ఆగస్టు 14 : అజిత్‌సింగ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్ వద్ద బుధవారం టీడీపీ నేతలు 200 మందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేదలకు భోజనం అందజేశారు. దాసరి ఉదయశ్రీ, పిరియా సోమేశ్వరరావు, బెజవాడ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న రౌడీషీటర్ అరెస్ట్

అజిత్‌సింగ్‌నగర్, ఆగస్టు 14 : గంజాయి విక్రయిస్తున్న రౌడీషీటర్‌ను అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం బుడమేరు మధ్యకట్ట ప్రాంతానికి చెందిన అద్దంకి సతీష్‌కు అజిత్‌సింగ్‌నగర్ స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. బుధవారం పోలీసులు దేవినగర్‌లో తనిఖీ చేస్తుండగా సతీష్ వద్ద గంజాయి ఉండటాన్ని గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేజీన్నర గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. న్యాయమూర్తి ముందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు.

ధనేకులలో ఉపాధి శిక్షణ తరగతులు

విజయవాడ కల్చరల్, ఆగస్టు 14 : ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ టెక్నాలజీస్, ఐసీటీ అకాడమీ సంయుక్త సహకారంతో బీటెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి కడియాల తెలిపారు. 2025లో గ్రాడ్యుయేట్ అవుతున్న బీటెక్ విద్యార్థులలో సీఎస్ఈ, ఐఏఎంఎల్, ఈసీఈ, ఐటీ బ్రాంచ్ విద్యార్థులకు అసైన్మెంట్ టెస్ట్ నిర్వహించి 65 మందిని ఈ శిక్షణ తరగతులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ఐసీటీ అకాడమీ చెన్నై రాష్ట్ర ప్రధాన మేనేజర్ ఇ.దినేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తమ సంస్థ, ఇన్ఫోసిస్ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా నేటి ధనేకుల విద్యార్థులకు మూడు వారాల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కళాశాల సెక్రటరీ ధనేకుల భవానీ ప్రసాద్, డైరెక్టర్ డీకేఆర్‌కే రవిప్రసాద్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ



భారతీనగర్, ఆగస్టు14: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ మెయిన్ రోడ్లోని కెనరా బ్యాంక్ సర్కిల్ కార్యాలయంలో ప్రతిభ గల విద్యార్థులైన ఎస్సీ, ఎస్టీ బాలికలకు బుధవారం స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ రవివర్మ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ ఏడాది జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన 1512 మంది ఎస్సీ, ఎస్టీ బాలికలకు సమారు రూ.60లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. మల్లికార్జున రెడ్డి, ఏపీ షెడ్యూల్డ్ కులాల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కె.కృష్ణవేణి, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ పి.రవివర్మ చేతుల మీదగా విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను అందజేశారు. బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

కొణపర్తి మృతికి ఎంపీ సంతాపం



వన్‌టౌన్, ఆగస్టు 14: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్, 53వ డివిజన్ కార్పొరేటర్ అప్పాజీరావులు బుధవాకం కోమల విలాస్ సెంటర్‌లో ఉంటున్న టీడీపీ సీనియర్ నాయకుడు కొణపర్తి కోటేశ్వరరావు (75) భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ కోటేశ్వరరావు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

పున్నమి ఘాట్‌లో రక్తదాన శిబిరం

వన్‌టౌన్, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం భవానీపురం పున్నమిఘాట్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ టూరిజం విజయవాడ డివిజనల్ మేనేజర్ చైతన్య మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల ఎందరో ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. రక్తదానం చేసిన వారికి పండ్లు, కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు. బరంపార్క్ మేనేజర్ శ్రీనివాసరావు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ పొదుపు పథకాలను వినియోగించుకోండి

విజయవాడ హెడ్ పోస్టాఫీస్ సీనియర్ పోస్టల్ మేనేజర్ రావూరి ఫణిప్రసాద్



ప్రసంగిస్తున్న రావూరి ఫణిప్రసాద్

వన్‌టౌన్, ఆగస్టు 14: పోస్టాఫీస్ పొదుపు పథకాలను వినియోగించుకోవాలని విజయవాడ హెడ్ పోస్టాఫీస్ సీనియర్ పోస్టల్ మేనేజర్ రావూరి ఫణిప్రసాద్ అన్నారు. పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ ఐసీసీ విభాగ ఆధ్వర్యంలో బుధవారం పోస్టాఫీస్ పొదుపు పథకాలపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మహిళలకు సంబంధించిన పథకాలను వివరించారు. డాక్టర్ ఎ. రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు సి.ఎ చిట్టా అమరసుధీర్, కె. రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. పతంజలి శాస్త్రి, డాక్టర్ అక్బర్, వి. నవ్యశ్రీ, సమన్వయకర్తలు ప్రియాంక, అనూష, సురేష్, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

దోమతెరలు పంపిణీ

పాయకాపురం, ఆగస్టు 14 : రాజీవ్‌నగర్‌లోని ఆరోగ్య కేంద్రంలో బుధవారం బాలింతలకు, గర్భిణులకు దోమతెరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన 50 మంది బాలింతలు, గర్భిణులకు దోమతెరలు అందజేశారు. తెనాలి డబుల్ హార్స్ మినపగుళ్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

GOVERNMENT OF INDIA
(MINISTRY OF RAILWAYS)
(RAILWAY BOARD)
NOTIFICATION
Secunderabad, 5th August, 2024

Rc. No. 149 /2024-F **Date 13-08-2024**

S.O. ……(E) - In exercise of powers conferred by sub-section (1) of section 20-A of the Railways Act,1989 (24 of 1989) (hereinafter referred to as the said Act) the Central Government, after being satisfied that for the public purpose, the land, the brief description of which is given in the Schedule below, is required for the purpose of execution, maintenance, management and operation of the Special Railway Project namely "Doubling of Railway line between Guntur and Bibinagar Stations" in the district of Palnadu in the State of Andhra Pradesh hereby declares its intention to acquire such land.

Any person interested in the said land may, within a period of thirty from the date of publication of this notification in the Official Gazette, raise objections to the acquisition of such land for the aforesaid purpose under sub-section (1) of section 20-D of the said Act.

Every such objection shall be made to the Competent Authority, namely, Revenue Divisional Officer, Sattenapalli in writing and shall set out the grounds thereof and the Competent Authority shall give the objector an opportunity of being heard, either in person or by a legal practitioner, and may, after hearing all such objections and after making such further enquiry, if any as the competent authority thinks necessary, by order, either allow or disallow the objections.

Any order made by the Competent Authority under sub-section (2) of section 20-D of the said Act shall be final.

The land plans and other details of the land covered under this notification are available and can be inspected by the interested person at the aforesaid office of the Competent Authority. Compensation will be awarded as per The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Act No.30 of 2013)

SCHEDULE

Brief description of the land to be acquired with or without structure for the Special Railway Project namely "Doubling of Railway line between Guntur and Bibinagar Stations" in Sattenapalli division in the district of Palnadu in the State of Andhra Pradesh.

Sl. No.	Name of the District	Name of the Mandal	Name of the Village	Sl. No.	Sy No.	Extent in Ac-Cents	Extent in Hectars
1	2	3	4	5	6	7	8
1	Palnadu	Sattena palli	Dhulipalla	1	663	0.30	0.122
				2	598	0.82	0.332
				3	596/B	0.03	0.012
				4	596/A	0.02	0.008
				5	595/B	1.01	0.409
				6	662	0.13	0.053
				7	584	0.34	0.138
				8	660	0.11	0.045
				9	659	0.22	0.089
				10	585/B	0.72	0.292
				11	658	0.20	0.081
				12	657	0.43	0.174
				13	579/B	0.13	0.053
				14	578/B	0.01	0.004
				15	567/B	0.06	0.024
				16	656	0.45	0.182
				17	559/B	0.09	0.036
				18	649	0.01	0.004
				19	648	0.45	0.182
				20	647	0.26	0.105
				21	74/B	0.09	0.036
				22	75/B	0.10	0.041
				23	80	0.12	0.049
				24	79	0.21	0.085
				25	77/B	0.05	0.020
				26	76/B	0.01	0.004
				27	646	0.09	0.036
				28	105/2B	0.05	0.020
				29	645	0.52	0.211
				30	644	1.00	0.405
				31	643	0.86	0.348
				32	123/B	0.33	0.134
				33	642	0.43	0.174
				34	140/B	0.59	0.239
				35	641	0.24	0.097
				36	141	0.01	0.004
				37	143/B	0.34	0.138
				38	144/B	0.37	0.150
				39	145/B	0.64	0.259
				40	138/B	0.47	0.190
				41	137/B	0.06	0.024
				Sub Total		**12.36**	**5.004**
2	Palnadu	Sattena palli	Kankanala palli	1	248/B	0.46	0.186
				2	278	0.33	0.134
				3	277	0.72	0.292
				4	249/B	0.03	0.012
				5	276	0.03	0.012
				6	249/A	0.56	0.227
				7	250/A	1.15	0.466
				8	233	0.53	0.215
				9	234/A	0.05	0.020
				10	227/A	0.05	0.020
				11	226/A	0.26	0.105
				12	223/A	0.01	0.004
				13	222/A	0.02	0.008
				14	207/A	0.10	0.041
				15	158/A	0.01	0.004
				16	157	0.01	0.004
				17	155/A	0.38	0.154
				18	272	0.11	0.045
				19	271	0.25	0.101
				20	270	0.55	0.223
				21	165/A	0.05	0.020
				22	161/A	0.68	0.275
				23	296	0.81	0.328
				24	162/A	0.57	0.231
				25	152	0.12	0.049
				26	163	0.12	0.049
				Sub Total		**7.96**	**3.224**
3	Palnadu	Sattena palli	Sattena palli	1	384	1.29	0.522
				2	92	0.18	0.073
				3	91/A	0.03	0.012
				4	90/A	0.07	0.028
				5	383	1.91	0.774
				6	96/A	0.01	0.004
				7	382	1.41	0.571
				8	381	1.10	0.446
				9	76-A	0.27	0.109
				10	380	0.89	0.360
				11	75/A	0.39	0.158
				12	78/A	0.08	0.032
				13	63/A	0.05	0.020
				14	379	0.43	0.174
				15	58/A	1.03	0.417
				16	59	0.05	0.020
				17	60/A	0.11	0.045
				18	52/A	0.04	0.016
				19	208/A	0.10	0.039
				20	220	0.10	0.041
				21	378	0.15	0.061
				22	377	0.68	0.275
				23	218/A	0.45	0.182
				24	213/A	0.07	0.028
				25	212	0.46	0.186
				26	211	0.38	0.154
				27	212	0.12	0.049
				28	209/A	0.07	0.028
				29	277/A	0.34	0.138
				30	276	1.17	0.474
				31	278/A	0.24	0.097
				32	274/A	1.22	0.494
				33	275	0.54	0.219
				34	269/A	1.42	0.575
				35	373	0.02	0.008
				36	264/A	0.19	0.077
				37	372	0.06	0.024
				38	304/A	0.03	0.012
				Sub Total		**17.15**	**6.946**
4	Palnadu	Sattena palli	Bhima varam	1	32/A	0.05	0.020
				2	37/A	0.01	0.004
				3	35	0.01	0.004
				4	59/A	0.10	0.041
				5	311	0.26	0.105
				6	60/A	0.02	0.008
				7	310	0.39	0.158
				8	309	0.28	0.113
				9	81/A	0.03	0.012
				10	308	0.30	0.122
				11	90/5A	0.36	0.146
				12	90/4	0.12	0.049
				13	90/3A	0.43	0.174
				14	307	0.03	0.012
				15	94/A	0.03	0.012
				16	93/A	1.24	0.502
				17	113/A	0.05	0.020
				18	114/A	0.04	0.016
				19	119	0.65	0.262
				20	108/A	0.66	0.267
				21	106/A	0.07	0.028
				Sub Total		**5.13**	**2.078**
5	Palnadu	Sattena palli	Abburu	1	9/A	1.14	0.462
				2	3/A	0.01	0.004
				3	4-A	0.15	0.061
				4	6/A	0.12	0.049
				5	5/A	0.13	0.053
				6	13/A	0.49	0.198
				7	14/A	0.04	0.016
				Sub Total		**2.08**	**0.840**
6	Palnadu	Sattena palli	Gudipudi	1	415-A	0.09	0.036
				2	511	0.03	0.012
				3	510	0.03	0.012
				4	413/A	0.01	0.004
				5	118/A	0.01	0.004
				6	95/A	0.13	0.053
				7	94/A	0.34	0.138
				8	93/A	0.69	0.279
				9	501	0.01	0.004
				10	500	0.14	0.057
				11	499	0.53	0.215
				12	88/A	0.14	0.057
				13	498	0.69	0.279
				14	89/A	0.10	0.041
				15	497	0.13	0.053
				16	11/A	0.32	0.130
				17	2/A	0.54	0.218
				18	15/3-A	0.19	0.077
				19	15/2-A	0.06	0.024
				20	1/A	0.03	0.012
				21	958/14A	0.01	0.004
				Sub Total		**4.22**	**1.709**
7	Palnadu	Bellam konda	Bellam konda	1	229	2.08	0.842
				2	228	2.38	0.964
				3	750	0.08	0.032
				4	227	2.93	1.187
				5	226	1.18	0.478
				6	224/A	0.45	0.182
				7	225/A	0.59	0.239
				8	752	0.74	0.300
				9	210/A	0.03	0.012
				10	753	0.09	0.036
				11	227	0.80	0.324
				12	211/A	0.37	0.150
				Sub Total		**11.73**	**4.751**
8	Palnadu	Peda kurapadu	Lingam guntla	1	87/B	0.20	0.081
				2	88/B	0.42	0.170
				3	93/B	0.33	0.134
				4	94/B	0.29	0.117
				5	95/A	1.60	0.648
				6	416	0.12	0.049
				7	98/B	0.38	0.154
				8	97/A	1.56	0.632
				9	111/B	0.05	0.020
				10	143/A	0.24	0.097
				11	142	0.29	0.117
				12	141/A	1.09	0.441
				13	140	0.28	0.113
				14	139-A	0.11	0.045
				15	134/A	0.04	0.016
				16	133-A	0.04	0.016
				17	419	0.20	0.082
				18	133/B	0.08	0.032
				19	132-A	0.56	0.227
				20	36/B	0.10	0.041
				21	33	0.14	0.057
				22	34/A	0.95	0.385
				23	32	0.05	0.020
				24	31/A	0.49	0.198
				25	37/A	0.02	0.008
				26	30	0.02	0.008
				27	29-A	0.86	0.348
				28	29/B	0.04	0.016
				29	205/A	0.05	0.020
				30	204	0.02	0.008
				31	206/B	0.40	0.162
				32	208/B	0.07	0.028
				33	209/B	1.05	0.425
				34	423	0.08	0.032
				35	212/B	0.09	0.036
				36	345	0.04	0.016
				37	344	0.11	0.045
				38	424	0.09	0.036
				Sub Total		**12.54**	**5.080**
				1	883/B	0.05	0.020
				2	409/B	0.41	0.166
				3	410/B	1.97	0.798
				4	411	0.46	0.186
				5	422/B	0.60	0.243

(మిగతా 11వ పేజీలో)



'భద్రత' కోసం వైద్యుల నిరసన

'ప్రభుత్వాస్పత్రిలో ప్రమాదకర పరిస్థితుల్లో ఉంది రోగులు కాదు. చికిత్స అందించే వైద్యులే' అంటూ రాష్ట్రంలో జూనియర్ వైద్యులు ఆందోళనకు దిగారు. వైద్యులకు రక్షణ కల్పించే సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ ఫర్ డాక్టర్స్ చట్టం అమల్లోకి వచ్చేంత వరకు తమ నిరవధిక ఆందోళన విరమించేది లేదని నినదించారు. ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్(ఆబ్జుడా) ఆధ్వర్యంలో మూడో రోజు కూడా జూనియర్ వైద్యులు ఆందోళన కొనసాగించారు. కోల్‌కతాలో పీజీ ట్రైనీ విద్యార్థిని హత్యాచారం కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, జూనియర్ డాక్టర్ల రక్షణకు కేంద్రం సీపీఏ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరులో జూనియర్ డాక్టర్లు చేస్తున్న నిరసన కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యుల సంఘం (జీడీఏ) జీజీహెచ్/జీఎంసీ శాఖ ప్రతినిధులు జూడాల శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ వై కిరణ్‌కుమార్ జూడాలకు మద్దతు తెలిపారు.

కొడుకు కోసం అప్పులు..
తీర్చలేక దంపతుల బలవన్మరణం

- చదువు, ఉద్యోగం కోసం 2కోట్లకు పైగా రుణం
- కర్నూలు జిల్లాలో ఘోరం!




ఉమామహేశ్వరరెడ్డి, ప్రశాంతి (ఫైల్)

వెలుగోడు, ఆగస్టు 14: ఆ దంపతులు ఒకప్పుడు పరువు ప్రతిష్ఠలతో బాగా బతికారు. ఎనిమిదిన్నర ఎకరాల సొంత భూమిని సాగు చేస్తూ ఒక్కగానొక్క కుమారుడిని బాగా చదివించుకోవాలన్నారు. చదువు కోసం కుమారుడు అడిగినంత డబ్బు ఇస్తూ బాగా చదివించారు. చివరికి కొడుకు ఉద్యోగం కోసం అంటూ అడిగినంత డబ్బు ఇచ్చారు. ఇలా రూ.2.40 కోట్ల దాకా అప్పులు చేశారు. చివరికి చేసిన అప్పులు తీర్చలేక.. రుణదాతల ఒత్తిళ్లు తట్టుకోలేక బుధవారం ఆత్మహత్య చేసుకున్నారు. నంద్యాల జిల్లా వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన ఉమామహేశ్వర రెడ్డి(45), ఆయన భార్య ప్రశాంతి(40)ల విషాదాంతమిది. పోలీసుల కథనం మేరకు.. అబ్దుల్లాపురానికి చెందిన ఉమామహేశ్వర రెడ్డి, ఆయన భార్య ప్రశాంతి కుటుంబానికి ఎనిమిదిన్నర ఎకరాల పొలం ఉంది. వారి ఏకైక కుమారుడు నితిన్ కుమార్‌రెడ్డి చదువు కోసం, అనంతరం ఉద్యోగం కోసం రూ.2.40 కోట్ల దాకా అప్పులు చేశారు. వాటిని సకాలంలో తీర్చకపోవడంతో రుణదాతల నుంచి ఒత్తిళ్లు అధికమయ్యాయి. దీంతో వారు కొద్దిరోజులు గ్రామం వదిలి వెళ్లిపోయారు. తమ పరువు ప్రతిష్ఠలకు భంగం కలగకుండా గ్రామంలోని 5 ఎకరాల పొలంతో పాటు ఇంటిని విక్రయించి రూ.1.20 కోట్ల అప్పులు తీర్చి గ్రామానికి చేరుకున్నారు. ఉన్న ఇంటిని అమ్ముకోవడంతో అక్కడి నుంచి వెలుగోడుకు చేరుకున్నారు. అయినప్పటికీ రుణదాతల నుంచి ఒత్తిళ్లు అధికం కావడంతో మిగిలిన మూడున్నర ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టారు. ఈ సమయంలో బుధవారం తెల్లవారుజామున సొంత పొలానికి వెళ్లిన దంపతులు పంటలకు వినియోగించే క్రిమి సంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్, వెలుగోడు ఎస్ఐ భూపాలుడు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి తండ్రి వెంకటేశ్వరరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. ఇదిలా ఉండగా అప్పులు ఇచ్చిన వాళ్ల నుంచి ఒత్తిళ్లతో పాటు ఇటీవలి కాలంలో వారు ఎదుర్కొన్న ఆర్థిక సమస్యలపై ఓ ఉత్తరాన్ని రాసి బంధువులకు వాట్సాప్ ద్వారా పంపారు.

నివాస ధ్రువీకరణ ఉంటే దరఖాస్తులు స్వీకరించండి

- కాళోజీ హెల్త్ వర్సిటీకి టీ హైకోర్టు ఆదేశాలు
- బయట రాష్ట్రాల్లో ఇంటర్ చదివిన స్థానికులకు తాత్కాలిక ఊరట

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కాకుండా బయట రాష్ట్రాల్లో ఇంటర్ చదివిన స్థానిక విద్యార్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు నివాస ధ్రువీకరణ పత్రం ఉన్న పిటిషనర్ విద్యార్థుల ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రొవిజనల్‌గా స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం, కాళోజీ హెల్త్ యూనివర్సిటీలకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అయితే ఇవి మధ్యంతర ఉత్తర్వులు మాత్రమేనని, ఈ ఉత్తర్వుల ఆధారంగా పిటిషనర్‌లకు ఎలాంటి హక్కులు దఖలు పడదని స్పష్టం చేసింది. దరఖాస్తులకు చివరి తేదీ ఆగస్టు 15 (గురువారం) కాబట్టి ఈ మధ్యంతర ఆదేశాలు ఇస్తున్నట్లు పేర్కొంది. ప్రభుత్వానికి చెందిన కాంపిటెంట్ అథారిటీ జారీచేసిన నివాస ధ్రువీకరణ పత్రం ఆధారంగా స్థానికత నిర్ధారించాలని గతంలో ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిందని గుర్తు చేసింది. ఆ తీర్పు ఆధారంగా పిటిషనర్‌ల నివాస ధ్రువీకరణ పత్రంతో కౌన్సెలింగ్ దరఖాస్తులు స్వీకరించాలని పేర్కొంది. ఎంబీబీఎస్, బీడీఎస్ మెడికల్ కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా ప్రవేశాల్లో స్థానికతపై జూలై 19న జారీచేసిన జీవో 33ను సవాల్ చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వాటిని విచారించిన జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం బుధవారం ఈ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.



రేపే నింగిలోకి ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్

భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-08తో రోదసిలోకి

నేడు షార్‌లో మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశం

సూళ్లూరుపేట, ఆగస్టు 14: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి శుక్రవారం ఉదయం 9.17 గంటలకు ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్‌ను ప్రయోగించనుంది. ఈ రాకెట్ ద్వారా ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపనున్నారు. రాకెట్ మూడు దశల అనుసంధానం అనంతరం శిఖర భాగాన ఉపగ్రహాన్ని అమర్చే ప్రక్రియను శాస్త్రవేత్తలు పూర్తి చేశారు. ప్రయోగానికి సంబంధించిన మిషన్ రెడీనెస్ రివ్యూ(ఎంఆర్ఆర్) సమావేశం గురువారం షార్‌లో జరగనుంది. ఇందులో ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ సమయంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఎంఆర్ఆర్ అనంతరం లాంచింగ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశమై ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. 175.5 కిలోల బరువు గల భూ పరిశీలన ఉపగ్రహాన్ని ఎస్ఎస్ఎల్వీ-డీ 3 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనున్నారు. షార్‌లోని ప్రథమ ప్రయోగ వేదిక నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది.

జగన్‌కు ప్రజాభిప్రాయం బోధపడలేదు

- ఆయనో పెద్ద గోబెల్స్ రెడ్డి: వర్ల



అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): 'జగన్‌రెడ్డి పెద్ద గోబెల్స్ రెడ్డి. 11 సీట్లకు పరిమితమైనా ఆయనకు ఇంకా ప్రజాభిప్రాయం బోధపడలేదు' అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య అన్నారు. బుధవారం టీడీపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 'మళ్లీ అధికారం కోసం కుట్రలు, కుతంత్రాలు, దుర్మార్గపు దుష్ట ఆలోచనలు చేస్తున్నారు. ఆ కుట్రలో భాగమే పత్తికొండలో శ్రీనివాసులు అనే టీడీపీ నాయకుడి దారుణ హత్య. రాష్ట్రంలో కొన్ని హత్యలు చేయించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని చెప్పాలని జగన్ కుట్ర చేస్తున్నారని జనం కోడై కూస్తున్నారు. పోయిన అధికారాన్ని ఎలాగైనా తిరిగి పొందాలని తపన పడుతున్నారు. కుట్రలతో జనాలను చంపి శాంతి భద్రతలు లేవని చెప్పడానికి యత్నిస్తున్నారు. ఇంటెలిజెన్స్ అలెర్ట్ అయ్యి కుట్రను బహిర్గతం చేసి రాష్ట్రంలో ఒక్క మర్డర్ కూడా జరగకుండా చూడాలి. జగన్ ఇంటిపై నిఘా పెట్టాలి. ఆయనేం చేయబోతున్నాడో, ఎవరెవర్ని కలవబోతున్నాడో, దుర్మార్గపు ఆలోచనలను ఎప్పటికప్పుడు కనిపెట్టాలి' అని డిమాండ్ చేశారు.

మహిళా మార్టుల వ్యాపారాభివృద్ధికి చర్యలు

- సెర్ప్ సమీక్షలో మంత్రి కొండపల్లి ఆదేశాలు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుతమున్న 51 వెలుగు మహిళా మార్టులు అత్యంత ప్రగతిశీలంగా వ్యాపారాభివృద్ధి కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. బుధవారం సెర్ప్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. 'స్వయం సహాయక సంఘాలను చిన్న, సూక్ష్మ వ్యాపార సంస్థలు గాను, మండల సమాఖ్యలను చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. వెలుగు కార్యకలాపాలను మెరుగుపరిచి అభివృద్ధి పథంలో పయనింపచేయాలి' అని ఆదేశించారు. సమీక్షలో సీఈఓ వీరపాండ్యన్, డైరెక్టర్లు, అదనపు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ అవార్డులకు రాష్ట్ర స్థాయి కమిటీ

అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గురుపూజోత్సవం రోజున ఉత్తమ టీచర్లకు ఇచ్చే అవార్డుల ఎంపిక కోసం పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర స్థాయి కమిటీని నియమించింది. ఈ కమిటీకి మానవ వనరుల అభివృద్ధి మంత్రి చైర్మన్‌గా ఉంటారు. వైస్ చైర్మన్‌గా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, కన్వీనర్‌గా ఆ శాఖ డైరెక్టర్, సభ్యులుగా ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, మాజీ ఎమ్మెల్సీ రామసూర్యారావు ఉన్నారు. డీఈవోలు ఇచ్చే జాబితాల నుంచి ఎస్ఎఫ్‌టీడబ్ల్యూ ఇతర టీచర్లు సిఫారసు చేసే అవార్డులకు ఉత్తమ టీచర్లను ఎంపిక చేస్తారు.

ముంపు ప్రాంతాలను గుర్తించండి

» పోలవరం ప్రాజెక్టు అథారిటీకి కేంద్రం లేఖ

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేస్తే.. కిన్నెరసాని, ముర్రేడువాగుల ప్రవాహానికి ప్రతిబంధకాలు ఏర్పడి, ఆ వరదతో ముంపు సమస్య ఉంటుందని, ముంపు ప్రాంతాలను తక్షణమే గుర్తించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో దాఖలైన కేసులో పీపీఏ చీఫ్ ఇంజనీర్‌కు జలశక్తి శాఖకు చెందిన నీటివనరుల విభాగం లేఖ రాసింది. దీనికోసం తెలంగాణ అధికారులతో సంప్రదింపులు చేసి, ముంపు ప్రాంతాలను గుర్తించే ప్రక్రియను వేగిరం చేయాలని స్పష్టం చేసింది. ఏపీ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, టీ-అధికారులతో కలిసి, ముంపు ప్రాంతాలను డీమార్కేషన్(గుర్తించాలి) చేయాలని నిర్దేశించింది.

గెస్ట్ ఫ్యాకల్టీ సేవలు రెన్యువల్

» పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు

అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీ సేవలను రెన్యువల్ చేసేందుకు అనుమతిస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 846 మందిని కొనసాగించేందుకు, 274 మందిని కొత్తగా తీసుకునేందుకు అనుమతిచ్చారు. వారికి గంటకు రూ.150 చొప్పున లేదా నెలకు గరిష్ఠంగా రూ.10 వేలు పారితోషికంగా చెల్లిస్తారు.

ఆన్‌లైన్‌లో హజ్ యాత్రకు దరఖాస్తులు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): హజ్ యాత్ర 2025కి మైనార్టీ సంక్షేమ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఆసక్తిగలవారు సెప్టెంబరు 9లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రానికి చెందిన ముస్లిం సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ యాత్రకు వయోపరిమితి లేదని పేర్కొన్నారు. శిశువులకు ప్రయాణం ఉచితం కాదని, విమాన చార్జీలో 10 శాతం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 2 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దరఖాస్తుదారుడిని వయోజన యాత్రికుడిగా పరిగణిస్తామని తెలిపారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా హజ్‌కు అర్హత జీవిత కాలంలో ఒక్కసారే ఉంటుందని తెలిపారు. మెహ్రమ్ లేకుండా కేటగిరీలో, 45 ఏళ్ల లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలు నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళల సమూహాల్లో ప్రయాణించడానికి నిబంధనల ప్రకారం అనుమతిస్తామని మంత్రి వెల్లడించారు. హజ్ యాత్ర 2025లో ఒక యూనిట్‌కు కనీసం ఒకరు, గరిష్ఠంగా ఐదుగురు పెద్దలు, ఇద్దరు శిశువులు ఉండవచ్చని తెలిపారు. ఎంపికైన హజ్ యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు www.hajcommittee.gov.in/www,apstatehajcommittee.comలో ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని మంత్రి వెల్లడించారు. సందేహాల నివృత్తి, సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబరు 1800-4257873,



ఐనవోలు రెవెన్యూ పరిధిలో బయటపడ్డ డ్రెయినేజీ, వాటర్ పైపులు



రాజధానిలోని నేలపాడు హైకోర్టు చుట్టుపక్కల తొలగించిన ముళ్ల కంప చెట్లు

జోరుగా జంగిల్ క్లియరెన్స్

- » రాజధాని నగరానికి కొత్తరూపు
- » 24వేల ఎకరాలు కంపచెట్లతో అడవిలా..
- » 29 గ్రామాల్లో వందలాది ఎక్స్‌కవేటర్లతో పనులు
- » బయటపడుతున్న రోడ్లు, హద్దురాళ్లు, సైన్ బోర్డులు
- » రహదారులు, అంతర్గత రోడ్లకు మెల్లగా పూర్వకళ
- » రాజధాని గ్రామాల్లో సందడి

తుళ్లూరు/గుంటూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కాంట్రాక్టు సంస్థ కంపచెట్ల తొలగింపు పనిని యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తోంది. ఈ నెల 7న ప్రారంభమైన పనులు శరవేగంగా సాగడంతో రాజధాని రూపురేఖలు మారుతున్నాయి. రాజధాని 29 గ్రామాల పరిధిలో రైతులు త్యాగం చేసిన భూములు 34 వేల ఎకరాలు కాగా, ప్రభుత్వ భూములతో కలుపుకుని మొత్తం 58వేల ఎకరాలున్నాయి. గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనా నిర్వాకం కారణంగా ఇందులో 24వేల ఎకరాలు కంపచెట్లతో అడవిలా మారిపోయింది. దీంతో ఈ మొత్తం జంగిల్‌ను తొలగించడానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.36.50 కోట్లతో పనులు ప్రారంభించింది. ఈ కాంట్రాక్టును ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ సొంతం చేసుకుంది. రాజధాని



ముళ్ల కంపలు తొలగించడంతో దర్శనమిచ్చిన ఈ-6 రోడ్డు వివరాల బోర్డు

పరిధిలోని 29 గ్రామాలను 250 జోన్లుగా విభజించి కంపచెట్ల తొలగింపు పనులు ప్రారంభించింది. వీటిలో వందలాది పొక్లెయినర్లతో, కార్మికులతో పనులు సాగుతున్నాయి.

చిత్తశుద్ధితో వేగంగా పనులు..

ఈనెల 7వ తేదీన జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించే రోజున జోరు వర్షం కురిసింది. అయినప్పటికీ లెక్క చేయక పురపాలక మంత్రి పొంగూరి నారాయణ పనులు ప్రారంభించారు. తద్వారా రాజధాని అభివృద్ధి పట్ల తమ చిత్తశుద్ధిని తెలియజెప్పారు. అదే స్ఫూర్తితో కంపచెట్ల తొలగింపు పనులు సాగుతున్నాయి. రోజూ పదుల సంఖ్యలో ఎక్స్‌కవేటర్లు, వందల సంఖ్యలో కార్మికులు, కూలీలు కంపచెట్ల తొలగింపు కోసం రాజధాని గ్రామాలకు వస్తున్నారు. దీంతో రాజధాని గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో పనులు ప్రారంభమవగా, కోర్ క్యాపిటల్ పరిధిలోని మందడం, తుళ్లూరు, రావిపూడి, నేలపాడు, శాఖమూరు, ఐనవోలు, వెంకటపాలెం, మల్కాపురం, నెక్కల్లు, అనంతవరం, దొండపాడు, బోరుపాలెం, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం గ్రామాల్లో పనులు వేగంగా సాగుతున్నాయి. పనులు మొదలైన తరువాత రెండు మూడు రోజులు వర్షాలు పడడం, స్థలాలు బురదతో నిండిపోవడంతో కంపచెట్ల తొలగింపు కొంత మందకొడిగా సాగింది. రెండు మూడు రోజులుగా వాతావరణం పొడిగా వుండడంతో పనుల్లో వేగం పెరిగింది. వాతావరణం గనుక సహకరిస్తే అనుకున్న సమయానికి కంపచెట్ల తొలగింపు పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు.

బయట పడుతున్న రోడ్లు, హద్దు రాళ్లు, సైన్ బోర్డులు

రాజధానిలో కంపచెట్లు తొలగించడంతో మొత్తం ప్రాంతమంతా మైదానంలా చదునుగా కనిపిస్తోంది. చెట్ల మధ్యలో ఇప్పటి వరకూ కనిపించకుండా పోయిన హైకోర్టు భవనం ఇప్పుడు ఠీవీగా దర్శనమిస్తోంది. ఉద్యోగుల కోసం నిర్మించిన ఆకాశ హర్మ్యాలు అందంగా కనిపిస్తున్నాయి. కంపచెట్లు కమ్మేసి మూసుకుపోయిన రాజధాని రహదారులు, అంతర్గత రోడ్లు మెల్లగా పూర్వ కళ సంతరించుకుంటున్నాయి. చెట్ల మధ్య కనిపించకుండా పోయిన సైన్‌బోర్డులు, రైతుల రిటర్నబుల్ ప్లాట్ల హద్దురాళ్లు ఇప్పుడు బయటపడుతున్నాయి. దీంతో రైతుల్లో ఒకింత ఆనందం కనిపిస్తోంది.

19 నుంచి ఇంజనీరింగ్ మూడో విడత కౌన్సెలింగ్

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్‌లో అడ్మిషన్లకు మూడోవిడత కౌన్సెలింగ్ నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖ నిర్ణయించింది. ఈ నెల 19 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభించనుంది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 19 నుంచి 21 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. 20 నుంచి 22లోగా ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలి. 23న ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉంటుంది. 26న సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు 26 నుంచి 30లోగా విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టు చేయాలి.

సమాజంలో అంతరాలు తొలగాలి

» రాష్ట్రపతి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 14: సామాజిక ప్రజాస్వామ్యం సాధన దిశగా దేశం పురోగతి సాధిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిప్రాయపడ్డారు. దేశంలోని ప్రజలందర్నీ కలుపుకొనేలా స్పష్టమైన ప్రయత్నాలు జరగాలని ఆకాంక్షించారు. సమానత్వ సాధనకు అడ్డంకిగా ఉన్న గొప్ప, తక్కువ అనే సామాజిక సోపానాలను తొలగించాల్సి ఉందని సూచించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగించారు. రాజకీయ ప్రజాస్వామ్యం విషయంలో దేశం క్రమేణా అభివృద్ధి చెందుతోందని, ఇది సామాజిక ప్రజాస్వామ్య సాధనకు అద్దం పడుతోందని తెలిపారు. సామాజిక న్యాయం సాధన దిశగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. భిన్నత్వం, బహుళత్వమే దేశానికి బలమని, అందువల్ల అందర్నీ కలుపుకొని పోవాల్సి ఉందని చెప్పారు. భారత దేశం త్వరలోనే ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా పేరు పొందనుందని ముర్ము అన్నారు.

పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్‌తో జెండా ఆవిష్కరణ

అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ ద్వారా నిర్వహించాలని స్పష్టం చేస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఎస్ఎంసీ అందుబాటులో లేకపోతే ప్రధానోపాధ్యాయులు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో డీఈవోలు జెండా ఆవిష్కరించాలన్నారు.

(10వ పేజీ తరువాయి)

9	Palnadu	Pedakura padu	Pedakura padu	6	413	0.34	0.138
				7	971	0.86	0.348
				8	421/C	0.21	0.085
				9	972	0.60	0.243
				10	420/B	0.53	0.215
				11	973	0.16	0.065
				12	417	0.32	0.130
				13	974	0.33	0.134
				14	438/B	0.03	0.012
				15	338/B	0.03	0.012
				16	975	0.26	0.105
				17	333/B	0.96	0.389
				18	330-B	2.29	0.927
				19	323	0.34	0.138
				20	324/B	0.33	0.134
				21	322/B	0.07	0.028
				22	319/B	0.02	0.008
				Sub Total		**11.18**	**4.526**
10	Palnadu	Pedakura padu	China makkena	1	48	0.02	0.008
				2	49	0.51	0.207
				3	50	0.15	0.061
				Sub Total		**0.68**	**0.276**
11	Palnadu	Rajupalem	Chowtapa payapalem	1	27	0.32	0.130
				2	40	1.01	0.409
				3	38	0.35	0.142
				4	28	0.55	0.223
				5	41	0.70	0.284
				6	37	0.26	0.105
				7	36	0.23	0.093
				8	42	0.95	0.385
				9	31	0.53	0.215
				10	33	0.24	0.097
				11	34	0.25	0.101
				12	43	0.93	0.377
				13	81	0.43	0.174
				14	82	0.28	0.113
				15	87	0.01	0.004
				16	88	0.10	0.041
				17	80	0.09	0.036
				18	77	0.93	0.377
				19	83	0.19	0.077
				20	85	0.10	0.041
				21	76	1.12	0.454
				22	132	1.00	0.405
				23	133	0.98	0.397
				24	124	0.48	0.194
				25	125	0.43	0.174
				26	126	0.05	0.020
				27	119	0.53	0.215
				28	121	0.56	0.227
				29	122	0.09	0.036
				Sub Total		**13.69**	**5.544**
12	Palnadu	Rajupalem	Reddy gudem	1	56/B	0.21	0.085
				2	56/A	0.31	0.126
				3	246	0.05	0.020
				4	54/A	0.19	0.077
				5	247	0.47	0.190
				6	248	1.16	0.470
				7	48/A	0.04	0.016
				8	455	0.67	0.271
				9	15/B	0.02	0.008
				10	456	0.64	0.259
				11	457	0.28	0.113
				12	7/A	0.31	0.126
				13	3/A	0.17	0.069
				14	33/A	0.21	0.085
				15	34/A	0.29	0.117
				16	36/A	0.03	0.012
				17	38/A	0.06	0.024
				18	39	0.04	0.016
				19	40/A	0.14	0.057
				20	42/A	0.15	0.061
				21	460	0.08	0.032
				22	461	0.53	0.215
				23	48/A	0.30	0.122
				24	60/A	0.38	0.154
				25	59/A	0.51	0.207
				26	61/A	0.42	0.170
				27	175	0.18	0.073
				28	463	0.38	0.154
				29	61/B	0.02	0.008
				30	77	0.09	0.036
				31	76/B	0.05	0.020
				32	75	0.04	0.016
				33	464	0.95	0.385
				34	74/B	0.17	0.069
				35	73/B	0.02	0.008
				36	86	0.11	0.045
				37	465	0.48	0.194
				38	466	0.76	0.308
				39	467	1.17	0.474
				40	100/B	0.03	0.012
				41	468	0.68	0.275
				42	104/B	0.37	0.150
				43	105/B	0.05	0.020
				Sub Total		**13.22**	**5.352**
13	Palnadu	Rajupalem	Kubadh puram	1	36/B	0.31	0.126
				2	66/B	0.30	0.122
				3	65/B	0.39	0.158
				4	64/B	0.76	0.308
				5	62/B	0.79	0.320
				6	63/B	0.41	0.166
				7	62/A	0.06	0.024
				8	374	0.02	0.008
				9	61/A	0.22	0.089
				10	61/B	0.04	0.016
				11	119	0.40	0.162
				12	120	0.25	0.101
				13	121	0.28	0.113
				14	60	0.01	0.004
				15	119/A	0.02	0.008
				16	375	0.07	0.028
				17	123	0.43	0.174
				18	124/B	0.07	0.028
				Sub Total		**4.83**	**1.956**
14	Palnadu	Rajupalem	Rajupalem	1	182	0.13	0.053
				2	200/A	0.06	0.024
				3	199/B	1.15	0.466
				4	200-A	0.05	0.020
				5	176/A	0.12	0.049
				6	198/A	0.01	0.004
				7	173	0.36	0.146
				8	236	0.03	0.012
				9	207/B	0.06	0.024
				10	210/B	0.09	0.036
				11	211/B	0.69	0.279
				12	237	0.14	0.057
				13	238	0.14	0.057
				14	212/B	0.27	0.109
				15	213	0.26	0.105
				16	239	0.84	0.340
				17	198/C	0.11	0.045
				18	181/B	0.13	0.053
				19	180/B	0.14	0.057
				20	240	0.06	0.024
				21	176/B	0.09	0.036
				22	175/B	0.29	0.117
				23	181/A	0.46	0.186
				24	180/A	0.16	0.065
				25	176/A	0.08	0.032
				26	175/A	0.21	0.085
				27	174/B	0.51	0.207
				28	241	0.11	0.045
				29	173/B	0.18	0.073
				30	242	0.04	0.016
				31	173/A	0.16	0.065
				32	172/A	0.36	0.146
				33	172/B	0.49	0.198
				34	169	0.43	0.174
				35	168/A	0.19	0.077
				36	168/B	0.43	0.174
				37	167/B	0.14	0.057
				38	167/A	0.49	0.198
				39	166/A	0.32	0.130
				40	166/B	0.21	0.085
				41	165/A	0.03	0.012
				42	165/B	0.03	0.012
				Sub Total		**10.25**	**4.151**
		Grand Total				**127.01**	**51.438**

Place : Sattenapalli
Date : 13-08-2024

Sd/- **V. MURALI KRISHNA**
COMPETENT AUTHORITY (LA) &
REVENUE DIVISIONAL OFFICER, Sattenapalli, Palnadu District.

చంద్రబాబు ముందు అనేక సవాళ్లు

- » పోలవరం, అమరావతి వేగంగా పూర్తి చేసుకోవాలి
- » క్షీణించిన ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టాలి: నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 14: వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిన నేపథ్యంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ముందు అనేక సవాళ్లు ఉన్నాయని మాజీ సీఎం, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'పొరుగు రాష్ట్రాలతో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించుకుని పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకోవడం, రాజధాని అమరావతి కట్టుకోవడం అత్యంత ఆవశ్యం. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలి. తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఉంది కాబట్టి మాజీ సీఎంగా నేను.. సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్‌ను కలసి నా అభిప్రాయాలు చెబుతాను. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల స్థాయిలో సమస్యల పరిష్కారానికి చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలవడంలో తప్పేమీ లేదు' అని నల్లారి అన్నారు.

సెబీ అక్రమాలపై ఆందోళన

- » అంబేడ్కర్ పేరుతో సమానంగా జగన్ పేరు సమర్థనీయం కాదు: నారాయణ

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): అదానీ గ్రూపు కంపెనీల పెట్టుబడుల్లో సెబీ ఛైర్మన్‌కు వాటాలు ఉన్నాయనే ఆరోపణలపై నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. బుధవారం ఆయన విజయవాడలోని దాసరి భవన్‌లో తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఇతర ముఖ్య నేతలతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ఆరోపణలు ఎదుర్కొంటున్న సెబీ ఛైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలి. బంగ్లాదేశ్ ఘటన పట్ల మన దేశం వ్యవహరిస్తున్న తీరు సరికాదు. విజయవాడలోని అంబేడ్కర్ మహాశిల్పంపై ఆయన పేరుతో సమానంగా వైఎస్ జగన్ పేరు ఉండటం సమర్థనీయం కాదు' అని నారాయణ అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ... 'రాయలసీమలో ఆరు జిల్లాలు, ప్రకాశం జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలు రైతు భరోసా చెల్లించాలి' అని కోరారు.

పేద విద్యార్థినులకు లోకేశ్ చేయూత

అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): అమెరికాలో యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంకు ఎంపికైన ఇద్దరు పేద విద్యార్థినులకు మంత్రి లోకేశ్ అండగా నిలిచారు. ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం, ల్యాప్‌ట్యాప్‌ను అందించారు. సీఎం చంద్రబాబు బుధవారం సచివాలయంలో వీటిని అందజేశారు. కృష్ణా జిల్లా ఈడ్పుగల్లులోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల ఐఐటీ, మెడికల్ అకాడమీలో బి.సూర్య తేజశ్రీ, సత్తా ప్రదీప్తి ఇంటర్ చదువుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సంస్కృతి, సంప్రదాయాలపై అమెరికాలో ఏడాదిపాటు నిర్వహించే స్టడీ టూర్‌కు వారు ఎంపికయ్యారు. పేద కుటుంబానికి చెందిన తమకు అంత స్తోమత లేదని ఆర్థిక సాయం అందించాలని తేజశ్రీ తల్లి ప్రజాదర్బార్‌లో లోకేశ్‌ను కోరింది. స్పందించిన ఆయన సీఎం చేతుల మీదుగా ఆర్థిక సాయం, ల్యాప్‌ట్యాప్‌లు అందించారు.

ఏపీలో ఆస్ట్రేలియా కంపెనీలు

రాష్ట్రంలో కంపెనీల ఏర్పాటుకు ఆస్ట్రేలియన్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. తమ కంపెనీల ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ ఆస్ట్రేలియన్ గవర్నమెంట్ కాన్సులేట్ జనరల్ సెలాయ్ జాకీ నేతృత్వంలోని బృందం బుధవారం ఏపీపీఐసీ భవనంలో మంత్రి టీజీ భరత్‌ను కలిశారు.



తొలగించిన ప్రదేశంలో తిరిగి భరత మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

యథాస్థానంలోకి భరతమాత విగ్రహం

- » నాడు తాడేపల్లిలో జగన్ ఇంటి రోడ్డు విస్తరణలో తొలగింపు.. తిరిగి అక్కడే ఏర్పాటు..
- నేడు కూటమి నేతల ఆవిష్కరణ

తాడేపల్లి టౌన్, ఆగస్టు 14: తాడేపల్లిలో మాజీ సీఎం జగన్ ఇంటి ముందు అప్పట్లో విశాలమైన రోడ్డు నిర్మాణం కోసం పేదల ఇళ్లతో పాటు, ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న భరత మాత విగ్రహాన్ని అధికారులు తొలగించారు. భరత మాత సర్కిల్‌గా పేరుగాంచిన ఆ ప్రాంతంలో విగ్రహ తొలగింపుపై అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ తో పాటు బీజేపీ, పలు పార్టీలు నిరసన వ్యక్తం చేశాయి. అవేమి పట్టించుకోకుండా అర్ధరాత్రి వేళ ఎక్స్‌కవేటర్ సాయంతో విగ్రహాన్ని తొలగించేశారు. అయితే, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జగన్ ఇంటి ముందు ఉన్న రోడ్డుపై ఆంక్షలు తొలగించి అందరూ ప్రయాణించే విధంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. అలాగే గతంలో తొలగించిన భరత మాత విగ్రహాన్ని, తిరిగి అదే ప్రదేశంలో బుధవారం ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆ విగ్రహాన్ని ఆవిష్కరణకు ఏర్పాట్లు కూడా చేశారు.



తాడేపల్లిలో జగన్ ఇంటి ముందు రోడ్డు వెడల్పు కోసం భరత మాత విగ్రహాన్ని తొలగిస్తున్న దృశ్యం(ఫైల్)



బీసీ సంక్షేమ శాఖ మంత్రి జనార్దనరెడ్డిని కలిసిన డ్రోన్ల తయారీ సంస్థ ప్రతినిధులు

మంత్రి జనార్దనరెడ్డితో ఫైబర్‌నెట్ ఎండీ భేటీ

అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ఫైబర్‌నెట్ ఎండీగా నియమితులైన దినేష్‌కుమార్ బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డిని రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఫైబర్‌నెట్‌ను తన జేబు సంస్థగా వాడుకుని, ప్రజాధనాన్ని దోపిడీ చేసిందని, ఆ సంస్థను తిరిగి గాడిలో పెట్టాలంటూ మంత్రి పలు సూచనలు చేశారు.

డ్రోన్ కంపెనీల యజమానులతో మంత్రి చర్చలు

కాగా, డ్రోన్ కంపెనీల యజమానులు మంత్రి బీసీ జనార్దనరెడ్డిని కలిశారు. ప్రభుత్వ రంగంలోని రోడ్లు, భవనాలు, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యవసాయం, ఇరిగేషన్, అర్బన్ ఏరియా డెవలప్‌మెంట్, డిఫెన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, మైనింగ్, సర్వేలు, మ్యాపింగ్, సీడ్ బాల్స్ ప్లాంటేషన్ తదితర విషయాల్లో డ్రోన్ టెక్నాలజీతో పనులు సులువుగా చేసి మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని హైదరాబాద్‌కు చెందిన వింగ్స్ అండ్ ప్రాప్స్ కంపెనీ ఎండీ మనోజ్, సిడాక్ కంపెనీ సీఈవో ప్రవీణ్‌కుమార్‌లు మంత్రికి వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబునాయుడు, సంబంధిత ఉన్నతాధికారులతో చర్చిస్తానని మంత్రి వారికి తెలిపారు.

రచయితలకు 'ఏఐ'యే శత్రువు

- ఆ సాంకేతికతతో అనువదించిన రచనల్లో కొరవడుతున్న మానవ స్పర్శ
- బెంగళూరు 'బుక్ బ్రహ్మ' సమ్మేళనంలో పలువురు రచయితల స్పష్టీకరణ

బెంగళూరు, ఆగస్టు 14 : ఎంత సుసంపన్న గతం కలిగినా సరైన అనువాదం లేకపోతే ఏ భాషలోని సాహిత్యం కూడా తగినవిధంగా విస్తరించలేదు. 2,500 ఏళ్ల మహోన్నత చరిత్ర కలిగిన దక్షిణ భారతదేశ సాహిత్యం కూడా ఇప్పుడు ఇదే సమస్యను ఎదుర్కొంటోంది. ఈనాటి పోటీ సాహిత్య ప్రపంచంలో తగిన గుర్తింపు దగ్గర నుంచి వేరే భాషల్లోకి అనువాద సమస్యలు, సమాన ప్రతిపత్తి వరకు ఎన్నో సవాళ్లను ఈ సాహిత్యం ఎదుర్కొంటోంది. అయితే, కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను వాడి చేస్తున్న అనువాదాలతో ఈ సమస్యలు మరింత పెరిగాయని దక్షిణ భారతీయ రచయితలు వాపోతున్నారు. 2024లో తమ శత్రువు ఏఐయేనని తేల్చేస్తున్నారు. బెంగళూరులో ఇటీవల మూడు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా జరిగిన 'బుక్ బ్రహ్మ' సాహిత్య సమ్మేళనంలో భాగంగా.. 'ఏజ్ ఆఫ్ ఏఐ- ద ఎండ్ ఆఫ్ ద క్లాసిక్' అనే సెషన్‌లో ఈ మేరకు వారంతా తమ ఆందోళనను వ్యక్తం చేశారు. భిన్న భాషల ప్రజల మధ్య వారధి అనువాదమేనని, ఇంత ముఖ్యమైన ప్రక్రియకు 'ఏఐ' వల్ల తక్షణ ముప్పు పొంచి ఉన్నదని వారంతా తేల్చిచెప్పారు. ఏఐ మాధ్యమంలో చేసిన అనువాదాలకు క్రమం, విధానం ఉండటం లేదని రచయితలు ఆక్షేపించారు. పక్షపాతాలకు, దురభిప్రాయాలకు ఆ అనువాదాలు తావు ఇస్తున్నాయని విమర్శించారు. ఈ చర్చలో కన్నడ సాహిత్యవేత్తలు కృష్ణమూర్తి హనూర్, పూర్ణిమ మలగిమణి తదితరులు పాల్గొన్నారు. కవికి, అతని చుట్టూ ఉండే ప్రజలకు మధ్య ఉండే అనుబంధాన్ని కృత్రిమ మేధ పునఃసృష్టించలేదన్నారు. కన్నడ సాహిత్యవేత్త కువెంపు నవల 'మలెగళల్లి మదుమగలు'లోని కొన్ని భాగాలను ఏఐ సాంకేతికతతో అనువదించి నాటకంగా మలిచేందుకు ప్రయత్నం చేయగా, దానిలో జీవసారం లేదన్నారు. భాషలోని సూక్ష్మ అంశాలను 'ఏఐ' పట్టుకోలేదని, అవి లేకపోతే రచన అందాన్ని కోల్పోతుందని తేల్చేశారు. రచనకు ప్రాణమైన మానవ స్పర్శ 'ఏఐ' అనువాదాలతో కొరవడుతుందనే భయాలు చర్చలో పాల్గొన్న రచయితల్లో వ్యక్తం అయింది. కాగా, దక్షిణ భారతంలోని తెలుగు, కన్నడ, తమిళం, మలయాళ భాషలకు చెందిన దాదాపు 300 మంది రచయితలు, ప్రచురణకర్తలు, పుస్తక సంపాదకులు 'బుక్ బ్రహ్మ' సమ్మేళనంలో పాల్గొన్నారు. ప్రసిద్ధ రచయితలు పెరుమాళ్ మురుగన్, జయంత్ కైకిని, బి. జయమోహన్, హెచ్ఎస్ శివప్రకాశ్ తదితరులు పలు సెషన్లలో ప్రసంగించారు.



- పదేళ్లలో 542కిలోల బరువు తగ్గిన సౌదీ వ్యక్తి
- 2013లో 610కేజీల బరువు.. ఇప్పుడు 63కిలోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: చిత్రంలో ఎడమవైపు, కుడివైపు కనిపిస్తున్న వ్యక్తి ఒక్కరే. పేరు ఖలీద్ బిన్ మొసెన్. సౌదీకి చెందిన ఈయన పదేళ్ల క్రితం 610కిలోల బరువు ఉండేవారు. ప్రపంచంలోనే అత్యంత లావైన, బరువైన వ్యక్తిగా రికార్డులకెక్కారు. బాత్రూంకు వెళ్లాలన్నా అతనికి ఎవరో ఒకరి సాయం కావాల్సిందే. అధిక బరువుతో మూడేళ్లు బెడ్‌కే పరిమితం అయ్యారు. మొసెన్ పరిస్థితిని చూసి సౌదీ రాజు అబ్దుల్లా చలించిపోయారు. వైద్యం కోసం రియాద్‌లోని మెడికల్ సిటీలో ఏర్పాట్లు చేశారు. మొసెన్ కోసమే ప్రత్యేకంగా బెడ్ తయారు చేయించి, క్రేన్ సాయంతో అతన్ని అక్కడికి తరలించారు. అక్కడ 30 మంది వైద్యుల బృందం, మధ్యప్రాచ్యంలోని పలు దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు మొసెన్ బరువు తగ్గించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గ్యాస్ట్రిక్ బైపాస్, స్కిన్ సర్జరీలు చేశారు. రోజూ ఫిజియోథెరపీ చేయించేవారు. ప్రత్యేకమైన డైట్ రూపొందించి అందించేవారు. ఎలాగైతేనేం.. ఎట్టకేలకు మొసెన్ 542 కిలోల బరువు తగ్గిపోయారు. ఇప్పుడు 63.5 కిలోల బరువుతో ఇలా హాయిగా నవ్వుతున్నారు.

పేదకు పట్టెడన్నం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభిస్తారు. ఆ మరునాడు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 99 క్యాంటీన్లు ప్రారంభిస్తారు. ఎండుగలా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేసింది. అధికార కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు స్వయంగా వడ్డించి క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. తొలివిడతలో 100 క్యాంటీన్లు అందుబాటులోకి వస్తున్నాయి. మరో 103 క్యాంటీన్లు సెప్టెంబరు 5న ప్రారంభం కానున్నాయి. నవ్యాంధ్ర తొలి సీఎంగా చంద్రబాబు...ఎన్టీఆర్ పేరిట అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. చౌకగా రూ.5కే భోజనం పెట్టారు. 2018లో మొదలై ఎన్నికల ముందు వరకు 4.60 కోట్ల మందికి ఆహారం సరఫరా చేశారు. జగన్ వచ్చాక వాటిపై కక్షగట్టారు. మూసివేసి పేదల కడుపు కొట్టారు. 183కి పైగా ఉన్న క్యాంటీన్లను నామరూపాల్లేకుండా చేశారు. కొన్ని భవనాలను వార్డు సచివాలయాల కిందకు మార్చేశారు. వైసీపీ అప్పట్లో మూసివేసిన క్యాంటీన్లను అక్కడక్కడ టీడీపీ శ్రేణులు తెరిచాయి. సొంత డబ్బులతో క్యాంటీన్లు నిర్వహించాయి. అయితే, వాటిపైనా అప్పటి ప్రభుత్వం కన్నెర్ర చేసింది. ప్రైవేటు స్థలాల్లో నిర్వహిస్తున్నా, ఏదో సాకుతో వాటిని మున్సిపల్ అధికారులు మూసివేయించేవారు. దీనికి విరుగుడుగా టీడీపీ నేతలు మొబైల్ క్యాంటీన్లు నడిపించారు. తిరిగి టీడీపీ వచ్చేనాటికి రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా క్యాంటీన్లు ఆ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.

పట్టుదలతో పునరుద్ధరణ..

అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు ప్రతిపక్షనేత హోదాలో హామీ ఇచ్చారు. మొదటి ప్రాధాన్యతా పథకాల్లో అన్న క్యాంటీన్లను చేర్చారు. వంద రోజుల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మొదట్లో లక్ష్యం నిర్దేశించుకున్నారు. కానీ అంతకంటే ముందుగానే క్యాంటీన్లను తెరుస్తుండటం విశేషం. ఈ మేరకు మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టారు. అన్న క్యాంటీన్లకు గతంలో ఆహారం సరఫరా చేసిన హరేకృష్ణ మూమెంట్‌కు కాంట్రాక్ట్ అప్పగించారు. ఈ సంస్థ ఇప్పటికే అక్షయపాత్ర పేరుతో బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తోంది. ఈ సంస్థకు చెందిన భారీ కిచెన్‌ను మంత్రి మంగళవారం సందర్శించారు. ఎంతో పరిశుభ్రమైన వాతావరణంలో అన్నం వండే విధానాన్ని, కూరగాయలు తరిగే విధానం, కూరలు వండే విధానం, ప్యాకింగ్ ఎలా చేస్తారనే అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

మెనూ ఇదే....

అన్న క్యాంటీన్ల మెనూను మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ విడుదల చేసింది. ఉదయం ఇడ్లీ చట్నీ/పౌడర్, సాంబార్ లేక పూరీ-కూర; మధ్యాహ్నం అన్నం, సాంబారు/పప్పు, కూర, పెరుగు, ఊరగాయ; రాత్రికీ ఇదే మెనూ. ఇడ్లీలు మూడు, అన్నం 400గ్రాములు, సాంబార్/పప్పు 120 గ్రాములు, కూర 100 గ్రాములు, పెరుగు 75 గ్రాములు, ఊరగాయ 15 గ్రాములు.

ఈడీ డైరెక్టర్‌గా రాహుల్ నవీన్

న్యూఢిల్లీ, ఆగస్టు 14: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పూర్తి కాలపు డైరెక్టర్‌గా రాహుల్ నవీన్ (57)ను నియమిస్తూ బుధవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆయన 1993 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి. ఆయన నియామకానికి కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోదం తెలిపింది. రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

సామూహిక హత్యాచారమే?

కోల్‌కతా వైద్యురాలి శరీరంలో 150 మి.గ్రా వీర్యం.. పోస్టుమార్టం నివేదికద్వారా వెల్లడి

- గ్యాంగ్ రేప్ చేసి చంపారన్న మృతురాలి తల్లిదండ్రులు
- నిందితుడిని రక్షించేలా ఆస్పత్రి తీరు: రాహుల్ గాంధీ

కోల్‌కతా, ఆగస్టు 14: కోల్‌కతాలోని ఆర్జీ కార్ వైద్య కళాశాల ఆస్పత్రిలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలి (31)పై అత్యాచారం, హత్య ఘటనకు దిగ్భ్రాంతికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఆమెపై సామూహిక అత్యాచారం జరిగినట్లు తెలుస్తోంది. హతురాలి శరీరంలో పెద్ద పరిమాణంలో 150 మిల్లీగ్రాముల వీర్యాన్ని గుర్తించినట్లు పోస్టుమార్టం నివేదిక ద్వారా వెల్లడైంది. వైద్యురాలిపై హత్యాచారం కేసును సీబీఐకి అప్పగించాలంటూ హతురాలి తల్లిదండ్రులు కలకత్తా హైకోర్టును ఆశ్రయించడం.. ఆ మేరకు కేసు దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయాలని కోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే. కాగా హైకోర్టులో వేసిన పిటిషన్‌లో హతురాలి తల్లిదండ్రులు.. పోస్టుమార్టం నివేదికలోని అంశాలను పేర్కొన్నారు. "హతురాలి శరీరంలో 150 మిల్లీగ్రాముల పరిమాణంలో వీర్యం లభించినట్లు తేలింది. ఇది వ్యక్తి ద్వారా సాధ్యం కాదు. అత్యాచార ఘటనలో ఒకరిని మించి ఉన్నారని ఈ పరిమాణం సూచిస్తోంది. ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడి చంపేశారు" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమ కూతురి శరీరంలో చెవులు, మెడ, పెదవులపై తీవ్ర


కోల్‌కతాలోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నిరసనతో రోగిని వేరే చోటికి తరలిస్తున్న దృశ్యం


కాన్పూర్‌లో జూనియర్ వైద్యుల నిరసన ప్రదర్శన


గాయాలున్నాయని, అత్యాచారానికి పాల్పడే క్రమంలో ఆమెపై పాశవిక దాడికి పాల్పడ్డారని, ఇదంతా ఒక్కరితో అయ్యే పని కాదని పిటిషన్‌లో పేర్కొన్నారు. సామూహిక అత్యాచారం జరిగినట్లు పోస్టుమార్టం నివేదిక ద్వారా బలమైన ఆధారం లభించినా ఈ కేసులో మిగతా నిందితులను ఇప్పటిదాకా అరెస్టు చేయలేదని హతురాలి తల్లిదండ్రులు కోర్టు దృష్టికి తెచ్చారు. మరోవైపు.. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు కేసును సీబీఐ తమ చేతుల్లోకి తీసుకుంది. నిందితుడు సంజయ్ రాయ్‌ని కూడా కస్టడీలోకి తీసుకుంది. కాగా, ఈ కేసులో బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి.. నిందితుడిని రక్షించే ప్రయత్నాలు జరిగాయని.. ఇవి ఆస్పత్రి నిర్వాహకులు, స్థానిక యంత్రాంగం తీరుపై తీవ్ర అనుమానాలు కలిగిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మహిళా వైద్యులకు మెడికల్ కాలేజీలోనే రక్షణ లేకుండా పోతే తల్లిదండ్రులు తమ బిడ్డలను చదువుల కోసం ఇళ్ల నుంచి బయటకు ఎలా పంపగలరని ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ ఎవ్వరూ ఇలాంటి ఆలోచన చేయాలంటేనే భయపడేలా నిందితులకు కఠిన శిక్ష విధించాలని పేర్కొన్నారు. మరోవైపు, హత్యాచార ఘటనలో సీఎం మమత నిందితుడి పక్షం వహిస్తున్నారని బీజేపీ ఆరోపించింది. ఆమె వెంటనే తన సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.

మహిళా వైద్యులు, విద్యార్థినులు ఒంటరిగా ఉండొద్దు

- అసోం మెడికల్ కాలేజీ ఆస్పత్రి సూచన
- తీవ్ర విమర్శలు రావడంతో ఉపసంహరణ

దిస్‌పూర్, ఆగస్టు 14: మహిళా డాక్టర్ల భద్రత పేరిట అసోంలోని సిల్చార్ ఆస్పత్రి మెడికల్ కాలేజీ జారీ చేసిన అడ్వయిజరీ తీవ్ర విమర్శలకు దారితీసింది. మహిళా వైద్యులు, వైద్య విద్యార్థినులు, మహిళా సిబ్బంది నిర్మానుష్య ప్రాంతాలకు, వెలుతురు తక్కువగా ఉండే ప్రాంతాలకు, జనసంచారం లేని ప్రాంతాలకు దూరంగా ఉండాలని అడ్వయిజరీలో పేర్కొంది. దీంతోపాటు ఒంటరిగా ఉండకుండా చూసుకోవాలని, అత్యంత అవసరమైతే తప్ప రాత్రి పూట హాస్టళ్ల నుంచి బయటికి వెళ్లొద్దని సూచించింది. ఒకవేళ తప్పనిసరై వెళ్లాల్సి వస్తే అధికారులకు ముందుగా సమాచారం ఇవ్వాలని కోరింది. విధుల్లో ఉన్నప్పుడు ఇతరులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, తద్వారా అనైతికంగా వ్యవహరించే వ్యక్తుల దృష్టిలో పడకుండా ఉండొచ్చని తెలిపింది. ఈ అడ్వయిజరీపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అడ్వయిజరీలో వాడిన పదజాలం తమను బాధించిందని సిల్చార్ మెడికల్ కాలేజీ జూనియర్ డాక్టర్ల సంఘం తెలిపింది. తమను హాస్టల్ గదులకు పరిమితం కావాలని చెప్పే బదులు.. భద్రతా ఏర్పాట్లు మెరుగుపరచాలని కోరింది. దీంతో సిల్చార్ ఆస్పత్రి మెడికల్ కాలేజీ వెంటనే తమ అడ్వయిజరీని వెనక్కి తీసుకుంది.

లోకం తీరు



క్యూఆర్ కోడ్‌తో రైలు టిక్కెట్

ద.మ. రైల్వేలో అన్ని స్టేషన్లలో అమలు

హైదరాబాద్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని అన్ని రైల్వే స్టేషన్‌లలో క్యూఆర్ (క్విక్ రెస్పాన్స్) కోడ్ సదుపాయంతో టిక్కెట్లను కొనుగోలుచేసే అవకాశం కలిగింది. మొదట్లో ఎంపిక చేసిన ప్రధాన స్టేషన్‌లలోనే ఈ సౌకర్యాన్ని కలిగించగా, ప్రస్తుతం అన్ని స్టేషన్లకు విస్తరించారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే లక్ష్యంతో దక్షిణ మధ్య రైల్వే యూ.టి.ఎస్.(జనరల్ బుకింగ్), పీ.ఆర్.ఎస్(రిజర్వేషన్) కౌంటర్ల వద్ద ఈ సౌకర్యాన్ని కలిగించారు. అన్ని స్టేషన్‌లలోని టిక్కెట్ కౌంటర్ల విండో వెలుపల ప్రత్యేక పరికరాలు ఏర్పాటు చేసినట్టు రైల్వే అధికారులు పేర్కొన్నారు. టిక్కెట్ జారీకి సమగ్ర వివరాలను సిస్టమ్‌లో నమోదు చేసిన తర్వాత, చెల్లింపును అంగీకరించే ముందుగా ఈ పరికరాలలో క్యూఆర్ కోడ్ కన్పిస్తుంది. మొబైల్ ఫోన్‌లోని చెల్లింపు యాప్ ద్వారా ప్రయాణికుడు దానిని స్కాన్ చేసి నిర్దేశించిన ఛార్జీ జమచేసిన పక్షంలో వెంటనే టికెట్ ఆయనకు అందుతుంది.

జమ్మూలో ఆర్మీ కెప్టెన్ మృతి

జమ్మూ, ఆగస్టు 14: జమ్మూ ప్రాంతంలోని దోడా జిల్లాలో బుధవారం ఉదయం భద్రతా దళాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో ఆర్మీ కెప్టెన్ దీపక్ సింగ్ అమరుడయ్యారు. ఓ ఉగ్రవాది హతమయ్యాడు. దోడాలోని శివ్‌గఢ్-అస్సర్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కున్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు బుధవారం ఉదయం నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. కాల్పుల్లో దీపక్‌సింగ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

వయనాడ్ విపత్తుకు.. మానవ తప్పిదాలే కారణం!

- అడవుల నరికివేత, క్వారీయింగ్‌తో 1.3 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రత
- భవిష్యత్తులోనూ ముప్పు తప్పదు
- వరల్డ్ వెదర్ అధ్యయనం వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 14: కేరళలోని వయనాడ్ జిల్లాలో సంభవించిన ప్రకృతి విపత్తుకు మానవ ప్రేరేపిత తప్పిదాలతో తలెత్తిన వాతావరణ మార్పులే కారణమని వరల్డ్ వెదర్ ఆట్రిబ్యూషన్(డబ్ల్యూడబ్ల్యూఏ) అధ్యయనం వెల్లడించింది. గతనెల జూలై 30న ఒక్కరోజే 140 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, ఇది లండన్ వార్షిక వర్షపాతంలో నాలుగో వంతుకు సరిసమానమని పేర్కొంది. ఈ విపత్తు కారణంగా 350 మందికిపైగా ప్రజలు మృతి చెందారని, ఇది కనీవినీ ఎరుగని ఉత్పాతమని తెలిపింది. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగి పడి ఊళ్లకు ఊళ్లే జలసమాధి అయ్యాయని పేర్కొంది. మానవ తప్పిదాల కారణంగానే 10 శాతం అధిక వర్షపాతం నమోదైనట్టు అధ్యయనం వివరించింది. వాతావరణం వేడెక్కినప్పుడు ఇలాంటి ఘటనలు సర్వసాధారణమని అధ్యయనంలో పాలుపంచుకున్న భారత్, అమెరికా, బ్రిటన్, స్వీడన్ దేశాలకు చెందిన 24 మంది పరిశోధకులు తెలిపారు. కేరళలోని ఉత్తర ప్రాంతంలోనూ కొండచరియలు విరిగిపడే ప్రమాదం పొంచి ఉందని, దీనిని ముందుగానే అంచనా వేసి



చర్యలు చేపట్టాలని అధ్యయనం పేర్కొంది.

మరిన్ని వివరాలు..

- శిలాజ ఇంధనాల వినియోగం స్థానంలో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచే వరకు కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉంటుంది. అతిభారీ వర్షాలకు కూడా అవకాశం ఉంటుంది.
- ఉత్తర కేరళ ప్రాంతంలో క్వారీ అటవీ నిర్మూలనను తగ్గించడం ద్వారా ఉత్పాతాల నుంచి ప్రజలను కాపాడవచ్చు.
- పారిశ్రామికీకరణ కాలం కంటే ప్రస్తుతం 1.3 డిగ్రీల మేరకు వాతావరణం వేడెక్కిందని, ఫలితంగా ప్రతి 50 ఏళ్లకు ఇలాంటి ఉత్పాతం జరిగే అవకాశం ఉంటుందని అధ్యయనం పేర్కొంది.
- భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఒక్కరోజులోనే అతిభారీ వర్షాలు కురిసే పరిస్థితి పెరగనుంది.
- వయనాడ్ ఉత్పాతానికి ప్రధానంగా క్వారీయింగ్, అటవీ విస్తీర్ణాన్ని 62 శాతానికి తగ్గించడం ప్రధాన కారణం. దీనివల్ల అతిభారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. భూముల వినియోగ మార్పులు కూడా కూడా ఈ విపత్తుకు కారణమని అధ్యయనం వివరించింది.

వయనాడ్‌లో భారీ వర్షాలు!

వయనాడ్ జిల్లాలో మరోసారి భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆరంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. రానున్న 24 గంటల్లో 7నుంచి 11 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఎర్నాకులం, త్రిస్సూర్, కన్నూర్, కొజికోడ్‌లలో 12 నుంచి 20 సెంటీమీటర్ల మేర అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా.

వరదల నుంచి అప్రమత్తం చేసే యాప్

ప్రాణాంతక వరదల గురించి ముందే హెచ్చరించి, ప్రాణనష్టం తగ్గించేందుకు 'రియల్ టైమ్ ఫ్లడ్ అలర్ట్' యాప్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. దేశంలోని 592 మోనెటరింగ్ స్టేషన్లు అందించే వరద అంచనాలను ఇకపై ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా ప్రజలు క్షణాల్లో తెలుసుకోవచ్చు. 'ఫ్లడ్ వాచ్ ఇండియా 2.0' పేరిట రూపొందించిన ఈ యాప్‌ను కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ బుధవారం ఆవిష్కరించారు. దీన్ని డౌన్‌లోడ్ చేసుకుంటే వరద సమాచారం ఆడియో, టెక్స్ట్ రూపంలో హిందీ, ఇంగ్లిష్ భాషల్లో లభిస్తుంది.

రాజకీయ కారణాలతో పెట్టిన కేసులను

పునఃసమీక్షించొద్దని ఎలా చెప్పగలం?


- ప్రభుత్వ హక్కును మేం నిరోధించలేం
- కేసులు ఉంచాలా, తీసేయాలా అనేది పబ్లిక్ ప్రాసిక్యూటరు విచక్షణాధికారం
- బాబు తదితరులపై కేసులను సీబీఐ,ఈడీకి ఇవ్వాలన్న పిల్‌పై హైకోర్టు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రాజకీయ కారణాలతో నమోదు చేసిన కేసులను పునఃసమీక్షించకుండా ప్రభుత్వాన్ని ఎలా నిరోధించగలమని బుధవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ప్రభుత్వ హక్కును తాము ఎలా అడ్డుకోగలమని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉన్నా, అంతిమంగా కేసులు ఉపసంహరించాలా.. లేదా అనేది పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచక్షణాధికారమని గుర్తుచేసింది. గత ప్రభుత్వంలో సీఐడీ నమోదు చేసిన కేసులను సమీక్షిస్తామని సీఎం, హోంమంత్రి మాట్లాడారంటూ పత్రికల్లో వచ్చిన కథనాలను కోర్టు ముందు ఉంచారు తప్ప.. ఇప్పటివరకు కేసుల ఉపసంహరణకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వలేదని గుర్తు చేసింది. వైసీపీ హయాంలో చంద్రబాబుపై నమోదైన కేసులను సీబీఐకి అప్పగించాలని కోరుతూ దాఖలైన పిల్ విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, అడ్వకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పిల్‌కు విచారణార్హత లేదన్నారు. పిల్‌లో మొత్తం 114 మందిని ప్రతివాదులుగా చేర్చారన్నారు. పిటిషనర్ విశ్వసనీయతపై సందేహం ఉందన్నారు. పత్రిక నడుపుతున్నానని చెబుతున్న పిటిషనర్, దాని సర్క్యులేషన్ వివరాలు అఫిడవిట్‌లో పేర్కొనలేదని చెప్పారు. 'స్వర్ణాంధ్ర' అనే డైలీయే లేదన్నారు. ముఖ్యమంత్రి నిందితుడిగా ఉన్నారనే కారణంతో కేసును సీబీఐకి అప్పగించాలని కోరడం సరికాదన్నారు. వేల మంది సాక్ష్యులను విచారించి చార్జిషీట్ దాఖలు చేసిన తరువాత కేసులను సీబీఐకి అప్పగించాలని పిటిషనర్ కోరడంలో అర్థం లేదన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిల్‌పై అభ్యంతరాలతోపాటు ఇతర అంశాలపై సవివరంగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ నోటీసులు జారీ చేసింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. వైసీపీ హయాంలో అప్పటి ప్రతిపక్షనేత చంద్రబాబు, మరికొందరిపై సీఐడీ నమోదు చేసిన కేసులను సీబీఐ, ఈడీలకు అప్పగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విజయవాడకు చెందిన స్వర్ణాంధ్ర తెలుగు డైలీ ఎడిటర్ కె. బాలగంగాధర్ తిలక్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది శ్రీపాద ప్రభాకర్ వాదనలు వినిపించారు.

రాష్ట్రాలకు రాయల్టీ బొనాంజా

- ఖనిజవనరులపై రాష్ట్రాలకు రాయల్టీ చెల్లింపుపై సుప్రీం కోర్టు కీలక తీర్పు
- 2005 నుంచే వరిస్తుందని స్పష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 14: ఖనిజాలపై రాయల్టీ విధింపు హక్కు రాష్ట్రాలకే ఉంటుందని గతనెల స్పష్టం చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా గనులు, ఖనిజ సంపద అధికంగా ఉన్న రాష్ట్రాలకు లబ్ధి చేకూరేలా కీలక తీర్పునిచ్చింది. 2005 ఏప్రిల్ 1 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం, గనుల యాజమాన్యాల నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని 9మందితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తేల్చిచెప్పింది. గత నెల 25న ఈ ధర్మాసనం రాయల్టీపై రాష్ట్రాలకే హక్కు ఉంటుందని స్పష్టం చేసిన విషయం తెలిసిందే.! గతనెల 31న వాదనలు ముగియడంతో ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. వాదనల సందర్భంగా ఇండియా సిమెంట్ కేసులో తీర్పు వచ్చిన 1989 నుంచే ఈ బకాయి వసూళ్లను వర్తింపజేయాలని ఈ పిటిషన్లు వేసిన రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలను వినిపిస్తూ.. ఈ ఏడాది జూలై 25 నుంచే తీర్పు అమలయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. "ధర్మాసనం చెప్పిన మేరకు రాయల్టీలను వెనక్కి ఇస్తే.. ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ(పీఎస్‌యూ)లే రూ.70 వేల కోట్లను తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. ఇది పీఎస్‌యూలకు తీవ్ర భారం అవుతుంది. అటు కేంద్ర ప్రభుత్వ ఖజానా కూడా ఖాళీ అవుతుంది. ఫలితంగా పౌరులపైనే అధిక ధరల భారం పడుతుంది" అని వివరించారు. ఈ అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను 2026 ఏప్రిల్ 1 నుంచి రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. రాష్ట్రాలు వీటిపై ఎలాంటి వడ్డీ, జరిమానాలను విధించొద్దని ఆదేశించింది. ఈ తీర్పుతో ఒడిసా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది. అయితే.. బీజేపీ పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్ మాత్రం కేంద్రం నుంచి బకాయిల వసూలు తమకు ఇష్టం లేదని స్పష్టం చేశాయి. దీంతో.. బకాయిల వసూళ్లు అనేది రాష్ట్రాల శాసనసభల ప్రత్యేక హక్కు అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



చిరు దేశం.. సింహనాదం

- యుద్ధ బీభత్సాన్ని రష్యన్లకూ పరిచయం చేస్తున్న ఉక్రెయిన్
- సరిహద్దుల్లో రష్యా భూభాగంలోకి చొచ్చుకుపోయి దాడులు
- వారం క్రితమే కర్స్క్ ప్రాంతంలో 1000 చ.కి.మీ. ఆక్రమణ
- తాజాగా బెల్గొరోడ్‌లో విధ్వంసం

రెండు దేశాలు కొట్టుకుంటే యుద్ధం. ఒక దేశం వచ్చి మీద పడిపోతే దండయాత్ర. అలా రష్యా తమపై చేసిన దండయాత్రను ఉక్రెయిన్ ఇప్పుడు యుద్ధంగా మార్చింది! తమ మీదకొచ్చి పడిపోతున్న రష్యన్ సేనలను ఇన్నాళ్లుగా సమర్థంగా నిలువరిస్తున్న ఉక్రెయిన్.. ఇప్పుడు తెల్లటి త్రిభుజం(వైట్ ట్రయాంగిల్) బొమ్మ ఉన్న యుద్ధట్యాంకులతో తమ సరిహద్దుల్లో ఉన్న రష్యా భూభాగంలో పలు ప్రాంతాలకు చొచ్చుకుపోతోంది. 'ఆపరేషన్ వైట్ ట్రయాంగిల్'తో.. యుద్ధ భయాన్ని, బీభత్సాన్ని రష్యన్లకూ పరిచయం చేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా తొలుత 1000 మందికి పైగా మెరికల్లాంటి సైనికులతో, యుద్ధట్యాంకులతో ఆగస్టు 6న.. రష్యా భూభాగంలోని కర్స్క్ ప్రాంతంలోకి చొచ్చుకుపోయి.. వెయ్యి చదరపు కిలోమీటర్ల మేర భూభాగాన్ని ఆక్రమించింది! 100 మంది రష్యా సైనికులను యుద్ధ ఖైదీలుగా అదుపులోకి తీసుకొంది. దీంతో పుతిన్ సర్కారు కిందటి శనివారం అక్కడ ఎమర్జెన్సీ ప్రకటించింది. లక్షమందికి పైగా ప్రజలను అక్కణ్నుంచీ సురక్షిత ప్రాంతాలకు తరలించింది. తాజాగా బెల్గొరోడ్ (రష్యా) ప్రాంతంలోని కొలోతిలోవ్కా ప్రాంతంలోకి ఉక్రెయిన్ సేనలు ప్రవేశించి విధ్వంసం సృష్టిస్తున్నాయి. కాగా.. బెల్గొరోడ్‌పై ఉక్రెయిన్ సేనల దాడి నేపథ్యంలో ఆ ప్రాంత గవర్నర్ గ్లాడ్‌కోవ్ అక్కడ అత్యవసర పరిస్థితి ప్రకటించారు. వేలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని తెలిపారు. 5000 మందికి పైగా చిన్నపిల్లలను సురక్షిత ప్రాంతాల్లోని శిబిరాల్లో ఉంచామని, 11 వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని.. వేయి మంది వసతి కేంద్రాల్లో ఉంటున్నారని చెప్పారు.


కర్స్క్‌లో రష్యా జెండాను కిందికి దించేస్తున్న ఉక్రెయిన్ సైనికులు

అందుకే కర్స్క్ ఆక్రమణ..?

కర్స్క్ ప్రాంతం నుంచి రష్యా శతఘ్నులు, మోర్టార్లు, డ్రోన్లతోపాటు.. 100కు పైగా క్షిపణులు, 255 గ్లైడ్ బాంబులతో ఉక్రెయిన్‌పై 2000కు పైగా దాడులు చేసినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే.. రష్యా భూభాగాన్ని ఆక్రమించుకోవడం తమ లక్ష్యం కాదని, ఆ దేశ సేనలు కర్స్క్ ప్రాంతం నుంచి ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులు చేయకుండా అడ్డుకునేందుకే తమ సేనలు ఆ ప్రాంతంపై పట్టు సాధించాయని ఉక్రెయిన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఇక.. రష్యా తమపై దాడికి దిగి దాదాపు 900 రోజులవుతున్న నేపథ్యంలో.. దేశప్రజల్లో స్ఫూర్తిని రగిలించడానికే తాము కర్స్క్ ఆపరేషన్ చేపట్టినట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. పైకి అలా చెబుతున్నప్పటికీ ఉక్రెయిన్ లక్ష్యం రష్యాలోని 'సుద్జా' పట్టణమేనని.. రష్యా నుంచి ఉక్రెయిన్ గుండా యూరప్ దేశాలకు సహజవాయు సరఫరాలో కీలకమైన హబ్ అయిన ఆ పట్టణాన్ని ఉక్రెయిన్ ఇప్పటికే స్వాధీనం చేసుకుందని తెలుస్తోంది. ఇలా రష్యాలోని కొన్ని ప్రాంతాలపై పట్టు సాధించడం, 100మందికిపైగా రష్యన్ సైనికులను బందీలుగా పట్టుకోవడం ద్వారా.. రష్యాతో చర్చల్లో(అసలంటూ జరిగితే) బేరమాడే శక్తి ఉక్రెయిన్‌కు వచ్చిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

తలవంపులే!

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత.. రష్యాపై ఈ స్థాయి దాడి జరగడం, ఈ స్థాయిలో భూభాగం విదేశీ ఆక్రమణకు గురికావడం ఇదే మొదటిసారి. రష్యా 2014 నుంచి ఇప్పటిదాకా ఉక్రెయిన్‌లో 18% భూభాగాన్ని(లక్ష చదరపు కిలోమీటర్లు) ఆక్రమించింది. ఈ ఏడాది ఇప్పటిదాకా 1175 చదరపు కిలోమీటర్లను ఆక్రమించినట్టు అమెరికాకు చెందిన 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద స్టడీ ఆఫ్ వార్' అంచనా. గడిచిన 7నెలల్లో ఉక్రెయిన్‌లో రష్యా ఆక్రమించినంత భూమిని.. రష్యాలో ఆక్రమించడానికి ఉక్రెయిన్‌కు కేవలం వారం రోజులు పట్టడం గమనార్హం. ఇది తమకు తలవంపులుగా క్రెమ్లిన్ వర్గాలు భావిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఇన్నాళ్లుగా సమర్థిస్తున్న బెల్గొరోడ్‌వాసుల్లో చాలా మందికి ఇప్పుడు యుద్ధం ఎలా ఉంటుందో తెలిసి వచ్చిందని స్థానిక మహిళ ఒకరు తెలిపారు.

ఉచిత ఇసుక.. సులభమిక!

బుకింగ్‌కు ప్రత్యేకంగా యాప్

- రవాణాకు ప్రభుత్వ వాహనాలు.. రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్
- జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కేంద్రాలు
- ఫిర్యాదుల కోసం 1800-599-4599
- టోల్ ఫ్రీ నెంబరు అందుబాటులోకి.. సమీక్షలో సీఎం నిర్ణయాలు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఉచిత ఇసుకను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సర్కారు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా ప్రత్యేకంగా యాప్ తీసుకురావడంతోపాటు.. ఇసుక రవాణాకు ప్రభుత్వ వాహనాలనే సిద్ధం చేయనుంది. అదేవిధంగా అవకతవకలపై ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీనెంబరును కూడా అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఉచిత ఇసుక పథకంపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. బుధవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఇసుకను మరింత సులభంగా వినియోగదారులకు చేరువ చేయడంపై చర్చించారు.. వినియోగ దారులు ఇసుకను సులభంగా బుక్ చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. దీంతో వినియోగదారులు ఆన్‌లైన్‌లో యాప్‌లో గానీ, గ్రామ, వార్డు సచివాలయాల్లో గానీ ఇసుక బుక్ చేసుకునే వెలుసుబాటు ఉంటుందన్నారు. బుక్ చేసుకున్న తర్వాత ఏ తేదీన వారికి ఇసుక చేరుతుందో కూడా పేర్కొనాలని సూచించారు. ఇసుక సరఫరాలో మధ్యవర్తులకు చోటివ్వకూడదని అధికారులను ఆదేశించారు. థర్డ్‌పార్టీ ఏజెన్సీ ద్వారా బయటకు వెళ్లే ఇసుకపై నిర్దీత కాలవ్యవధిలో ఆడిట్ జరపాలని సూచించారు. విజిలెన్స్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలన్నారు. అలాగే, ఇసుకను చేరవేయడానికి ప్రభుత్వం వద్ద నమోదైన వాహనాల్లో గాని, వినియోగదారులు తమ సొంత వాహనాల్లో గాని ఇసుకను రవాణా చేసుకునే ఏర్పాటు చేయాలన్నారు.. రవాణా చార్జీలను వినియోగదారులే నేరుగా వాహనాదారులకు చెల్లించేలా అవగాహన కల్పించాలని సూచించారు. దీనివల్ల రవాణా చార్జీలు స్థిరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో భారీస్థాయిలో ఇసుక బుకింగ్ చేసుకోవడానికి ప్రత్యేక బుకింగ్ విధానం ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

మరిన్ని నిర్ణయాలు

- భారీ స్థాయిలో ఇసుక కోరుకునే వినియోగదారులు జీఎస్టీ సర్టిఫికెట్, అంత భారీమొత్తంలో ఇసుకతో ఏం పని చేస్తారు? ఎంత ఇసుక అవసరం? ప్రాజెక్టు సైట్ వివరాలు ఆన్‌లైన్‌లో వెల్లడించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రభుత్వాధికారి ఆ సైట్‌ను సందర్శించి తన అభిప్రాయాలను కూడా ఆన్‌లైన్‌లో వెల్లడిస్తారు. అన్నీ సరిగ్గా ఉంటే ఇసుక సరఫరా అవుతుంది. తర్వాత ఆ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్వహణ వ్యయం, పన్నులు, సుంకాలు ఇతర చెల్లింపులను ఆన్‌లైన్‌లో చేయాలి.
- ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు ప్రతి రీచ్‌లో థర్డ్ పార్టీ ఆడిట్ కమిటీలను నియమిస్తారు. రోజుకి ఒక రీచ్ నుంచి రవాణా చేయదగిన ఇసుక పరిమాణాన్ని ముందుగా నిర్ణయిస్తారు. మొదట బుక్ చేసుకున్న వారికి మొదటే ఇసుక సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలి. సీసీటీవీ కెమెరాల ద్వారా దీన్ని పర్యవేక్షించాలి.
- ఇసుక రవాణా చేసే వాహనాలపై 'ఇసుక ఉచిత రవాణా వాహనం' అని రాయాల్సి ఉంటుంది. రియల్ టైమ్, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థతో ఆ వాహనాలను అనుసంధానం చేయాలి. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీలను బలోపేతం చేయాలి.
- ఇసుక తవ్వకాలు, రవాణాను పర్యవేక్షించేందుకు గనుల శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తారు. రియల్ టైమ్‌లో ఇసుక రవాణాను పర్యవేక్షించేందుకు, వినియోగదారులకు, వాహనదారులకు మధ్య సమన్వయం ఉండేలా ప్రతి జిల్లాలో ఇసుక రవాణా పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.
- ఉచిత ఇసుక పథకంపై ఏవైనా ఫిర్యాదులుంటే ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 1800-599-4599కి కాల్ చేసి చెప్పవచ్చు. వినియోగదారుల నుంచి 24 గంటల పాటు ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఈ పథకంపై ఎప్పటికప్పుడు ప్రజల అభిప్రాయం తీసుకుంటూ సేవలు మెరుగుపరుస్తారు.



తుంగభద్ర గేట్లు మరమ్మతుల్లో భాగంగా డ్యాంపై ఏర్పాటు చేసిన క్రేన్



జిందాల్ వద్ద తుది దశలో ఉన్న స్టాప్‌లాగ్ సెగ్మెంట్లు

నేడే స్టాప్‌లాగ్ బిగింపు!

- తుంగభద్ర డ్యాం వద్ద ప్రక్రియ షురూ

బళ్లారి, కర్నూలు/అమరావతి-ఆంధ్రజ్యోతి/రాయదర్గం/గాంధీనగర్, ఆగస్టు 14: తుంగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్‌లాగ్ గేటు ఏర్పాటు ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. స్టాప్‌లాగ్ సెగ్మెంట్లను డ్యాంపైకి చేర్చేందుకు అవసరమైన రెండు భారీ క్రేన్లు(ఒక్కోటీ 50టన్నులు), ఇనుప యాంగ్లర్స్, హైడ్రో పాలీ ఫింగర్స్, ఇతర యంత్రసామగ్రిని తరలించారు. డ్యాంపై ఒత్తిడి పడకుండా ప్రత్యేకంగా ఫుట్‌పాత్ ట్రాక్‌ను నిర్మించారు. డ్యాం క్రస్ట్ గేట్ల వెడల్పు 60 అడుగులు.. ఎత్తు 20 అడుగులు. ఇంత భారీస్థాయిలో స్టాప్‌లాగ్‌ను ఒకేసారి అమర్చడం కష్టసాధ్యం కావడంతో ఐదు సెగ్మెంట్లు (ఒక్కోటీ 60 అడుగుల వెడల్పు, 4 అడుగుల ఎత్తు, బరువు 13 టన్నులు)గా విభజించి తయారు చేయిస్తున్నారు. వీటిని ఒకదానిపై ఒకటి అమర్చి వెల్డింగ్ చేస్తారు. డ్యాంకు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిందాల్ స్టీల్ కంపెనీ నుంచి మొదటి సెగ్మెంటును బుధవారం రాత్రి ఆనకట్ట వద్దకు భారీ వాహనంపై అత్యంత జాగ్రత్తగా.. పోలీసు బందోబస్తు నడుమ తరలించారు. హిందూస్థాన్, నారాయణ కంపెనీలకు ఆర్డర్ ఇచ్చిన చెరో రెండు సెగ్మెంట్లు గురువారం ఉదయానికి చేరుకుంటాయి. ఇవిహోస్పేట్ సమీపంలోనే ఉన్నా డ్యాం వద్దకు చేరేందుకు సుమారు 10కిమీ ప్రయాణించాల్సి ఉంటుంది. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రాత్రి సమయంలో తరలింపు చేపట్టారు. ఒక్కో సెగ్మెంటు తయారీలో 20మందికిపైగా కార్మికులు పాలుపంచుకున్నారు. కాగా.. డ్యాంలో ప్రస్తుతం 83 టీఎంసీలకుపైగా నీరు నిల్వ ఉంది. ఈ ప్రవాహ ఉధృతిలో స్టాప్‌లాగ్ ఏర్పాటు ఇంజనీరింగ్ నిపుణులకు సవాల్‌గా మారింది. ప్రాజెక్టు గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడు సూచనలు ఇస్తున్నారు. అయితే ఒకవేళ ఈ ప్రవాహంలో సెగ్మెంట్లు అమర్చడం సాధ్యం కాకపోతే అనివార్యంగా డ్యాంలో నీటినిల్వను 65 టీఎంసీలకు తగ్గించి ఒక్కో సెగ్మెంటును గ్రూవ్(గాడి)లోకి దింపేందుకు 'ప్లాన్ ఏ' సిద్ధం చేశారు. అదీ సాధ్యం కాకపోతే నీటినిల్వను 45 టీఎంసీల వరకు తగ్గించి సెగ్మెంట్లను అమర్చేందుకు 'ప్లాన్ బీ'కి రూపకల్పన చేశారు.

తుంగభద్ర వద్దకు పులిచింతల సిబ్బంది..

గురువారం మధ్యాహ్నం నుంచి ఐదు స్టాప్‌లాగ్ సెగ్మెంట్లను ఒకదానిపై మరొకటి దించి వెంటనే వెల్డింగ్ చేసేస్తారు. గతంలో పులిచింతల ప్రాజెక్టు గేటు తెగిపోయినప్పుడు.. అక్కడ స్టాప్‌లాగ్‌ను బిగించిన సిబ్బందిని ఇప్పుడు తుంగభద్ర డ్యాం వద్దకు రప్పించారు. క్రస్ట్‌గేటుకు 4అడుగుల మేర ప్రవాహం ఉన్నప్పటికీ సెగ్మెంట్లు అమర్చేందుకు తాము సిద్ధమని వారు చెప్పారు. ఒక్కో క్రేన్ బరువు 50టన్నులు కాగా.. లాగ్ బరువు 20 టన్నులు.. మొత్తం 70 టన్నులు ఉంది. ఈ బరువును డ్యాం బ్రిడ్జి సునాయాసంగా తట్టుకోగలుగుతుందని అధికారులు అంటున్నారు. గురువారం సాయంత్రానికి స్టాప్‌లాగ్ అమరిక పూర్తయి.. సంతోషకరమైన సమాచారం అందజేస్తామని ఏపీ జలవనరుల శాఖ అధికారులు ధీమాగా చెబుతున్నారు. ఇంకోవైపు.. స్టాప్‌లాగ్ అమర్చే పనులకు విఘ్నం కలుగకూడదని ఆకాంక్షిస్తూ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఓఆర్‌కే రెడ్డి టెంకాయ కొట్టి, డ్యాంకు హారతి ఇచ్చారు. అనంతరం మొదటి రోజు పనులు ప్రారంభించారు. ఇక సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధుల రాకతో పనులకు ఆటంకం కలుగుతోందని ఇంజనీర్లు ఆవేదన వ్యక్తంచేయడం.. ఇంకోవైపు స్టాప్‌లాగ్ ప్రక్రియ మొదలు కావడంతో బుధవారం నుంచి డ్యాం వద్దకు వీఐపీల ప్రవేశాన్ని నిషేధించారు. రాజకీయ ప్రముఖులు సహా ఏ ఒక్క ప్రముఖుడూ రాకుండా బలగాలను మోహరించారు.

35 టీఎంసీలు కాపాడుకునే చాన్సు!

తుంగభద్ర డ్యాంలో నీరు క్రమంగా తగ్గుతోంది. ఈ నెల 10న గేటు కొట్టుకుపోయే సమయానికి డ్యాంలో 105.788 టీఎంసీలు ఉండగా.. స్టాప్‌లాగ్ ఏర్పాటు కోసం దిగువకు నీటిని విడుదల చేస్తుండడంతో బుధవారం సాయంత్రానికి నిల్వలు 83.742 టీఎంసీలకు పడిపోయాయి. ఇన్‌ఫ్లో 32,900క్యూసెక్కులు ఉండగా.. డ్యాం నుంచి దిగువకు, వివిధ కాలువలకు 1,20,097 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. నిపుణుల ప్రయత్నాలు సవ్యంగా సాగి.. 1,625 అడుగుల మట్టంలో నీటి ప్రవాహ ఒత్తిడిని అధిగమించి స్టాప్‌లాగ్ సెగ్మెంట్ల అమరిక విజయవంతమైతే అదనంగా 35 టీఎంసీల వరకు కాపాడుకోవచ్చని అధికారులు అంటున్నారు. ఖరీఫ్ సాగుతోపాటు తాగునీటి సమస్య నుంచీ గట్టెక్కవచ్చని చెబుతున్నారు. వేసవిలో కొత్త క్రస్ట్‌గేటు ఏర్పాటు చేయిస్తామంటున్నారు.

తుంగభద్ర గేట్లు మార్చాలని రెండేళ్ల క్రితమే నివేదిక..!

- కన్నయ్యనాయుడు హెచ్చరించినా పట్టించుకోని బోర్డు అధికారులు

కర్నూలు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): 'తుంగభద్ర డ్యాం గేట్ల జీవితకాలం ముగిసిపోయింది.. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.. లేదంటే వరద ఒత్తిడికి కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.. ఏదైనా జరగరానిది జరిగితే తక్షణ మరమ్మతుల కోసం ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలి' అని రెండేళ్ల క్రితమే కన్నయ్య నాయుడు సూచించారు. ఆయన నివేదికను తుంగభద్ర బోర్డు అధికారులకు ఇస్తే.. అంతా బాగానే ఉందంటూ పక్కనపడేశారు. ఆ నిర్లక్ష్యం ఫలితంగానే 10న ప్రాజెక్టు 19వ గేటు కొట్టుకుపోయి.. తుంగభద్ర జలాలు కడలి వైపు పరుగులు పెడుతున్నాయని ఎమ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే బోర్డు అధికారులు, కర్ణాటక, ఏపీ ప్రభుత్వాలు స్పందించి గేట్లు, చైన్‌లింకులను నిపుణులతో తనిఖీ చేయించి, మరమ్మతులు చేసి ఉంటే తుంగభద్ర జలాలు సముద్రంపాలయ్యే పరిస్థితి వచ్చేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు అదే కన్నయ్యనాయుడి పర్యవేక్షణలోనే స్టాప్‌లాగ్ అమర్చే పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

రాష్ట్రమంతటా సోలార్ వెలుగులు!

- ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్
- సీఎం చంద్రబాబు సమక్షంలో ఎన్‌టీపీసీ వీవీఎన్‌ఎల్‌తో ఎన్ఎంఆర్‌డీఏపీ ఒప్పందం



చంద్రబాబు సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రభుత్వ, విద్యుత్ సంస్థల ప్రతినిధులు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో థర్మల్ విద్యుత్తు వినియోగాన్ని తగ్గించి సౌర విద్యుత్తు వాడకాన్ని పెంచాలని రాష్ట్ర ఇంధన సంస్థలు నిర్ణయించాయి. కేంద్ర ఇంధనశాఖ హరిత ఇంధనాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించడం, రాష్ట్రాలకు లక్ష్యాలను విధిస్తుండటం, విస్తృతంగా ప్రోత్సాహకాలు, రాయితీలు, నిధులు ఇస్తుండటంతో వాటిని సద్వినియోగం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. రాష్ట్రమంతా సోలార్ వెలుగులు నింపేలా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ సోలార్ విద్యుత్తును వినియోగించేలా ఎన్‌టీపీసీ వీవీఎన్ఎల్‌తో రాష్ట్ర సంప్రదాయేతర ఇంధన వనరుల సంస్థ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో బుధవారం ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఎన్‌టీపీసీ చైర్మన్ గురుదీప్ సింగ్, ఎన్‌టీపీసీ వీవీఎన్ఎల్ సీఈవో రేణు నారంగ్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఎన్ఆర్ఈడీఏపీ ఇన్‌చార్జి చైర్మన్, జెన్కో ఎండీ కేవీఎన్ చక్రధర బాబు పాల్గొన్నారు. ఈ ఒప్పందం మేరకు ప్రభుత్వ కార్యాలయాలకు ఎన్‌టీపీసీ వీవీఎన్ఎల్ సౌర విద్యుత్తును అందిస్తుంది. మరోవైపు గిరిజన తండాల్లో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద ప్రతి ఇరవై గిరిజన ఆవాసాలకూ సౌర విద్యుత్తు అందించేందుకు గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పథకం అమలు పోస్టర్‌ను బుధవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆవిష్కరించారు. కాగా, ఎనర్జీ రంగంలో "గ్రీనర్ ఫ్యూచర్" వైపు అడుగులు పడుతున్నాయని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఎన్‌టీపీసీ విద్యుత్తు వ్యాపార్ నిగమ్ లిమిటెడ్, రాష్ట్ర న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మధ్య ఒప్పందం అనంతరం ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'రాష్ట్రంలో హరితవిద్యుత్తు వినియోగం దిశగా అడుగుపడుతోంది. ప్రభుత్వ కార్యాలయ భవనాలన్నింటికీ సౌర విద్యుత్తును 2025 నాటికి అందించేందుకు కార్యాచరణను అమలు చేస్తున్నాం.. 25 ఏళ్లకు చేసుకున్న ఈ ఒప్పందం భవిష్యత్తులో సోలార్ విద్యుత్తు ధరలు తగ్గేందుకు దోహదపడుతుంది. దీర్ఘకాలంలో భారీ మొత్తంలో పొదుపు ఉంటుంది. ఎన్‌టీపీసీ విద్యుత్తు వ్యాపార్ నిగమ్ లిమిటెడ్‌తో 300 మెగావాట్ల విద్యుత్తు కొనుగోలుకు ఎన్ఎంఆర్‌ఈడీఏపీ ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సోలార్ ప్యానల్‌లను ఏర్పాటు చేసి సౌరవిద్యుత్తును అందిస్తారు. ఒప్పందం వల్ల ఏటా రూ.118.27 (18% ప్లాంట్ లోడ్ రిలీఫ్) మేర పొదుపవుతుంది. ఇలా 25 ఏళ్లకు రూ.2957 కోట్ల మేర ఆదా చేయగలుగుతాం. దీంతో పాతికేళ్లలో 85.25 టన్నుల కార్బన ఉద్గారాలను తగ్గించవచ్చు' అని చంద్రబాబు పేర్కొన్నారు.



వాకిటి శ్రీనివాసులు మృతదేహాన్ని పరిశీలిస్తున్న కర్నూలు ఎస్పీ బిందుమాధవ్

వేట కొడవళ్లతో నరికి.. కారం చల్లి టీడీపీ నాయకుడి హత్య

- బహిర్భూమికి వెళ్లగా వెనుక నుంచి తలపై దాడి
- ప్రతిపక్ష వైసీపీ నేతలపై అనుమానాలు

పత్తికొండ, ఆగస్టు 14: బహిర్భూమికి వెళ్లిన టీడీపీ నాయకుడిని వెనుక నుంచి వేటకొడవళ్లతో తలపై నరికి అతి దారుణంగా చంపేశారు. అనంతరం నిందితుల ఆనవాళ్లు తెలియకుండా మృతదేహంపైనా, చుట్టుపక్కల కారం చల్లి పరారయ్యారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగిందీ ఘోరం. హోసూరు గ్రామం మొదటి నుంచి టీడీపీకి కంచుకోటగా ఉంది. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వాకిటి శ్రీనివాసులు(45) ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపులో క్రియాశీలకంగా పనిచేశారు. బుధవారం తెల్లవారు జామున ఐదు గంటల సమయంలో ఆయన ఇంటి నుంచి పొలాల్లో బహిర్భూమికి వెళ్లారు. ఆ సమయంలో దుండగులు వెనుక నుంచి ఆయన తలపై వేటకొడవళ్లతో దాడిచేసి చంపారు. అనంతరం మృతదేహంపైనా, చుట్టుపక్కల కారం చల్లి పరారయ్యారు. అనంతరం బహిర్భూమికి వెళ్లిన కొందరు శ్రీనివాసులు మృతదేహాన్ని చూసి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ జయన్న, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. క్లూస్‌టీం ఘటన స్థలంలో ఆధారాలను సేకరించింది. పోలీస్ జాగిలం ఘటన స్థలం నుంచి శ్రీనివాసులు మామ ఇంటికి, అక్కడి నుంచి శ్రీనివాసులు ఇంటికి వెళ్లింది. తిరిగి హత్య జరిగిన స్థలానికి చేరుకుని పొలాల గుండా పత్తికొండ -గుంతకల్లు ప్రధాన రహదారికి, అక్కడి నుంచి తిరిగి హత్య జరిగిన ప్రాంతానికి చేరుకుంది. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు హుటాహుటిన అక్కడికి చేరుకొని బాధితుని కుటుంబానికి గుర్తు కంటతడిపెట్టారు.

రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేకేనా?

2013లో సర్పంచ్ ఎన్నికల్లో శ్రీనివాసులు భార్య శారద టీడీపీ మద్దతుతో సర్పంచిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2014లో రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం రావడంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ టీడీపీలో కీలక నాయకుడిగా శ్రీనివాసులు ఎదిగారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ టీడీపీ గెలుపు కోసం శ్రీనివాసులు క్రియాశీలకంగా పనిచేశారు. ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితంగా మెలిగి, మండలస్థాయి నామినేటెడ్ పదవుల రేసులో నిలిచారు. దీన్ని జీర్ణించుకోలేని గ్రామంలోని ఓ వర్గం హత్య చేయించి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, శీనివాసులు హత్యపై అన్నికోణాల్లో విచారణ వేగవంతం చేస్తున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు.

జగన్‌వి హత్యా రాజకీయాలు: మంత్రి బీసీ

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): వైసీపీ హత్యారాజకీయాలకు పెట్టింది పేరని, అధికారం కోల్పోయిన తర్వాత హత్యారాజకీయాలతో తమ పార్టీని నిలబెట్టుకోవాలని జగన్ అండ్ గ్యాంగ్ ప్రయత్నిస్తోందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. శ్రీనివాసులును వైసీపీ నాయకులు అత్యంత కిరాతకంగా పొట్టనపెట్టుకున్నారని విమర్శించారు.

విధ్వంసం సృష్టించాలన్నదే వ్యూహం

- టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో లేళ్ల, నందిగం, తలశిల, అవినాశ్ కీలక పాత్ర
- ఘటన సమయంలో వారంతా కారులో కూర్చుని కార్యకర్తలను రెచ్చగొట్టారు
- ముందస్తు బెయిలిస్తే దర్యాప్తుపై ప్రభావం
- సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): "టీడీపీ కేంద్ర కార్యాలయంపై మూకదాడి వ్యవహారంలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, మాజీ ఎంపీ నందిగం సురేశ్, వైసీపీ నేత దేవినేని అవినాశ్‌లది కీలకపాత్ర" అని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ బుధవారం హైకోర్టుకు తెలిపారు. కార్యాలయం బయట వాహనాల్లో కూర్చుని విధ్వంసం సృష్టించాలని కార్యకర్తలను రెచ్చగొట్టారని వివరించారు. దాడి సమయంలో వీరందరూ కార్యాలయం వద్దే ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలు, ఇతర సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాలను కోర్టు ముందు ఉంచామన్నారు. "కేసు దర్యాప్తు ముందుకు సాగకుండా కొందరు నాయకులు దర్యాప్తు అధికారులను ప్రభావితం చేశారు. అప్పటి దర్యాప్తు అధికారుల నుంచి వారి వివరాలను సేకరిస్తున్నాం. కేసు దర్యాప్తు జాప్యానికి అప్పటి దర్యాప్తు అధికారులు చెప్పిన కారణాలు సంతృప్తికరంగా లేవు. దీంతో ఇప్పటికే ముగ్గురు అధికారులను సస్పెండ్ చేశాం. బాధితుల మెడికల్ సర్టిఫికెట్లు వెలుగులోకి రాకుండా అధికారులు తొక్కిపెట్టారు. పిటిషనర్లకు పూర్వ నేరచరిత్ర ఉంది. నిందితులకు చట్టం అంటే భయం లేదు. పట్టపగలు ఓ పార్టీ కార్యాలయంపై దాడికి దిగారు. పార్టీ కార్యాలయంపై దాడి వెనుక కుట్ర కోణాన్ని తేల్చాల్సి ఉంది. నిందితుల ఫోన్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు కాల్ రికార్డులను సేకరించాల్సి ఉంది. దాడికి ముందు నిందితులు అందరూ వైసీపీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఆ తర్వాత వాహనాల్లో వచ్చి టీడీపీ కార్యాలయంపై మూకదాడికి పాల్పడ్డారు. ఎవరి ప్రోద్బలంతో వారు వైసీపీ కార్యాలయం వద్దకు చేరుకున్నారో తేల్చాల్సి ఉంది. కేసులో ఇప్పటివరకు 117 మందిని నిందితులుగా చేర్చాం. ఈ దశలో పిటిషనర్లకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దు" అని వాదించారు. ప్రాసిక్యూషన్ తరఫు వాదనలు ముగియడంతో పిటిషనర్ల తరఫు రిప్లయ్ కోసం విచారణను ఈ నెల 21కి వాయిదా వేశారు. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పిన్నెల్లి బెయిల్ పిటిషన్లు తగిన బెంచ్ ముందు ఉంచండి

- రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశం

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): వైసీపీ సీనియర్ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు వేర్వేరు బెయిల్ పిటిషన్లు బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చాయి. ఎన్నికల సందర్భంగా ఈవీఎం, వీవీప్యాట్‌ను ధ్వంసం చేయడంతోపాటు అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ శేష గిరిరావుపై పిన్నెల్లి దాడి చేశారు. అదేవిధంగా నాగశిరోమణి అనే మహిళను దూషించారు. దీంతో పాటు పోలింగ్ మరుసటి రోజు కారంపూడి సీఐ నారాయణ స్వామిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలకు సంబంధించి పిన్నెల్లిపై కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ పిటిషన్లను విచారణ నిమిత్తం తగిన బెంచ్ ముందు ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వీఆర్‌కె కృపాసాగర్ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు.

ఎన్నికల అఫిడవిట్ కేసులో పెద్దిరెడ్డికి హైకోర్టు నోటీసులు

మాజీ మంత్రి, పుంగనూరు వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్(ఈపీ)హైకోర్టులో విచారణకు వచ్చింది. న్యాయమూర్తి జస్టిస్ ఊటుకూరి శ్రీనివాస్ వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తదితరులకు నోటీసులు జారీ చేశారు. విచారణను సెప్టెంబరు9కి వాయిదా వేశారు.

వంశీపై కేసు వివరాలు ఇవ్వండి: హైకోర్టు

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గన్నవరంలో ఉన్న టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసీపీ నేత వల్లభనేని వంశీ వేసిన పిటిషన్ బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. విచారణను ఈనెల 20కి వాయిదావేసింది. అప్పటి వరకు పిటిషనర్‌పై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వీఆర్‌కే కృపాసాగర్ ఆదేశించారు.

ఉదయ్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దు!

- కావాలనే విచారణ ఆలస్యం చేస్తున్నారు
- తెలంగాణ హైకోర్టులో సీబీఐ, సునీత వాదనలు
- వివేకా హత్య కేసులో బెయిల్‌పై తీర్పు రిజర్వు

హైదరాబాద్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఏపీ మాజీ సీఎం జగన్ బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడైన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి.. సీబీఐ కోర్టులో ఈ కేసు విచారణను ముందుకు కదలకుండా ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, సీబీఐ తరఫున న్యాయవాదులు ఆరోపించారు. విచారణ ఆలస్యం అవుతోందన్న కారణంతో హైకోర్టులో బెయిల్ కోరుతున్నారని తెలిపారు. ఈ కేసులో ఏ-6గా ఉన్న ఉదయ్‌రెడ్డి తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె. లక్ష్మణ్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. సీబీఐ తరఫున న్యాయవాది అనిల్ తన్వర్ వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ ఒక్కడే సీఆర్పీసీ 207(దర్యాప్తు ఏజెన్సీ సేకరించిన మెటీరియల్ కాపీలు ఇవ్వడం)లో భాగంగా సీబీఐ అందించిన హార్డ్‌డిస్క్‌లు ఓపెన్ కావడం లేదని, దీనిలో 15 లక్షల పైచిలుకు ఫైల్స్ ఉన్నాయని.చదవడానికి వీలుగా లేవని సీబీఐ కోర్టులో అభ్యంతరం వ్యక్తంచేస్తూ అప్లికేషన్ దాఖలు చేశారని పేర్కొన్నారు. సీబీఐ కోర్టు ఆదేశాలతో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్(ఎఫ్ఎస్ఎల్) నిపుణులు వచ్చి హార్డ్‌డిస్క్‌ల్లోని ఎలక్ట్రానిక్ ఫైల్స్‌ను ఓపెన్ చేసి చూపించారని పేర్కొన్నారు. అయినప్పటికీ సీబీఐ అందించిన ఫైల్స్ ఓపెన్ కావడం లేదంటూ వాయిదాలు తీసుకున్నారని పేర్కొన్నారు. అదే నిందితుడు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసి.. సీబీఐ కోర్టులో విచారణ ఆలస్యం అవుతోంది కాబట్టి బెయిల్ ఇవ్వాలని కోరడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలకు కేవలం అనారోగ్య కారణాలతో హైకోర్టు బెయిల్ ఇచ్చిందని.. వారితో ఉదయ్‌రెడ్డికి పోలిక లేదన్నారు. భాస్కర్‌రెడ్డి, అవినాశ్‌రెడ్డిలకు అతడు అత్యంత సన్నిహితుడని తెలిపారు. నిందితుడికి బెయిల్ ఇవ్వరాదని అభ్యర్థించారు. కాగా, వివేకా కుమార్తె సునీత తరఫున సీనియర్ న్యాయవాది నళిన్‌కుమార్ వాదనలు వినిపించారు. ఉదయ్‌కి బెయిల్ ఇస్తే సాక్షులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని తెలిపారు.

జగన్ అక్రమాస్తుల కేసు.. విచారణ నుంచి తప్పుకొన్న న్యాయమూర్తి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినా ఆ పద్ధతినే అనుసరించాలని అప్పట్లో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును గతేడాది మే నెలలో ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. బుధవారం ఈడీ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే.. కేసు ప్రారంభమైన వెంటనే తాను విచారణ నుంచి తప్పుకొంటున్నానని జస్టిస్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధమవగా జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయనున్నట్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. సెప్టెంబరు 2 నుంచి మొదలయ్యే వారంలో సీజేఐ ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని ఆయన ఆదేశించారు.

తప్పులు చేయొద్దు!

(మొదటి పేజీ తరువాయి)

ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజే అన్నక్యాంటీన్లను పునఃప్రారంభిస్తున్నామన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దుచేశామని గుర్తుచేశారు. '16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు ముందడుగు వేశాం. దేశంలో తొలిసారి నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం ఇసుక, మద్యంలో దోచేసింది. మనం ఇసుక ఉచితంగా అందిస్తున్నా.. వైసీపీ బురద జల్లుతోంది. సీనరేజీ, రవాణాకు మాత్రమే సొమ్ము చెల్లించాలి. ఇసుకకు రూపాయి కూడా చెల్లించనక్కర్లేదు. ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం. ఇప్పటికే 60 రోజుల పాలన పూర్తయింది. రాష్ట్రం అన్ని రకాలుగా, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మెరిట్ ప్రకారం త్వరలోనే నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. జనసేన, బీజేపీతో కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కూడా సహకరిస్తోంది. 2019లో 151 సీట్లు గెలిచిన పార్టీ 11 సీట్లకు పరిమితమైందంటే.. ఏ విధంగా పరిపాలించారో అర్థం చేసుకోవచ్చు. వైసీపీ కోలుకోలేని స్థితికి వెళ్లింది. మనం మళ్లీ గెలవాలంటే నిత్యం ప్రజల్లో ఉండాలి. గత ఐదేళ్లు పార్టీ కోసం త్యాగాలు చేశారు. కొందరు బాగా నష్టపోయారు' అని తెలిపారు. పార్టీ నేతలు, కార్యకర్తలందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

రేపే టీడీపీ ఆఫీసుకు సీఎం

మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో సీఎం చంద్రబాబు పాల్గొనే ప్రజావినతుల స్వీకార కార్యక్రమం షెడ్యూల్ మారింది. శనివారం ఆయన వచ్చి వినతులు స్వీకరించాల్సి ఉంది. అయితే ఆయన ఆ రోజున అందుబాటులో ఉండడం లేదని.. ఒకరోజు ముందు శుక్రవారం వచ్చి అర్జీలు తీసుకుంటారని పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబు వెల్లడించారు.

రోజూ రావాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

రోజూ ఉదయం ఇతర అధికారుల మాదిరిగా కార్యాలయానికి వచ్చి రిజిస్టర్‌లో సంతకం చేయాలి. అప్పుడే వారు డ్యూటీలో ఉన్నట్లు లెక్క. అయితే కొంతమంది మాత్రం డీజీపీ కార్యాలయానికి రాకపోగా, రాష్ట్రం వదిలి వెళ్లిపోయారు. ఎక్కడెక్కడో తిరుగుతున్నారు. ఇది సర్వీస్ నిబంధనలకు పూర్తి విరుద్ధం కావడంతో డీజీపీ రంగంలోకి దిగారు. పోస్టుల కోసం ఎదురుచూస్తున్న 16 మంది ఐపీఎస్‌లు రోజూ కార్యాలయానికి రావాలంటూ మెమోరాండం జారీ చేశారు. కార్యాలయం వెయిటింగ్ హాల్‌లో ఉండే రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని స్పష్టం చేశారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం ఆఫీస్ వేళలు ముగిసే వరకూ అక్కడే ఉండాలని, ఆఫీస్ నుంచి వెళ్లే ముందు మరోసారి రిజిస్టర్‌లో సంతకం చేయాలని ఆదేశించారు. వీరంతా నిత్యం కార్యాలయానికి రావాలని, అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. వెయిటింగ్‌లో ఉన్న పీ.ఎస్.ఆర్. ఆంజనేయులు, పి.వి. సునీల్‌కుమార్, ఎన్. సంజయ్, కాంతి రాణా టాటా, జి.పాలరాజు, కొల్లి రఘురామి రెడ్డి, ఆర్.ఎన్. అమ్మిరెడ్డి, సీహెచ్. విజయరావు, విశాల్ గున్ని, అన్బురాజన్ కె.కె.ఎన్, వై.రవిశంకర్ రెడ్డి, వై.రిశాంత్ రెడ్డి, కె.రఘువీరారెడ్డి, పి.పరమేశ్వరరెడ్డి, పి. జాషువా, కృష్ణకాంత్ పటేల్‌ను హెడ్‌క్వార్టర్స్‌లో రోజూ అందుబాటులో ఉండాలని డీజీపీ ఆదేశించారు.

ఐఏఎస్‌లదీ అదే దారి...

ఐపీఎస్‌లతో పాటు కొందరు ఐఏఎస్ అధికారులు కూడా అదే దారిలో ఉన్నారు. వెయిటింగ్ పీరియడ్‌ను ఎంజాయ్‌మెంట్ పీరియడ్‌గా భావిస్తున్నారు. వీరు కూడా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండి నిత్యం సీఎస్ కార్యాలయానికి రావాల్సి ఉంటుంది. అక్కడ రిజిస్టర్‌లో సంతకం చేసి సాయంత్రం పని వేళలు ముగిసేవరకూ సీఎస్‌కు అందుబాటులో ఉంటూ ఆయన చెప్పిన విధులు నిర్వహించాలి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐఏఎస్‌లందరినీ బదిలీ చేసింది. 11 మందికి మాత్రం పోస్టింగ్ ఇవ్వలేదు. వీరిలో శ్రీలక్ష్మి, రజత్ భార్గవ్, గోపాలకృష్ణ ద్వివేది, ప్రవీణ్ ప్రకాశ్, ముత్యాలరాజు, మురళీధర్‌రెడ్డి, నారాయణ భరత్‌గుప్తా, మాధవీలత, పి.అనిల్‌కుమార్ రెడ్డి, కె.నీలకంఠ రెడ్డి, డి.హరిత పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇందులో చాలామంది హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేరని తెలుస్తోంది. కొంతమంది హైదరాబాద్ వెళ్లిపోగా, మరికొందరు తమ సొంత పనుల్లో బిజీబిజీగా ఉన్నట్లు సమాచారం. వీరి వ్యవహారంపై సీఎస్ కార్యాలయం స్పందించి ప్రత్యేక సర్క్యులర్ జారీ చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



విజయవాడ వీధుల్లో 3,303 అడుగుల జాతీయ జెండా రెపరెపలు

జాతీయ సమైక్యతను చాటుతూ విజయవాడ నగర వీధుల్లో బుధవారం 3,303 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన సాగింది. దూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో సాగిన ఈ ర్యాలీని లేబర్ కాలనీ స్టేడియం ప్రాంగణంలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ప్రారంభించారు. సితార సెంటర్ నుంచి సొరంగం చిట్టినగర్, కేబీఎన్ కాలేజి మీదుగా పంజా వరకు ఈ ర్యాలీ సాగింది. ఎంపీ కేశినేని శివనాథ్, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడారు. సుజనా చౌదరి బైక్ ర్యాలీతో జెండా ప్రదర్శనలో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు జలీల్‌ఖాన్, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా, దూండీ రాకేశ్, బీజేపీ నేత అడ్డూరి శ్రీరామ్, జనసేన నాయకులు బాడిత శంకర్, మాదిగాని గురునాథ్ పాల్గొన్నారు. - విజయవాడ(భవానీపురం)

చేనేత డిజైనర్ నాగరాజుకు గవర్నర్ ఆహ్వానం



ధర్మవరం, ఆగస్టు 14: శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన ప్రముఖ చేనేత డిజైనర్ నాగరాజుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ నిర్వహించే విందులో పాల్గొనే అరుదైన అవకాశం దక్కింది. ఈమేరకు గవర్నర్ నుంచి వచ్చిన ఆహ్వాన పత్రాన్ని డిజైనర్ నాగరాజుకు ఆర్డీవో వెంకటశివరామిరెడ్డి బుధవారం అందజేశారు. దేశనాయకులు, ప్రముఖ రాజకీయ నేతల చిత్రాలను నాగరాజు పట్టు వస్త్రాలపై ఆవిష్కరించారు. ప్రముఖ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు దేవతామూర్తుల చిత్రాలతో వస్త్రాలను సమకూర్చారు. ఆయన ప్రతిభను గుర్తించిన గవర్నర్.. విందుకు ఆహ్వానం పంపారు. ఇది తనకు మరిచిపోలేని అనుభూతి అని నాగరాజు చెప్పారు.

ఆకులు, సబ్బులపై జాతీయ నాయకుల చిత్రాలు

» దేశభక్తిని చాటుతున్న టీచర్ గోవిందరాజులు కళా ప్రదర్శన





రావి ఆకుపై చెక్కిన గాంధీజీ చిత్రంతో పిల్లి గోవిందరాజులు, సబ్బుబిళ్లలపై చెక్కిన జాతీయ నాయకుల చిత్రాలు

గొల్లప్రోలు రూరల్, ఆగస్టు 14: ఆకులు, సబ్బుబిళ్లలపై జాతీయ నాయకుల చిత్రాలు చెక్కి, అందరి ప్రశంసలు అందుకుంటున్నారు కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు. లీఫ్‌కార్వింగ్ కళ ద్వారా రావి ఆకుపై గోవిందరాజులు జాతిపిత మహాత్మగాంధీని చిత్రించారు. సబ్బు బిళ్లలపై జాతీయ నాయకులు, ప్రముఖులు, స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించిన సుభాష్‌చంద్రబోస్, బాలగంగాధర తిలక్, ఇందిరాగాంధీ, అబ్దుల్‌కలాం, స్వామి వివేకానంద, ఛత్రపతి శివాజీ, రవీంద్రనాథ్ ఠాకూర్, జాతీయచిహ్నం, లాల్‌బహదూర్ శాస్త్రి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తదితరుల చిత్రాలను చెక్కారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుద్దీపాల ధగధగలతో కర్నూలులోని కొండారెడ్డి బురుజు

గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం



» మత్తు పదార్థాల కట్టడికి కూటమి సర్కారు చర్యలు

» ఏఎన్‌టీఎఫ్ చీఫ్‌గా ఆకే రవికృష్ణ నియామకం

» 724 మంది పోలీసు సిబ్బందితో రంగంలోకి..

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): జగన్ రెడ్డి పాలనలో ఊరూరా వ్యాప్తి చెందిన గంజాయి, డ్రగ్స్ కట్టడికి టీడీపీ కూటమి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ)లో సమర్థవంతంగా పనిచేసిన ఐజీ ర్యాంకు అధికారి ఆకే రవికృష్ణను రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ (ఏఎన్‌టీఎఫ్) అధిపతిగా నియమించింది. అమరావతిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఒక సెల్ ఏర్పాటు చేయబోతోంది. ఇద్దరు ఎస్పీలు, నలుగురు అడిషనల్ ఎస్పీలు, ఆరుగురు డీఎస్పీలు కీలకంగా వ్యవహరిస్తారు. ప్రతి జిల్లాలోనూ ఒక ఏఎన్‌టీఎఫ్ సెల్ ఏర్పాటు చేసి 26మంది ఎస్‌ఐల నేతృత్వంలో సిబ్బంది గంజాయి, డ్రగ్స్ కట్టడికి కృషి చేస్తారు. రెగ్యులర్ ఎస్పీ మొత్తం ఆపరేషన్స్ చూస్తే, నాన్ కేడర్ ఎస్పీ అడ్మినిస్ట్రేషన్ చూస్తారు. నలుగురు అడిషనల్ ఎస్పీలలో ఇద్దరు టాస్క్‌ఫోర్స్‌లో కీలకంగా వ్యవహరిస్తే మరో ఇద్దరు దర్యాప్తు, అడ్మిన్ బాధ్యతలు చూస్తారు. ఆరుగురు డీఎస్పీలలో రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్‌లో ఇద్దరు, టెక్నికల్ వింగ్, దర్యాప్తు-ప్రాసిక్యూషన్, అడ్మిన్, లీగల్ అండ్ ట్రైనింగ్‌కు ఒక్కొక్కరు ఉంటారు. రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ నుంచి ఏడీ స్థాయి అధికారి, లీగల్ అడ్వైజర్‌గా పబ్లిక్ ప్రాసిక్యూటర్, చీఫ్ ఎనలైటికల్ ఆఫీసర్‌గా సంబంధిత శాఖ నుంచి నిపుణుడు ఏఎన్‌టీఎఫ్‌లో డిప్యుటేషన్‌పై పనిచేస్తారు. అయితే గంజాయి సాగు, సరఫరా మొదలుకొని విక్రయాల వరకూ ఎవరు పట్టుబడినా వారిపై అమరావతిలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేస్తున్న ఏఎన్‌టీఎఫ్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేస్తారు. డీఎస్పీ ర్యాంకు అధికారి నేతృత్వంలో ఐదుగురు సీఐలు, పదిమంది ఎస్‌ఐలు, పది మంది హెడ్ కానిస్టేబుళ్లు, 40మంది కానిస్టేబుళ్లు, 8మంది హోంగార్డులు, 8మంది డ్రైవర్లు కలిపి మొత్తం 82మంది ఉంటారు. ఏఎన్‌టీఎఫ్ ప్రధాన కార్యాలయంలో ఐజీతోపాటు ఎస్పీలు, సిబ్బంది, మినిస్టీరియల్ అందరూ కలిపి 160మంది పని చేస్తారు. రాష్ట్రంలోని 26జిల్లాల్లోని నార్కోటిక్ కంట్రోల్ సెల్స్‌లో సీఐలు, ఎస్‌ఐలు, ఇతర యూనిఫామ్ సిబ్బంది మొత్తం 461మందిని నియమించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖకు అనుమతిచ్చింది. అదనంగా సైబర్, ఫోరెన్సిక్ నిపుణులు, ఇతర సహాయ సిబ్బంది 110మందిని అవుట్ సోర్సింగ్ ద్వారా తీసుకోవచ్చు.

కట్టడి కార్యాచరణ ఎలాగంటే...

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల ఆధారంగా డ్రగ్స్ కట్టడికి యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగేందుకు నడుం బిగిస్తోంది. మత్తు పదార్థాల నిల్వ, స్మగ్లింగ్, విక్రయాలతోపాటు గంజాయి సాగు, సరఫరాకు సంబంధించి మొదట సమాచారాన్ని ఏఎస్‌టీఎఫ్ సేకరిస్తుంది. తమ ఇంటెలిజెన్స్‌తోపాటు పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ విభాగాల సహకారం తీసుకుంటుంది. మరోవైపు టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి కచ్చితమైన సమాచారం ఇచ్చే వారికి నగదు బహుమతి అందజేస్తారు. ఇప్పటికే నమోదైన కేసులు, నిందితుల వివరాలు, గంజాయి సాగు తదితర విషయాలను విశ్లేషించుకుని కట్టుదిట్టమైన నిఘాతో సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత యాంటీ డ్రగ్ స్క్వాడ్ బృందాలతో గంజాయి సాగును ధ్వంసం చేసి నిల్వ కేంద్రాలపై దాడులు చేస్తారు. స్మగ్లర్లను గుర్తించి విక్రయదారులను సైతం అరెస్టు చేసి కేసులు పెట్టి జైలుకు పంపుతారు. ఇప్పటి వరకూ పట్టుబడిన వారిలో అమాయక గిరిజనులే ఎక్కువగా ఉన్నందున ఇకపై అసలు సూత్రధారుల వేట మొదలవుతుంది. గంజాయి, డ్రగ్స్ కేసుల్లో పట్టుబడ్డ ప్రతి ఒక్కరి నుంచి చైన్ లింక్ ద్వారా మూలాల్లోకి వెళతారు. పొరుగు రాష్ట్రాల్లో ఉన్నా సరే పట్టుకొచ్చి జైల్లో పెడతారు. కింగ్‌పిన్‌ల ఆస్తులు జప్తు చేస్తారు.

చెక్ పోస్టులు.. ఫేషియల్ రికగ్నైజేషన్లు

గంజాయి ఎక్కువగా మన రాష్ట్రంలోని అల్లూరి సీతారామ రాజు జిల్లాలో మాత్రమే సాగవుతోంది. అక్కడ సాగవుతున్న దాని కన్నా పట్టుబడుతున్నది ఎక్కువగా ఉంది. ఇదేలా అంటే పొరుగు రాష్ట్రమైన ఒడిశా నుంచి అక్రమ మార్గంలో ఏపీలోకి వస్తోంది. దీన్ని కట్టడి చేసేందుకు సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఫేషియల్ రికగ్నైజేషన్, ఆటోమెటిక్ నంబర్ డిటెక్షన్‌తో వ్యవస్థలతో కూడిన సీసీ కెమెరాలు అమర్చుతారు. అంతిమంగా ఏఐ టెక్నాలజీ సాయంతో గంజాయి, డ్రగ్స్ సరఫరాదారులకు జైలు శిక్ష పడేలా చేయడమే లక్ష్యంగా ఏఎన్‌టీఎఫ్ పనిచేయనుంది.

దేశ నిర్మాణానికి పునరంకితం అవుదాం

» ప్రజలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపు

» ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి: సీఎం చంద్రబాబు

» త్యాగాల పునాదులపైనే దేశ నిర్మాణం: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. 'స్వాతంత్ర్య కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులందరినీ స్మరించుకునే రోజు. స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలు జరిగేనాటికి, దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే దిశగా, వికసిత్ భారత్ స్ఫూర్తితో అడుగులు వేస్తూ, దేశ నిర్మాణానికి పునరంకితం అవుతామని మనం అందరం ప్రతిజ్ఞ చేద్దాం' అని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఈ మేరకు బుధవారం రాజ్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. గ్రామస్థాయి కార్యకర్తలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. 'హర్ ఘర్ తిరంగాలో భాగంగా ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్, విజన్-2047 లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయి. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మన తెలుగు వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం' అని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓ ప్రకటన చేస్తూ... 'మన దేశం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పొందటానికి జీవితాలు, ప్రాణాలు ధారపోసిన మహానుభావులందరినీ మనస్ఫూర్తిగా స్మరించుకోవాలి. మహానుభావులందరి త్యాగాల పునాదులపైనే మన దేశ నిర్మాణం సాగింది' అన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ పతాకం: సీఎస్

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగుర వేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ పిలుపినిచ్చారు. 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమంపై బుధవారం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించి, కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హర్‌ఘర్ తిరంగా కాన్వాస్‌పై సీఎస్ సంతకం చేశారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

» హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం ముస్తాబు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అమరావతిలోని రాష్ట్ర హైకోర్టు, శాసనసభ, మండలి, సచివాలయం ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఈ భవనాలను శోభాయమానంగా అలంకరించారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని, ఈనెల 15న గురువారం ఉదయం 7.45 గంటలకు సచివాలయం మొదటి బ్లాక్ ముందు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. ఉదయం 8 గంటలకు రాష్ట్ర అసెంబ్లీ భవనం ప్రాంగణంలో శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఉదయం 8.15 గంటలకు అసెంబ్లీ భవనం ముందు స్పీకర్ అయ్యన్న జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఉదయం 10 గంటలకు నేలపాడులోని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వద్ద ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

జోగి రాజీవ్‌ను కస్టడీకి ఇవ్వండి

» పిటిషన్ దాఖలు చేసిన ఏసీబీ

» రాజీవ్ తరపున బెయిల్ పిటిషన్

» కౌంటర్లు వేయాలని ఇరుపక్షాలకు కోర్టు ఆదేశం

విజయవాడ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : సీఐడీ జప్తులో ఉన్న అగ్రిగోల్డ్ భూములను దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ చేయించుకున్న కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు రాజీవ్‌ను కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు రాజీవ్‌ను వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని ఆ పిటిషన్ కోరారు. అదేవిధంగా రాజీవ్‌కు బెయిల్ ఇవ్వాలని ఆయన తరుపున న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై కౌంటర్లను దాఖలు చేయాలని ఇరు పార్టీలను న్యాయాధికారి హిమబిందు ఆదేశించారు. విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేశారు.

ఐజీ రవిప్రకాశ్‌కు రాష్ట్రపతి మెడల్



న్యూఢిల్లీ, అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(సెబ్) రవిప్రకాశ్ మీసాల, ఇన్‌స్పెక్టర్ దండు గంగరాజులకు ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు లభించాయి. స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా కేంద్ర హోంశాఖ.. దేశంలో విశిష్ట సేవలు అందించిన యూనిఫామ్ సర్వీసులకు మెడల్స్ ప్రకటించింది. రాష్ట్రంలో పోలీసు సర్వీసులో ఉన్న మరో 19 మందికి, ఫైర్ సర్వీసులో ఒకరికి ప్రతిభా సేవా పతకాలను ప్రకటించారు. చిత్తూరు జిల్లాలో జన్మించిన రవిప్రకాశ్ 1998లో కరీంనగర్ డీఎస్పీగా, విజయవాడలో డీసీపీగా, గోదావరి జిల్లాల ఎస్పీగా, అనంతపురం రేంజ్ డీఐజీగా, ఏసీబీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. సెబ్ విభాగం ఐజీగా ప్రస్తుతం పనిచేస్తున్న ఆయనకు పోలీసు శాఖలో సమర్థవంతుడిగా పేరుంది. మెరిటోరియస్ సర్వీసు విభాగంలో అడిషనల్ ఎస్పీ విష్ణు నారిడి, డీఐజీ లక్ష్మీ ఎన్ఎస్‌జె, డీఎస్పీలు గోపాలకృష్ణ సోమసాని, మురళీ కృష్ణ తక్కెల్లపాటి, శ్రీనివాసులు పెదరాసి, ఏఎస్పీ రామచంద్ర మూర్తి కొండుమహంతి, గ్రూప్ కమాండర్ ఉదయ భాస్కర్ దేశబత్తిన, ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి రాజు కనుమూరి, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీ నరసింహారావు సిరికి, శ్రీనివాసరావు గద్దం, వీరవెంకట సత్యసాంబశివరావు తోటకూర, వెంకటసుబ్బారాయుడు జింకా, డి.భక్తవత్సల రాజు, షేక్ చిన్న సైదా, కె.గోవిందరాజులు, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ చిన్నం మార్టిన్ లూథర్ కింగ్ తదితరులకు ఈ పతకాలను ప్రకటించారు. అలాగే, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఈశ్వరరావుకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాన్ని, ఏఎస్‌ఐ జె.సుధాకర్‌కు ప్రతిభా పురస్కారాన్ని ప్రకటించారు.

మరో సీఐకి కూడా.. 19 మందికి ప్రతిభా సేవా పతకాలు

దక్షిణ మధ్య రైల్వేలో ఒకరికి విశిష్ట సేవా పతకం

ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవం..!



విశాఖపట్నం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి ఎమ్మెల్సీ(స్థానిక సంస్థల కోటా)గా వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. ఈ ఎన్నికలకు కూటమి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. ఇక స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షేక్ షఫీ బుధవారం పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో బొత్స ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుంది. అందువల్ల ఆరోజు సత్యనారాయణ ఎన్నికను అధికారికంగా ప్రకటించనున్నారు. తొలుత బుధవారం ఉదయం నామినేషన్ల పరిశీలనలో బొత్స సత్యనారాయణ, షేక్ షఫీ నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం షఫీ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. జిల్లాలో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన వంశీకృష్ణ శ్రీనివాస్ వైసీపీ నుంచి జనసేనలో చేరడంతో ఈ ఉప ఎన్నిక నిర్వహించాల్సి వచ్చింది.

ఫైబర్ నెట్‌లో భారీగా అక్రమాలు

» జగన్ హయాంలో 800 కోట్లకుపైగా దోపిడీ

» పులివెందులకు చెందిన 500 మందికి జీతాలు.. పని మాత్రం ఎక్కడో!

» మధుసూదన్‌రెడ్డికి తిరుపతిలో ఏడు నక్షత్రాల హోటల్

» 'ఫైబర్' అవినీతిపై మైక్రో లెవల్ ఆడిటింగ్ చేయించాలి

» సీఎస్‌కు టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి విజ్ఞప్తి.. విజిలెన్స్ విచారణకు ఆదేశాలు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఏపీ ఫైబర్ నెట్‌లో అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఫైబర్ నెట్‌కు రూ.800 కోట్లకుపైగా నష్టం వచ్చేలా గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఆయన, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను కలిశారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి అండతో జరిగిన దోపిడీకి సంబంధించిన కొన్ని ఆధారాలను అందజేశారు. గత ప్రభుత్వంలో ఎండీగా పని చేసిన మధుసూదన్‌రెడ్డి ఫైబర్ నెట్‌ని తమ బంధువులతో నింపేసి, అనేక అక్రమాలకు పాల్పడ్డారని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. '2019-24 మధ్య మాజీ సీఎం జగన్ నేతృత్వంలో జరిగిన కుంభకోణాలు ఒక్కొక్కటీ బయటకొస్తున్నాయి. ఫైబర్ నెట్‌లో విచ్చల విడిగా రూ.వందల కోట్లు దోపిడీ చేసినట్లు గుర్తించాం. మధుసూదన్‌రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారు. చివరకు ఫైబర్ నెట్ కనెక్షన్లు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు ఇస్తున్నామని చెప్పి, వైసీపీ నేతల ఇళ్లకు ఇచ్చారు. మెటీరియల్ కొనుగోలుపైనా రూ.వందల కోట్లు గోల్‌మాల్ చేశారు. ఫైబర్ నెట్‌లో ఏజీఎంగా ఉంటూ, కిరణ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి సాక్షి మీడియాలోనూ పని చేశారు.

రెండు జీతాలూ తీసుకున్నారు. ఈ కుట్రలో మధుసూదన్‌రెడ్డి సోదరుడు శ్రీనివాసరెడ్డికీ భాగస్వామ్యముంది. ఫైబర్ నెట్‌లో పేర్లు మాత్రమే ఉన్నాయి. జీతాలు వెళుతున్నాయి. జీతం తీసుకునే వారు ఎక్కడ పని చేస్తున్నారో తెలియని పరిస్థితి. ఈ సంస్థలో పులివెందులకు చెందిన 500 మంది దాకా ఉన్నారు. మధుసూదన్‌రెడ్డి తిరుపతి కలెక్టరేట్ వద్ద ఏడు నక్షత్రాల లెమన్ ట్రీ పార్క్ కడుతున్నారు. ఆయనకు వచ్చే జీతంతో హోటళ్లు ఎలా కడుతున్నారో తేల్చాలి. ప్రతి జిల్లాలో వైర్ల రిపేరు కోసమని ఆటోలు తీసుకుని, ఇష్టానుసారం సొమ్ము చెల్లించారు. ఈ వ్యవహారంలోనూ అక్రమాలు జరిగినట్లు సమాచారముంది. ఫైబర్ నెట్‌లో నిధుల కుంభకోణాలకు పాల్పడ్డ వారు విదేశాలకు వెళ్లిపోయారనే అనుమానం ఉంది. ఫైబర్ నెట్‌లో ఎంత లూటీ అయ్యిందో తేల్చాలని సీఎస్‌ను కోరాం. మైక్రో లెవల్ ఆడిటింగ్ చేయించాలని కోరాం. మొత్తం వ్యవహారంపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, సీఐడీ విచారణ జరపాలని కోరాం. సీఎస్ సానుకూలంగా స్పందించి, వెంటనే విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు చెప్పారు' అని ఎమ్మెల్సీ వివరించారు.

స్టార్టప్ హబ్‌గా ఏపీ



జాతీయ పతాకంతో సీఎం చంద్రబాబు

» ఐటీ, ఎలక్ట్రానిక్స్‌లో అగ్రగామిగా నిలపాలి

» డ్రోన్ టెక్నాలజీ, టెస్టింగ్ పార్కు ఏర్పాటు

» రాష్ట్రంలో ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ శాఖ

» ప్రణాళికలు సిద్ధం చేయాలి: చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎక్కువ ఐటీ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానించడం ద్వారా ఏపీని ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ విభాగాలపై సమీక్ష నిర్వహించారు. చంద్రబాబు మాట్లాడుతూ.. విశాఖ ఐఐఎం, తిరుపతి ఐఐటీ, ఇతర విద్యాసంస్థల సహకారంతో ఉత్తమ విధానాలు అనుసరిస్తున్న స్టార్టప్‌లను గుర్తించి, వాటిని రాష్ట్రానికి తెచ్చే ప్రయత్నం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ, టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించే యాప్‌ను రూపొందించాలని చెప్పారు. టాటా సంస్థ ఇప్పటికే ప్రత్యేక యాప్‌ను రూపొందించి కొంతవరకు మెరుగైన సేవలు అందిస్తోందన్నారు. ఏఐ వర్సిటీని ఏర్పాటు చేసే యోచనలో ఎస్ఆర్ఎం సంస్థ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్-డేటా సెంటర్ వర్సిటీని ప్రారంభించే ఆలోచనలో రిలయన్స్ సంస్థ ఉన్నాయని తెలిపారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్రంలో ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీ కంపెనీలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఏఐ విధానంలో ప్రజల సమస్యలను స్ట్రీమ్‌లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

'సర్దుబాటు'లో మరిన్ని మినహాయింపులు

» మేలోగా రిటైరయ్యే వారికి, 70శాతం అంగవైకల్యం ఉన్నవారికీ: విద్యా డైరెక్టర్

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పని సర్దుబాటులో మరికొన్ని మినహాయింపులు ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. వచ్చే ఏడాది మేలోగా రిటైర్ అయ్యేవారిని సర్దుబాటు నుంచి మినహాయించనున్నారు. అలాగే 70శాతానికి పైగా అంగవైకల్యం ఉన్నవారికి కూడా మినహాయింపు ఇస్తారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు బుధవారం మంగళగిరిలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపారు. పని సర్దుబాటు అవసరమైన మేరకు మాత్రమే చేస్తామని, అవసరం లేని మిగులు టీచర్లను ప్రస్తుత పాఠశాలల్లోనే కొనసాగుతారని హామీ ఇచ్చారు. మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ యాజమాన్యాలకు వేర్వేరుగా పని సర్దుబాటు చేస్తామని, అప్పటికీ అవసరం అయితేనే ఇతర మేనేజ్‌మెంట్లలో సర్దుబాటు చేస్తామన్నారు. ప్రాధాన్య కేటగిరీలో ఉన్న టీచర్లను మండల పరిధిలోనే సర్దుబాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

ఎయిడెడ్ టీచర్లకు ప్రభుత్వంలో విలీనం అయిన తేదీ నుంచి సీనియారిటీ లెక్కిస్తారు. ఈ నెల 16 నాటికి పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సం ఖ్యను సర్దుబాటుకు ప్రామాణికంగా తీసుకుంటారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ రద్దు చేయాలనే అంశంపై ఆన్‌లైన్ పరీక్షల ఫలితాల ఆధారంగా నిర్ణ యం తీసుకుంటామని డైరెక్టర్ తెలిపారు. కాగా సర్దుబాటుకు మరికొంత అదనపు సమయం ఇవ్వాలని నిర్ణయించారు. షెడ్యూలు ప్రకారం 17, 19 తేదీల్లో ప్రక్రియ జరగాలి. ఇది 2, 3 రోజులు పెంచనున్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
విజయవాడ ● గురువారం 15 ఆగస్టు 2024
diksuchi@andhrajyothy.com

ఉస్మానియా వర్సిటీలో
ఓడీఎల్ ప్రోగ్రామ్‌లు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి.రామ్‌రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్(పీజీఆర్‌ఆర్ సీడీఈ)- ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్(ఓడీఎల్) విధానంలో నిర్వహిస్తున్న డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి ఫస్ట్ ఫేజ్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. బీఏ, బీబీఏ, ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంబీఏ, ఎంసీఏ తదితర ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిని రెగ్యులర్ ప్రోగ్రామ్‌లతో సమానంగా పరిగణిస్తారు. అభ్యర్థులు రెగ్యులర్ కోర్సుతోపాటు ఒక ఓడీఎల్ ప్రోగ్రామ్ చేసుకోవచ్చు.

ఎంబీఏ, ఎంసీఏ
ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంసీఏ ప్రోగ్రామ్‌నకు ఇంటర్ లేదా డిగ్రీ స్థాయిలో మేథమెటిక్స్ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి. టీఎస్ ఐసెట్ 2024/ఏపీ ఐసెట్ 2024/పీజీఆర్‌ఆర్‌సీడీఈ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ఈ ప్రోగ్రామ్‌లను ఆంగ్ల మాధ్యమంలో చదవాలి.

ప్రోగ్రామ్ ఫీజు: ఎంబీఏ ప్రోగ్రామ్‌నకు ఏడాదికి రూ.20,000; ఎంసీఏ ప్రోగ్రామ్‌నకు ఏడాదికి రూ.15,000

ఎంఏ
ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఉర్దూ, హిందీ, సంస్కృతం, తెలుగు, ఇంగ్లీష్, ఫిలాసఫీ, సోషియాలజీ, పబ్లిక్ పర్సనల్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్ సైకాలజీ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఏదేని డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంఏ(హిందీ/ఉర్దూ) ప్రోగ్రామ్‌లకు మాత్రం డిగ్రీ స్థాయిలో సంబంధిత లాంగ్వేజ్ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి. లేదా సంబంధిత మాధ్యమంలో పదోతరగతి వరకు చదివి ఉండాలి.

ప్రోగ్రామ్ వార్షిక ఫీజు: సైకాలజీకి రూ.10,000; మిగిలిన స్పెషలైజేషన్‌లకు రూ.8,000

ఎంకాం
ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రోగ్రామ్ ఫీజు: ఏడాదికి రూ.9,000

ఎమ్మెస్సీ
ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. మేథమెటిక్స్ స్పెషలైజేషన్‌కు డిగ్రీ(మేథమెటిక్స్); స్టాటిస్టిక్స్ స్పెషలైజేషన్‌కు డిగ్రీ(మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి. వీటికి బీఈ/బీటెక్ అభ్యర్థులు కూడా అర్హులే.

ప్రోగ్రామ్ వార్షిక ఫీజు: మేథమెటిక్స్‌కు రూ.9,000; స్టాటిస్టిక్స్‌కు రూ.8,000

డిగ్రీ
ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. బీఏ, బీఏ(మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్), బీకాం(జనరల్), బీబీఏ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు. బీఏ(మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్) ప్రోగ్రామ్‌నకు మాత్రం ఇంటర్ స్థాయిలో మేథమెటిక్స్ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి.

ప్రోగ్రామ్ వార్షిక ఫీజు: బీఏ, బీఏ(మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్)ప్రోగ్రామ్‌లకు రూ.4,000; బీకాం(జనరల్)కు రూ.5,000; బీబీఏకు రూ.8,000

అడ్వాన్స్‌డ్ డిప్లొమా
ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి. మేథమెటిక్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌లకు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు. ప్రోగ్రామ్ ఫీజు రూ.8,000. బయోఇన్ఫర్మాటిక్స్ స్పెషలైజేషన్‌కు ద్వితీయశ్రేణి మార్కులతో బీఎస్సీ/బీఎస్సీ(అగ్రికల్చర్)/ఎమ్మెస్సీ/బీఫార్మసీ/ బీవీఎస్సీ/ఎంబీబీఎస్/బీడీఎస్/బీఏఎంఎస్/బీయూఎంఎస్/బీహెచ్‌ఎంఎస్/బీఈ ఉత్తీర్ణులైనవారు అర్హులు. ప్రోగ్రామ్ ఫీజు రూ.32,000. కంప్యూటర్ అప్లికేషన్స్ స్పెషలైజేషన్‌కు ప్రోగ్రామ్ ఫీజు రూ.18,000. డేటా సైన్స్‌కు రూ.20,000. ఆంత్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్‌కు రూ.15,000. వేదిక్ ఆస్ట్రాలజీకి రూ.8,000. ఈ స్పెషలైజేషన్‌లన్నింటికీ ఏదేని డిగ్రీ పూర్తిచేసినవారు అర్హులు. వేదిక్ ఆస్ట్రాలజీని తెలుగు మాధ్యమంలో చదవాలి.



అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా
- ఇందులో స్పెషలైజేషన్ వేదిక్ ఆస్ట్రాలజీ. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి. తెలుగు మాధ్యమంలో చదవాల్సి ఉంటుంది. (డిప్లొమా/అడ్వాన్స్‌డ్ డిప్లొమా/పీజీ డిప్లొమా)(వేదిక్ ఆస్ట్రాలజీ) ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు.
- ప్రోగ్రామ్ ఫీజు: రూ.10,000

సర్టిఫికెట్ కోర్స్ ఇన్ యోగ
- ప్రోగ్రామ్ వ్యవధి ఆర్నెల్లు. పదోతరగతి/మెట్రిక్యులేషన్/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రోగ్రామ్ ఫీజు రూ.6,000. ఈ కోర్సుని ఆంగ్ల మాధ్యమంలో చదవాలి.

ముఖ్య సమాచారం
- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** ఆగస్టు 16 నుంచి
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** అక్టోబరు 15
- **వెబ్‌సైట్:** www.oucde.net

సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ స్కీమ్

కేంద్ర ఉన్నత విద్యా శాఖ- కాలేజ్, యూనివర్సిటీ విద్యార్థుల కోసం అందిస్తున్న సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ పథకానికి నోటిఫికేషన్ వెలువడింది. దేశవ్యాప్తంగా మొత్తం 82,000 స్కాలర్ షిప్‌లు ఉన్నాయి. వీటిలో సగాన్ని మహిళలకు కేటాయించారు. ఆర్థికంగా కింది స్థాయిలో ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ఈ స్కాలర్‌షిప్ పథకాన్ని ఉద్దేశించారు. ప్రస్తుతం డిగ్రీ, పీజీ, మెడిసిన్, ఇంజనీరింగ్ కోర్సులు చేస్తున్నవారికి ఈ స్కీమ్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తారు. వివిధ రాష్ట్రాల్లో 18 నుంచి 25 ఏళ్ల మధ్య వయసున్న జనాభా ప్రాతిపదికన స్టేట్ ఎడ్యుకేషన్ బోర్డులకు స్కాలర్‌షిప్‌లు కేటాయిస్తారు. వీటిని ఎస్‌ఈబీలు హ్యుమానిటీస్, సైన్స్, కామర్స్ విద్యార్థులకు 3:3:1 నిష్పత్తిలో అందిస్తాయి. ఈ పథకం సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ అభ్యర్థులకు కూడా వర్తిస్తుంది. ఆసక్తిగలవారు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో అప్లయ్ చేసుకోవచ్చు.



అర్హత
- గుర్తింపు పొందిన బోర్డు నుంచి కనీసం 80 శాతం మార్కులతో ఇంటర్/పన్నెండో తరగతి/తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి. ఏఐసీటీఈ/ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన కళాశాలలు/యూనివర్సిటీలలో డిగ్రీ/పీజీ కోర్సుల్లో ప్రవేశం పొంది ఉండాలి. దూరవిద్య, కరస్పాండెన్స్ కోర్సుల్లో చేరినవారు; డిప్లొమా అభ్యర్థులు; ఇంటర్ తరవాత డ్రాప్ తీసుకున్నవారు; ఇతర స్కాలర్‌షిప్/ఫీ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం పొందుతున్నవారు దరఖాస్తుకు అనర్హులు.

కుటుంబ వార్షిక ఆదాయం నాలుగున్నర లక్షలకు మించకూడదు.

స్కాలర్‌షిప్
- ఒక్కో విద్యార్థికి అయిదేళ్ల వరకు ఈ స్కాలర్‌షిప్ అందిస్తారు. డిగ్రీ నుంచి పీజీ స్థాయి వరకు ఏటా రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుంది. డిగ్రీ లెవెల్లో మూడేళ్లపాటు ఏటా రూ.12,000; పీజీ లెవెల్లో రెండేళ్లపాటు ఏటా రూ.20,000 చెల్లిస్తారు.

బీఈ/బీటెక్ కోర్సుల్లో చేరినవారికి మొదటి మూడేళ్లు ఏటా రూ.12,000; చివరి ఏడాది రూ.20,000 ఇస్తారు. అలాగే అయిదేళ్ల వ్యవధి గల ప్రొఫెషనల్/ఇంటిగ్రేటెడ్ కోర్సులు చేసేవారికి చివరి రెండేళ్లు ఏటా రూ.20,000 ఇస్తారు. స్కాలర్‌షిప్ మొత్తాన్ని అభ్యర్థి ఖాతాకు జమ చేస్తారు. చదువుతున్న కోర్సులో ఏటా 75 శాతం అటెండెన్స్, కనీసం 50 శాతం మార్కులు ఉంటేనే రెన్యువల్ అవకాశం లభిస్తుంది.

ముఖ్య సమాచారం
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** అక్టోబరు 31
- **ఇన్‌స్టిట్యూట్ వెరిఫికేషన్:** నవంబరు 15 వరకు
- **డీఎన్‌ఓ/ఎస్‌ఎన్‌ఓ/ఎంఎన్‌ఓ వెరిఫికేషన్:** నవంబరు 30 వరకు
- **దరఖాస్తుతోపాటు సబ్మిట్ చేయాల్సిన డాక్యుమెంట్స్:** ఇంటర్/తత్సమాన కోర్సుకు సంబంధించిన మార్కుల పత్రాలు; కులం, వైకల్యం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు; ఆధార్ కార్డ్/ఓటర్ కార్డ్/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్; కాలేజ్ ఐడీ కార్డ్.
- **వెబ్‌సైట్:** scholarships.gov.in

హెచ్‌ఏఎల్‌లో అప్రెంటిస్‌లు

ఖాళీలు 324

మహారాష్ట్ర నాసిక్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్), ఎయిర్ క్రాఫ్ట్ డివిజన్...కింద పేర్కొన్న అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: అప్రెంటిస్

బ్రాంచులు: ఫిట్టర్, టూల్ అండ్ డై మేకర్, టర్నర్, మెషినిస్ట్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ మెకానిక్, పెయింటర్, కార్పెంటర్, షీట్ మెటల్ వర్కర్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, వెల్డర్, స్టెనోగ్రాఫర్. **అర్హత:** సంబంధిత విభాగంలో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి

స్టయిపెండ్: నెలకు ఏడాది కోర్సుకు రూ.7700; రెండేళ్ల కోర్సుకు రూ.8,050.

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://hal-india.co.in/

జాబ్ కార్నర్

రైల్వే శాఖలో పారా మెడికల్ ఉద్యోగాలు

ఖాళీలు 1376

భారత ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వశాఖ పరిధిలోని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు... దేశ వ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో పారా-మెడికల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా వివిధ రైల్వే రీజియన్లలో 1,376 పారా మెడికల్ ఉద్యోగాలు భర్తీ చేస్తారు.

ఆర్‌ఆర్‌బీ రీజియన్లు: అహ్మదాబాద్, చెన్నై, ముజఫర్‌పూర్, అజ్మీర్, గోరఖ్‌పూర్, పట్నా, బెంగళూరు, గువాహటి, ప్రయాగ్‌రాజ్, భోపాల్, జమ్మూ-శ్రీనగర్, రాంచీ, భువనేశ్వర్, కోల్‌కతా, సికింద్రాబాద్, బిలాస్‌పూర్, మాల్దా, సిలిగురి, ముంబయి, తిరువనంతపురం.

పోస్టులు: డైటీషియన్(లెవల్-7), నర్సింగ్ సూపరింటెండెంట్, ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ థెరపిస్ట్, క్లినికల్ సైకాలజిస్ట్, డెంటల్ హైజీనిస్ట్, డయాలసిస్ టెక్నీషియన్, హెల్త్ అండ్ మలేరియా ఇన్‌స్పెక్టర్ గ్రేడ్-3, ల్యాబొరేటరీ సూపరింటెండెంట్, పెర్ఫ్యూషనిస్ట్, ఫిజియోథెరపిస్ట్, ఆక్యుపేషనల్ థెరపిస్ట్, క్యాథ్ ల్యాబొరేటరీ టెక్నీషియన్, ఫార్మసిస్ట్(ఎంట్రీ గ్రేడ్), రేడియోగ్రాఫర్ ఎక్స్‌రే టెక్నీషియన్, స్పీచ్ థెరపిస్ట్, కార్డియాక్ టెక్నీషియన్, ఆప్టోమెట్రిస్ట్, ఈసీజీ టెక్నీషియన్, ల్యాబొరేటరీ అసిస్టెంట్ గ్రేడ్-2, ఫీల్డ్ వర్కర్.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో 10+2, జీఏన్‌ఎం, డిప్లొమా, డిగ్రీ, పీజీ డిప్లొమా, పీజీ ఉత్తీర్ణులై ఉండాలి.

పరీక్ష ఫీజు: ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, పీడబ్ల్యూబీడీ, మహిళలు, ట్రాన్స్‌జెండర్, ఈబీసీలకు రూ.250. ఇతరులకు రూ.500.

ఎంపిక: సీబీటీ(కంప్యూటర్ ఆధారిత పరీక్ష), రూల్ ఆఫ్ రిజర్వేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా

రాత పరీక్ష, సబ్జెక్టులు: దీనిని 100 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు. ప్రొఫెషనల్ ఎబిలిటీ(70 ప్రశ్నలు-70 మార్కులు), జనరల్ అవేర్‌నెస్(10 ప్రశ్నలు-10 మార్కులు), జనరల్ అర్థమెటిక్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్(10 ప్రశ్నలు- 10 మార్కులు), జనరల్ సైన్స్(10 ప్రశ్నలు- 10 మార్కులు).

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: ఆగస్టు 17

దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16

వెబ్‌సైట్: https://indianrailways.gov.in/railwayboard/ view_section.jsp?lang=0&id=0,7,1281

నిమ్స్‌లో టెక్నీషియన్స్

ఖాళీలు 101

హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్)...ఒప్పంద ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: రేడియాలజీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, బయో మెడికల్, థెరపిస్ట్, న్యూక్లియర్ మెడిసిన్, అనస్తీషియా, బ్లడ్ బ్యాంక్.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ(బీఎస్సీ), పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 36 ఏళ్లు మించకూడదు

వేతనం: నెలకు రూ.32,000

దరఖాస్తు ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.1000. ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ/ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.


ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా

చిరునామా: దరఖాస్తులను ద ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్, 2వ అంతస్తు, ఓల్డ్ ఒపీడీ బ్లాక్, నిమ్స్, పంజాగుట్ట చిరునామాకు పంపించాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 24

వెబ్‌సైట్: https://www.nims.edu.in/



ఇండియన్ బ్యాంక్‌లో ఆఫీసర్లు

ఖాళీలు 300

చెన్నైలోని ఇండియన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం...కింద పేర్కొన్న రాష్ట్రాల్లోని బ్యాంకు శాఖల్లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: లోకల్ బ్యాంక్ ఆఫీసర్

కేటగిరీ వారీగా ఖాళీలు: ఎస్సీ-44; ఎస్టీ-21; ఓబీసీ-79; ఈడబ్ల్యూఎస్-29; జనరల్-127

రాష్ట్రాల వారీగా ఖాళీలు: తమిళనాడు/పుదుచ్చేరి-160, కర్ణాటక-35, ఆంధ్రప్రదేశ్/తెలంగాణ-50, మహారాష్ట్ర-40, గుజరాత్-15.

అర్హత: ఏదైనా బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి: 2024 జూలై 1 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.

పే స్కేల్: నెలకు రూ.48,480 నుంచి రూ.85,920

ఎంపిక ప్రక్రియ: ఆన్‌లైన్ రాత పరీక్ష/ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా

దరఖాస్తు రుసుము: జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1000. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.175

ఆన్‌లైన్ రాత పరీక్ష(ఆబ్జెక్టివ్ టైప్): ఈ పరీక్షను 200 మార్కులకు నిర్వహిస్తారు. మొత్తం 155 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి 3 గంటలు. రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూట్ నుంచి 45 ప్రశ్నలు(60 మార్కులు), జనరల్/ఎకానమీ/బ్యాంకింగ్ అవేర్‌నెస్ నుంచి 40 ప్రశ్నలు(40 మార్కులు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 35 ప్రశ్నలు(40 మార్కులు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ నుంచి 35 ప్రశ్నలు(60 మార్కులు) వస్తాయి.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: విజయవాడ/గుంటూరు, విశాఖపట్నం, హైదరాబాద్/సికింద్రాబాద్.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: https://www.indianbank.in/career/

చిట్టి





గాడిద నీడ


అరేబియా రాజ్యంలో ఒక పేదవాడు ఉండేవాడు. పేరు ఇబ్రహీం. అతడికి ముగ్గురు పిల్లలు ఉండేవారు. ఇబ్రహీం చురుకైనవాడు. తెలివైనవాడు. సమయస్ఫూర్తితో మాట్లాడేవాడు. తనకు ఏ పని చేయాలో తోచక గాడిదను అద్దెకు ఇస్తూ జీవనం సాగించేవారు. గాడిద చాకిరీ చేయకుండా గాడిదను అద్దెకు ఇచ్చి తన కుటుంబాన్ని పోషించేవాడు. ఒక రోజు దూరం ప్రాంతం నుంచి ఓ వ్యాపారి వచ్చాడు. అతడు మహా కోపిష్టి. వచ్చీరాగానే 'బరువు ఉంది. మోయాలి. నీవు వెనకాలే వస్తావు కదా!' అంటూ గట్టిగా అరిచినట్లు మాట్లాడాడు. ఇబ్రహీం రోజువారి పని కాబట్టి.. సరే మహాప్రభో అన్నాడు. గాడిద మీద కూర్చున్నాడు వ్యాపారి. తన మూటలనూ గాడిదకు కట్టారు.




అది అసలే ఎడారి ప్రాంతం. మిట్టమధ్యాహ్నం ఎండ. చెట్లు లేవు. దీంతో వ్యాపారి విశ్రాంతి తీసుకుంటానని చెప్పాడు. గాడిద మీద నుంచి దిగాడు. గాడిద నీడ కనపడింది. వెంటనే ఆ నీడలో కాసేపు విశ్రాంతి తీసుకున్నాడు. చూస్తుండగానే నిద్రలోకి జారుకున్నాడు. ఇబ్రహీంకు ఎండ వేడి తగులుతోంది, దీంతో గాడిదను కొంచెం దూరం తీసుకెళ్లాడు ఇబ్రహీం. గాడిద నీడలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. అంతలోనే తన మీద సూర్యకిరణాలు పడటంతో ఉలిక్కిపడి లేచాడు వ్యాపారి. కోపంతో ఇబ్రహీం దగ్గరకు వెళ్లాడు. 'గాడిద మీద జీవించే పనోడా: నీకెంత కండకావరం. అసలు నా మీద ఎండ ఎలా పడుతుంది?' అంటూ కోప్పడ్డాడు. నాఇష్టం అన్నాడు వెటకారంగా ఇబ్రహీం. 'అదేంటీ. నీ పొగరేంటీ. గాడిదను నేను కొన్నాను. నాకే నీడ కావాలి కదా!' అన్నాడు వ్యాపారి. 'నేను గాడిదను అద్దెకు ఇచ్చాగానీ.. నీడను కాదు' అన్నాడు ఇబ్రహీం. దీంతో కోప్పడిన వ్యాపారి ఎదురుగా ఉండే ఇబ్రహీం మీదకు వెళ్లాడు. మాటామాటా పెరగటంతో ఇద్దరు కొట్లాడుకున్నారు. ముష్టి యుద్ధానికి దిగారు. ఈ లోపు దారింటా వెళ్లే జనాలు వచ్చి వారిని కాస్త చల్లబరిచారు. ఇక దూరం పోవాలి కదా! అన్నాడు వ్యాపారి. పక్కకు చూస్తే వెనకాల గాడిద కనపడలేదు. దీంతో ఇద్దరూ నడుచుకుంటూ వెళ్లిపోయారు.


దారి కనుక్కోండి


8 తేడాలు గుర్తించండి



సరైన నీడ కనుక్కోండి


డైలీ సుడోకు - 384

				4	6	2	9	
		6			2			
	1			8		6		
8		4			3	9	1	
	6	3		9		4	8	
	9	1	8			3		7
		9		6			3	
			3			5		
	3	8	4	5				

సుడోకు - 383 సమాధానం

5	1	6	2	4	3
3	4	2	6	1	5
4	2	3	1	5	6
6	5	1	3	2	4
1	6	4	5	3	2
2	3	5	4	6	1

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.